'జగనన్న విద్యా దీవెన'
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..
అక్టోబర్-డిసెంబర్, 2022 త్రైమాసికానికి
9.86 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ
రూ. 698.68 కోట్లను నేడే యన్.టి.ఆర్. జిల్లా,
తిరువూరు లో బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల
తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న
గౌll ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

'జగనన్న విద్యా దీవెన'
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
గత ప్రభుత్వం అరకొరగా ఇచ్చే ఫీజుల్లో సైతం
2017 సంll నుండి పెట్టిన బకాయిలు
రూ.1,778 కోట్లతో కలిపి
జగనన్న విద్యా దీవెన,
జగనన్న వసతి దీవెన క్రింద
ఇప్పటి వరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన
మొత్తం సాయం రూ.13,311 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 47, పేజీలు : 10+6 వెల : 8.00


# జగనన్న విద్యా దీవెన

## పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..

**క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ...**

అక్టోబర్-డిసెంబర్ 2022 త్రైమాసికానికి 9.86 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ. 698.68 కోట్లను నేడే యన్.టి.ఆర్ జిల్లా, తిరువూరు లో బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



## 'జగనన్న విద్యా దీవెన'

పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో.. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు ఇచ్చేలా, వారి తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

గత ప్రభుత్వం అరకొరగా ఇచ్చే ఫీజుల్లో సైతం బకాయిలు పెడుతూ 2017 సంll నుండి పెట్టిన బకాయిలు రూ.1,778 కోట్లతో కలిపి జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన క్రింద ఇప్పటి వరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ.13,311 కోట్లు..



## 'జగనన్న వసతి దీవెన'

ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు వాయిదాలలో ఐటీఐ విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం.. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంత మందికీ.. వారి తల్లుల ఖాతాల్లో సంవత్సరానికి రెండు దఫాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

**ఈ ఏడాదికి రెండవ దఫా "వసతి దీవెన" ఏప్రిల్ 11వ తారీఖున ఇవ్వనున్న జగనన్న ప్రభుత్వం..**

## తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం గత 45 నెలల్లో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
| జగనన్న అమ్మ ఒడి పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 19,674.34 | లేదు |
| జగనన్న విద్యా దీవెన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ | 26,98,728 | 9,947.84 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ళ తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. |
| జగనన్న వసతి దీవెన వసతి, భోజన ఖర్చుల కోసం.. | 18,77,863 | 3,363.05 | |
| జగనన్న విద్యా కానుక | 47,40,421 | 2,368.33 | స్కూల్స్ తెరిచి 6-7 నెలలైనా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| జగనన్న గోరు ముద్ద (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..) | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు సైతం 8-9 నెలల పెండింగ్‌లోనే.. |
| పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ రెండో దశ మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో మొత్తం 45,975 స్కూల్స్‌లో అభివృద్ధి పనులు.. | 15,715 (స్కూల్స్) 22,344 (స్కూల్స్) | 3,669.00 8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్) కట్టుబాట్ల నుండి స్వేచ్ఛలోకి.. | 10,01,860 | 32.00 | లేదు |
| 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ... | 5,18,740 | 685.87 | లేదు |
| జగనన్న విదేశీ విద్యా దీవెన QS మరియు TIMES ర్యాంకుల ప్రకారం వరల్డ్ టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీలలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు ఫీజు రీయింబర్స్ మెంట్.. | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి రూ. 318 కోట్ల ఫీజులకు ఎగనామం.. స్కీం మూసివేత.. |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి | 4,536 | 38.18 | 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి..రూ.68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| మొత్తం | రూ. 57,642.36 కోట్లు | | |

## ఉన్నత విద్యకు ప్రోత్సాహం..

- పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు భోజన, వసతి సౌకర్యాలకు కూడా ఆర్థిక సాయం అందిస్తూ జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన.
- జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్ తో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు కరిక్యులమ్ లో మార్పులు చేసి నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులు.. విద్యార్థులలో నైపుణ్యాలను పెంచి వారు వెంటనే ఉపాధి పొందేలా 30 శాతం నైపుణ్యాభివృద్ధి కోర్సులు..
- కరిక్యులమ్ లో భాగంగా ఆన్ లైన్ వర్టికల్స్.. దీనివల్ల విద్యార్థులు తాము చదువుతున్న కోర్సులతో పాటు తమకు ఇష్టమైన ఇతర నైపుణ్యాలు ఆన్ లైన్ లో నేర్చుకునే వెసులుబాటు..
- కరిక్యులమ్ లో 10 నెలల కంపల్సరీ ఇంటర్న్ షిప్ పెట్టడం ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న జగనన్న ప్రభుత్వం..
- 40 నైపుణ్యాలలో 1.62 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఒప్పందం.. ఇప్పటికే 1.07 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ టెక్నాలజీలో, 73 వేల మందికి ఇతర అత్యాధునిక సాంకేతిక అంశాల్లో శిక్షణ పూర్తి, సర్టిఫికెట్స్ పంపిణీ.. దేశంలో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 1.75 లక్షల కంటే ఎక్కువ సర్టిఫికేషన్స్ సాధించిన ఏకైక రాష్ట్రం మనదే..

### సత్ఫలితాలిస్తున్న జగనన్న ప్రభుత్వ సంస్కరణలు

- ఇంటర్ పాసై పై చదువులకు దూరమైన విద్యార్థుల సంఖ్య 2018-19లో 81,813 కాగా జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా దీవెన, వసతి దీవెన కారణంగా ఈ సంఖ్య గణనీయంగా తగ్గి 2022-23 నాటికి కేవలం 22,387కి చేరింది. 2022-23 నాటికి ఇంటర్ పాసై పై చదువులకు పోలేని విద్యార్థుల జాతీయ సగటు 27% కాగా, మన రాష్ట్రంలో ఇది కేవలం 6.62% మాత్రమే..
- 2018-19 సంవత్సరంలో 32.4 గా ఉన్న స్థూల నమోదు నిష్పత్తి (GER) 2020-21 సంవత్సరానికి 37.2 కి పెరిగింది... రాబోయే రోజుల్లో GER శాతం 70కి తీసుకు వెళ్ళేలా చర్యలు.. 2018-19 లో సగటున ప్రతి 100 మంది బాలురకు 81 మంది బాలికలు కళాశాలల్లో చేరితే 2020-21 నాటికి ఈ సగటు 94కు పెరిగింది..
- 2018-19లో 37,000 గా ఉన్న క్యాంపస్ ప్లేస్ మెంట్స్ కూడా గణనీయంగా పెరిగి 2021-22 నాటికి 85,000 కు చేరడం విశేషం..

## డిజిటల్ విద్య దిశగా అడుగులు..

8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు.. నాడు-నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన పాఠశాలల్లో 6వ తరగతి పైన ప్రతి క్లాస్ రూమ్ లో ఉండేలా 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్,10,038 ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లలో స్మార్ట్ టీవీలు..
ప్రభుత్వ బడులు కార్పొరేట్ బడులతో పోటీపడటం కాదు, కార్పొరేట్ బడులే ప్రభుత్వ బడులతో పోటీపడాలి అన్న లక్ష్యంతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం..

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ఏ రకమైన ఇబ్బందులున్నా, టోల్ ఫ్రీ నెం 1902ను సంప్రదించగలరు

## తల్లులకు మనవి..

మీ ఖాతాల్లో జమ అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును వారం, పది రోజుల్లో కళాశాలలకు చెల్లించాలని విజ్ఞప్తి.. ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు మీకు అందిన తర్వాత కూడా మీరు కళాశాలకు చెల్లించకపోతే, తదుపరి విడత నేరుగా కాలేజీలకే జమ చేయవలసి వస్తుంది..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: "జగనన్న విద్యా దీవెన" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 19 మార్చి, 2023 నాడు ఉదయం 11 గంటలకు యన్.టి.ఆర్ జిల్లా తిరువూరులో బటన్ నొక్కి ఫీజు రీయింబర్స్‌మెంట్ ను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

19-03Pg2exHMNWJQE:Layout 1 3/19/23 12:09 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో జరిగిన సదస్సువద్ద చిరుధాన్యాలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# సిక్కు వేర్పాటువాద నేత
# అమృత్‌పాల్‌సింగ్ అరెస్టు

**చండీఘర్, మార్చి 18:** పంజాబ్‌లో ఇటీవలికాలంలో విప్లవసిద్ధాంతాల ప్రభోదకుడిగా చెలామణీ అవుతున్న అమృత్‌పాల్‌సింగ్‌ను పంజాబ్‌పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిస్ పంజాబ్‌దే చీఫ్‌గా వ్యవహరిస్తున్న అమృత్‌పాల్‌ను అదుపులోనికి తీసుకున్నట్లు మద్దతుదారులు పేర్కొంటున్నారు. జలంధర్‌జిల్లాలోని మెహతాపూర్‌గ్రామంలో అమృత్‌పాల్ కాన్వాయ్‌ను పోలీసలు అడ్డుకున్నారు. అంతకుముందే ఆయన మద్దతుదారులు ఆరుగురిని పోలీసులు అరెస్టుచేసారు. ఆదివారం మధ్యాహ్నం వరకూ ఈప్రాంతంలో ఇంటర్నెట్‌సేవలను నిలిపివేసారు. మొబైల్‌తోపాటు అన్నిరకాల నెట్‌సర్వీసులను కూడా బంద్‌చేసారు. పంజాబ్‌మొత్తంపరిధిలో ఈ ఆంక్షలు అమలవుతాయని హోంశాఖ సీనియర్ అధికారి ఒకరు ప్రకటించారు. పోలీసులు తమను వెంటాడుతున్నట్లుగా వారిస్‌దే పంజాబ్‌చీఫ్ మద్దతుదారులు కొందరు సోషల్‌మీడియాలో విడియోలను షేర్‌చేసారు. ఒక వాహనంలో అమృత్‌పాల్ కూర్చుని ఉండగా పోలీసులు వెంటాడుతున్నట్లు ఆయన మద్దతుదారులు నినాదాలిస్తున్నట్లు విడియోలు సోషల్‌మీడియాలో షేర్‌చేసారు. భారీ ఎత్తున పోలీసులను మొహరించి ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు మద్దతుదారులు ఆరోపిస్తున్నానరు. పంజాబ్‌లో శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీస్‌శాఖ విజ్ఞప్తిచేసింది. బోగస్ వార్తలు, విద్వేషప్రసంగాల మాయలో పడవద్దని ట్వీట్‌చేసింది. గతనెలలో అమృత్‌పాల్ ఆయన మద్దతుదారులు కత్తులు, తుపాకులు ధరించి అజ్నాల పోలీస్‌స్టేషన్‌లోకి చొరబడ్డారు. స్టేషన్‌ముందు ఏర్పాటుచేసిన బారికేడ్లను దాటుకుని చొచ్చుకురావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. అమృత్‌పాల్ అనుచరుడిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆతడిని విడిపించేందుకు అమృత్‌పాల్ మద్దతుదారులందరూ కత్తులు, తుపాకులతో పోలీస్‌స్టేషన్‌లోకి చొరబడ్డారు. ఈసంఘటనలో ఎస్‌పిస్థాయి పోలీస్ అధికారితోపాటు మరో ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. కాగా ఖలిస్థానీ సానుభూతిపరుడుగా చెపుతున్న అమృత్‌పాల్‌ను రాష్ట్రపోలీసులు వంద కార్లలో వెంటాడి మరీ అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్‌కు అత్యంత సన్నిహితుడైన లవ్‌ప్రీత్‌సింగ్ అలియాస్ తూపాన్‌సింగ్‌ను ఇటీవల పంజాబ్‌పోలీసులు ఓ కిడ్నాప్‌కేసులో అరెస్టు చేసారు. దీనిపై అజ్నారా పోలీస్‌స్టేషన్‌పై కత్తులు కటార్లతో దాడికిదిగిన అమృత్‌పాల్ సన్నిహితులను పోలీసులు కట్టడిచేసారు. అల్లర్లుజరిగేలా యువతనురెచగొట్టాడన్న ఆరోపణలపై అమృత్‌పాల్‌పై కేసునమోదు చేసింది. జి20 సదస్సు ముగిసిన మరుసటిరోజే అమృత్‌పాల్ అరెస్టుకు పోలీసులు వ్యూహం అమలుచేసారు. జలంధర్‌లోని షాకోట్‌కు వస్తున్నట్లు సమాచారం రావడంతో పక్కాప్రనాళికప్రకారం అమృత్‌పాల్ ఆతడి అనుచరులను చుట్టుముట్టారు. పారిపోయేందుకుప్రయత్నించినా వందకార్లలో వెంటాడి అదుపులోకి తీసుకున్నారు.

# మెరుగైన బాటలో నడవండి

>> లేకుండా వారు ప్రవర్తిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతుల సున్నావడ్డీల చెల్లింపు, రుణాల మాఫీ మొత్తాలచెల్లింపు విషయంలో బాధ్యతా రహితంగా వ్యవహరించిందన్నారు. గత ప్రభుత్వం మహిళలు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో రైతుల సంక్షేమ కోసం చాలా సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతున్నామన్నారు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు ప్రధాన ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా సంస్కరణలను తీసుకుని వచ్చిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఏ ఒక్క రైతు వ్యవసాయంపై పెట్టుబడి నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ దిశలో రైతు భరోసా కేంద్రాలద్వారా పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందన్నారు. వ్యవసాయరంగంలో ఆర్బీకెలు కీలకంగా వున్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతాంగానికి అదే వ్యవసాయ తరుణంలో నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నామన్నారు. రైతులు ఇబ్బంది పడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో 62శాతం జనభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అటువంటి రైతు ఇబ్బంది పడితే మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రోడ్డున పడుతుందన్నారు. ఇది తెలిసి కుడా గతంలో రైతు సంక్షేమానికి ప్రయత్నించలేదన్నారు, తమ ప్రభుత్వం రైతుల కోసం ఆలోచించినట్లుగా ఏ ప్రభుత్వం ఆలోచించలేదన్నారు. . ఈ -క్రాప్‌ద్వారా పారదర్శకంగా సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించి మరీ నమోదైన వాస్తవంగా బాధితులైన వారికి పంట నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు. వైద్యరంగంలో మనం తీసుకుంటున్న విప్లవాత్మక మార్పులపైన విస్తృత ప్రచారం జరగాలన్నారు.. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీపథకంలో అనేక మార్పులు చేసామన్నారు. ఈ పథకం పరిధిలో ఆదాయ పరిమితిని రూ.5లక్షలకు పెంచామన్నారు. రాష్ట్రంలో 95శాతం మందికి ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అందిచామన్నారు. పొరుగు రాష్ట్రాల్లో కుడా ఆరోగ్యశ్రీ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో 130 సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ వర్తింపచేసామన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీపై ఎన్నో మెలికలు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.10లక్షల వ్యయం అయ్యే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌ఆపరేషన్‌ను కుడా తీసుకొచ్చామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.6.3లక్షలు అయ్యే గుండె మార్పిడి, రూ.12లక్షలు అయ్యే బైకాక్లియర్, రూ.9లక్షలకుపైగా ఖర్చు అయ్యే స్టెమ్‌సెల్స్ చికిత్సలు అందిస్తున్నా మన్నారు.

ఆరోగ్యశ్రీపై రూ.నాలుగువేల కోట్లు ఖర్చు చేసామన్నారు. డెంగీ, మలేరియా, బ్లాక్ ఫంగస్, బోన్‌మ్యారోతో సహా అనేక చికిత్సలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. క్యాన్సర్‌కు పూర్తి స్థాయిలో పరిమితం లేకుండా వైద్యచికిత్సలు అందిస్తున్నామన్నారు. గతంతో పోలిస్తే చికిత్సలు రెట్టింపు చేసామని వివరించారు. అవసరతను బట్టి మరిన్ని చికిత్సలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి, సూపర్ స్పెషాలిటీ సేవలు అందించనున్నామన్నారు. గిరిజన ప్రాంతంలో కొత్తగా టీచింగ్ ఆస్పత్రి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తా మన్నారు. గ్రామ స్థాయి నుంచి వైద్యరంగంలో సమూలమార్పులు తీసుకుని వస్తున్నామని తెలిపారు. నాడు, నేడు ద్వారా ఆస్పత్రుల రూపు రేఖలు మారుస్తున్నామన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి ఉండే విధంగా మరో 16 టీచింగ్ ఆస్పత్రులను తీసుకుని వస్తున్నామన్నారు. త్వరలో శ్రీకాకుళం జిల్లా పలాసలోను, 2023నాటికి కడప సూపర్ స్పెషాలిటి ఆస ్పత్రులు పూర్తి చేస్తామన్నారు. ఐటిడిఎల పరిధిలోని ఐదు స్పెషాలిటి ఆస్పతుల నిర్మాణానికి సత ్వర చర్యలు చేసపట్టినట్లు తెలిపారు. పాడేరు, పిడుగురాళ్ల, పులివెందులలో మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. మచిలీపట్టణం మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు అందుబాటులోకి రానున్నాయన్నారు.. మిగిలిన 12 మెడికల్ కాలేజీల ఏర్పాటుపై సత్వరమే చర్యలు తీసుకొం టున్నామన్నారు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది. ఈ పథకం పరిధిలో వైద్యసేవలను అపరిమితం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ పరధిలోకి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను తీసుకుని వచ్చి, వారికి కిమో సైకిల్స్, ఇతర చికిత్సా విధానాల్లో ఎంత ఖర్చుయిన భరిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు. ఈ వ్యాధిగ్రస్తులకు రాష్ట్రంలోని, పొరుగు రాష్ట్రాల వైద్యశాలల్లో సేవలు వర్తింపచేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా వీరికి చికిత్సఅనంతర విశ్రాంతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు. మెడికల్ అంకాలాజీ (క్యాన్సర్‌కు మందులపరమైన చికిత్సను అందించే విభాగం)లో 26 వైద్యసేవలను అదనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చారు. రేడియేషన్ విభాగంలో అదనంగా రెండు సేవలను, సర్జికల్ అంకాలాజీ(శస్త్రచికిత్స పరంగా క్యాన్సర్ నివారణకు సేవలు అందించే విభాగం)లో 16 సేవలను విస్తరించారు. అంతేకాకుండా సర్జికల్ అంకాలాజీ ద్వారా చికిత్స అందించడానికి అయ్యే వ్యయాన్ని 5శాతం పెంచామన్నారు.. మెడికల్ అంకాలాజీలో కిమోథేరపీలో రివాజు ప్రోటోకాల్ డ్రగ్స్ ఇచ్చే విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పాలని ఆదేశించింది. ఫలనా లక్షణాలు ఫలానా క్యాన్సర్‌లో కన్పడితే సంబంధిత చికిత్సను అందించే అంకాలజిస్టులు ఆ వ్యాధి చికిత్స విషయంలో పరిశోధన, కారక అన్వేషణ లేకుండా రోటీన్ కిమోలు ఇస్తుంటారు.




శనివారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో డెయిరీ ఇండస్ట్రీ సదస్సుకు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చిన ఘనత సిఎందే

## శాసనసభలో జిఐసిపై చర్చలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

**విజయవాడ, మార్చి 18, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో శనివారం గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు(జీఐసీ)పై చర్చ రసవత్తరంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు, శాసనసభ్యులు మాట్లాడుతూ కీలకవ్యాఖ్యలు చేసారు. యువతకు ఉపాధి కల్పించే అంశాలతో పాటు రాష్ట్ర పారిశ్రామీకరణ కావాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. అందులో భాగంగానే సీఎం జగన్ ఈ సదస్సును పెట్టారన్నారు. దేశంలోను, ఇతర దేశాల్లోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలంతా జీఐఎస్ సమ్మిట్‌కు వచ్చినట్లు స్పష్టం చేసారు. అనేకరంగాల్లో ఎంఓయులు కుదుర్చుకున్నారన్నారు. ఐటి. పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ . విశాఖపట్టణం నగరాన్ని రాష్ట్ర పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. విశాఖ కేంద్రంగా జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు(జీఐఎస్)లో మొత్తంగా రూ.13.42లక్షల కోట్ల పెట్టుబడులకు 378 ఎంవోయులు కుదుర్చుకున్నట్లు తెలిపారు. 16 కీలక రంగాల్లో 6లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయనే నమ్మకాన్ని వ్యక్తం చేసారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదానీ, అంబానీ, విదేశీ కంపెనీలు పోయాయని టిడిపి విష ప్రచారం చేసిందన్నారు. అంబానీ లాంటి వారు జీఐసీ సందర్భంగా సిఎం జగన్‌తో రెండుగంటలకుపైగా మాట్లాడారన్నారు. గ్రీన్‌ఎనర్జీలో రాష్ట్రానికి విశేషంగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఒక రోజున కచ్చితంగా మన రాష్ట్ర గ్రీన్‌ఎనర్జీ రాజధానిగా దేశంలో నిలుస్తుం దన్నారు. రాష్ట్రానికి అగ్ర కంపెనీలు వస్తే ప్రతిపక్షం ఓర్వలేక పోతుందన్నారు. పాతిక దేశాల ప్రతినిధులు జీఐఎస్ సదస్సుకు వచ్చినట్లు తెలిపారు. రికార్డువ్యవధిలో పరిశ్రమలకు అనుమతుల లభిస్తున్నా యన్నారు. రాష్ట్రంనుంచి ఆడిదాస్ బ్రాండ్ ఉత్ప త్తులు, బ్రాండ్ చాకెట్లు, ఇతర పారిశ్రామిక ఉత్ప త్తులు జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీ తన కంపెనీ మరో రాష్ట్రానికి లాభాల పరంగా విస్తరించుకుంటే మొత్తం పరిశ్రమలుపోయినట్లేనా! అని ప్రశ్నించారు. ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లా డుతూ సీఎం జగన్ రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నారన్నారు. ఇంధన రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. పరిశ్రమల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి దొరుకుతుం దన్నారు. మంత్రి ఆర్కే రోజా మాట్లా డుతూ ఇటీవల రాష్ట్రాభ్యున్నతిపై వ్యంగ్యంగా మాట్లాడిన పవన్ కల్యాణ్‌ను దుయ్యబట్టారు. సీఎం జగన్ యూత్ ఐకాన్ అన్నారు. జీఐఎస్‌తె సిఎం జగన్ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయిందన్నారు. పరిశ్రమల ద్వారా ఆరు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు.

# కలిగిస్తున్న టిడిపి

>> సభ్యులున్నారు. వారు సైతం సంస్కారం మరచి ప్రవర్తిస్తున్నారన్నారు. పలు అంశాలపై ప్రశ్నలు అడుగుతారు, వాటికి బదులిస్తుంటే, వాటిని పక్కనపెట్టి మరో విధంగా ప్రవర్తిస్తారన్నారు. సిఎం ఢిల్లీ పర్యటన బహిరంగం, ప్రధాని, హోంమంత్రిని కలిసారు. వారితో ఏం మాట్లాడారో సమాచారం బయటకు వెల్లడయిన సందర్భంలో ఇంకా ఏమీ మాట్లాడాలో చెప్పమంటే అది రాద్ధాంత కోసం చేసే ప్రయత్నం అన్నారు. సందర్భంలేకుండా వారు వ్యవహరిస్తున్న తీరు, సభకు మేము సస్పెండ్ కావడానికి వస్తున్నామన్నట్లుగా వారి ప్రవర్తన ఉందన్నారు. ఒక విధంగా స్పీకరు సహనవంతులని, చాలా సమన్వయంతో టిడిపి సభ్యుల ప్రవర్తనను భరిస్తున్నారన్నారు. ఈ విషయంలో టిడిపి వింత ప్రవర్తనను జనం గమనిస్తున్నారన్నారు.

| SINGAM KUIL WHITE SATURDAY DrawDate on:18/03/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:178 | DAY - KUIL SERIES Dr No:178 |
| 1st Prize Rs.100000/- 259687 | 1st Prize Rs.100000/- 672948 |
| 2nd Prize Rs.7000/- 18314 | 2nd Prize Rs.7000/- 85775 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00215 00275 00364 04096 10722 | 01959 04560 06025 08452 25248 |
| 37799 37832 43164 66529 92463 | 57576 83843 85716 95105 97289 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0024 0463 4771 4783 6952 7162 9095 | 1301 2138 2466 2925 4095 6028 7955 |
| 9502 9580 9795 | 8469 9576 9594 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0203 1561 2426 2818 3133 3246 4557 | 0559 0580 1928 3497 3637 5198 5479 |
| 5597 7702 9047 | 6403 7886 8332 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 1855 3493 5121 6277 7562 9162 | 0028 1832 3116 4477 5831 7811 8820 |
| 0284 2316 3612 5126 6430 7579 9198 | 0123 1887 3136 4619 5937 7821 8871 |
| 0297 2443 3745 5128 6434 7601 9388 | 0155 1902 3158 4681 6291 7892 8928 |
| 0401 2540 3776 5141 6448 7637 9496 | 0263 1953 3175 4756 6591 8070 8971 |
| 0569 2591 3798 5224 6569 7678 9598 | 0279 2121 3194 4766 6621 8119 9046 |
| 0655 2685 4104 5330 6752 7796 9698 | 0350 2205 3197 4788 6650 8183 9229 |
| 0838 2854 4142 5405 6787 7810 9791 | 0829 2236 3607 4866 6866 8204 9283 |
| 0972 2950 4321 5428 6878 8103 9840 | 0952 2515 3714 4940 6924 8211 9293 |
| 1020 3006 4323 5616 6946 8356 9907 | 0977 2549 3857 5004 7057 8257 9657 |
| 1210 3017 4331 5692 7082 8485 9941 | 1008 2603 3889 5305 7143 8274 9921 |
| 1308 3101 4448 5721 7099 8745 | 1220 2691 4130 5471 7187 8477 |
| 1368 3118 4645 5983 7322 8915 | 1299 2692 4167 5484 7315 8482 |
| 1649 3207 4698 6081 7323 8995 | 1337 2753 4300 5541 7561 8490 |
| 1657 3268 4719 6227 7339 9045 | 1440 2895 4419 5564 7584 8779 |
| 1694 3316 4921 6266 7526 9069 | 1655 3040 4440 5779 7669 8807 |

| ROSA DEAR DIAMOND SATURDAY DrawDate on:18/03/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:178 | DAY - DEAR SERIES Dr No:178 |
| 1st Prize Rs.100000/- 778826 | 1st Prize Rs.100000/- 783894 |
| 2nd Prize Rs.7000/- 57704 | 2nd Prize Rs.7000/- 18037 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 29318 50515 53330 53792 57754 | 01049 01561 11521 13428 14805 |
| 66090 66308 71629 91210 98751 | 21461 30700 58538 72406 93581 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0454 2417 4315 4334 6200 6537 6690 | 0994 1234 2052 2141 3735 5076 5278 |
| 7469 8882 9789 | 5802 7116 7359 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0725 0841 1192 1361 2127 3662 5234 | 0019 0812 1959 4547 5251 6127 6921 |
| 7115 7501 9425 | 7486 8837 9588 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 1528 2864 4614 6373 7491 8938 | 0038 1437 2940 4345 5445 7636 8801 |
| 0224 1555 2909 4615 6381 7505 9050 | 0052 1685 3158 4425 5592 7661 8856 |
| 0267 1588 2964 4928 6484 7513 9286 | 0174 1779 3212 4445 5625 7912 9166 |
| 0450 1826 3193 4954 6570 7584 9364 | 0372 1804 3328 4564 5647 7926 9262 |
| 0569 1957 3429 5166 6591 7712 9536 | 0377 1848 3337 4632 6077 8063 9267 |
| 0630 1971 3576 5269 6618 7804 9565 | 0492 1899 3388 4657 6100 8084 9494 |
| 0776 2051 3799 5306 6663 7884 9650 | 0656 2276 3431 4717 6269 8111 9502 |
| 0797 2097 3838 5450 6734 7920 9663 | 0764 2491 3492 4875 6428 8127 9628 |
| 0854 2241 3949 5453 6938 8014 9888 | 0945 2508 3809 4905 6460 8248 9944 |
| 0969 2281 4053 5758 6960 8042 9924 | 1003 2513 3850 4906 6499 8409 9996 |
| 1030 2297 4249 6007 7055 8085 | 1013 2655 3972 4969 6808 8496 |
| 1041 2364 4371 6093 7071 8433 | 1161 2727 4120 5101 6813 8524 |
| 1224 2578 4398 6098 7136 8443 | 1215 2772 4127 5228 6866 8612 |
| 1455 2757 4581 6249 7137 8830 | 1298 2852 4140 5276 7234 8694 |
| 1523 2821 4585 6361 7341 8834 | 1395 2924 4253 5304 7271 8754 |

| THANGAM VAIRAM SKILL SATURDAY DrawDate on:18/03/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:178 | DAY - VAIRAM SERIES Dr No:37 |
| 1st Prize Rs.100000/- 342435 | 1st Prize Rs.50000/- 867631 |
| 2nd Prize Rs.7000/- 84213 | 2nd Prize Rs.7000/- 95529 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12626 18872 29393 32273 48834 | 01610 09840 17036 17969 33948 |
| 58532 63365 68380 72036 86814 | 35823 41445 43276 83653 98802 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0058 0646 2385 2968 3992 4975 6322 | 0214 3473 7832 8162 8423 8431 8502 |
| 7259 7888 8398 | 9060 9088 9914 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0030 2702 3127 4396 5790 6731 6956 | 0423 1518 1834 2640 3771 3789 4285 |
| 7711 8128 8395 | 5465 6785 7162 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1435 2409 4732 6841 8048 9208 | 0130 1951 3666 4769 6307 8118 9180 |
| 0124 1514 2415 4832 6889 8207 9270 | 0137 2112 3730 4837 6324 8134 9289 |
| 0301 1599 2660 4900 7018 8232 9301 | 0206 2177 3903 4857 6350 8179 9393 |
| 0317 1610 2976 5068 7062 8435 9439 | 0238 2215 3992 4860 6490 8307 9441 |
| 0331 1627 3125 5115 7081 8442 9528 | 0269 2354 3994 4887 6763 8335 9457 |
| 0420 1647 3421 5158 7111 8468 9553 | 0420 2488 3997 5095 6868 8336 9479 |
| 0440 1700 3720 5272 7244 8572 9593 | 0465 2495 4065 5176 6887 8341 9560 |
| 0565 1809 3809 5545 7350 8635 9673 | 0468 2641 4092 5517 7072 8382 9763 |
| 0582 1906 3815 5606 7444 8648 9715 | 0859 2874 4125 5621 7239 8413 9947 |
| 0909 2000 3857 5861 7494 8775 9836 | 0931 3044 4217 5751 7248 8555 9984 |
| 1065 2014 3952 6013 7660 8854 | 0947 3185 4237 5954 7322 8617 |
| 1108 2111 4151 6266 7787 8858 | 1060 3197 4284 6009 7529 8622 |
| 1204 2118 4190 6420 7792 8893 | 1357 3279 4322 6170 7657 8692 |
| 1232 2284 4568 6756 7891 9049 | 1358 3401 4518 6186 7670 9024 |
| 1431 2401 4693 6783 8046 9148 | 1416 3611 4690 6223 8055 9101 |

| NALLANERAM MANI SKILL SATURDAY DrawDate on:18/03/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:178 | DAY - MANI SERIES Dr No:37 |
| 1st Prize Rs.50000/- 522292 | 1st Prize Rs.50000/- 378465 |
| 2nd Prize Rs.7000/- 41878 | 2nd Prize Rs.7000/- 17499 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09987 24509 39296 45310 47775 | 39263 47153 50820 57631 58635 |
| 61627 62507 68125 74930 91474 | 63004 68618 76161 83091 97296 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0810 2198 4242 4584 5520 6347 6600 | 0625 1037 2423 2539 3200 4349 5409 |
| 6610 8477 8767 | 5758 7523 8633 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0022 0907 1386 1760 1848 3502 4164 | 0304 2411 4004 4050 4834 5653 6213 |
| 4669 7177 8057 | 7482 7812 8366 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 2024 3344 4615 6167 7697 8888 | 0354 2371 4043 4840 5604 7176 8799 |
| 0286 2038 3597 4833 6222 7742 8908 | 0375 2466 4098 5047 5741 7417 9071 |
| 0328 2158 3640 4866 6248 7805 8920 | 0458 2614 4162 5076 5759 7477 9329 |
| 0534 2213 3843 4875 6267 7882 9025 | 0616 2635 4168 5122 5918 7726 9413 |
| 0653 2248 3853 5106 6413 8025 9155 | 0892 2734 4197 5131 5959 7733 9415 |
| 0816 2289 3871 5279 6433 8107 9294 | 0907 2751 4383 5152 5990 7734 9497 |
| 0892 2361 3928 5416 6575 8117 9312 | 1236 2975 4451 5295 6236 7862 9726 |
| 0952 2410 3976 5524 6865 8135 9374 | 1337 3044 4475 5352 6282 7925 9783 |
| 1272 2443 3996 5551 6953 8138 9600 | 1361 3067 4487 5359 6285 8164 9815 |
| 1363 2601 4169 5658 7048 8202 9814 | 1649 3169 4503 5388 6299 8467 9889 |
| 1401 2817 4191 5790 7128 8230 | 1825 3373 4550 5404 6368 8499 |
| 1511 2974 4194 5797 7349 8261 | 1983 3457 4567 5460 6883 8540 |
| 1690 3034 4288 5923 7410 8331 | 2322 3664 4568 5504 6984 8678 |
| 1775 3108 4575 5949 7527 8546 | 2348 3776 4645 5530 7085 8762 |
| 1955 3251 4576 5970 7637 8879 | 2359 3986 4710 5560 7088 8767 |

| KUMARAN VISHNU WAVE SATURDAY DrawDate on:18/03/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:178 | DAY - VISHNU SERIES Dr No:178 |
| 1st Prize Rs.50000/- 732718 | 1st Prize Rs.50000/- 243684 |
| 2nd Prize Rs.7000/- 55328 | 2nd Prize Rs.7000/- 73571 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02780 03114 51546 54503 58333 | 11835 18525 19233 39670 41266 |
| 72248 85502 94600 95061 99344 | 58891 61040 62387 68397 83958 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1930 2944 3933 3985 4954 6445 8257 | 1578 2104 2356 4136 6093 6436 9041 |
| 8271 8313 9443 | 9143 9182 9354 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0345 1876 3811 4951 5183 6202 6788 | 2771 3286 4007 4205 5048 6376 6484 |
| 7455 8750 8987 | 6806 8057 8986 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0213 1772 2602 4304 5375 7410 9168 | 0002 1129 3026 4056 5754 6963 8832 |
| 0442 1873 2687 4378 5621 7440 9381 | 0167 1332 3071 4104 5870 7045 8900 |
| 0472 1903 2711 4436 5771 7642 9570 | 0215 1383 3076 4109 5900 7207 9105 |
| 0721 1949 3014 4589 5812 7998 9594 | 0253 1620 3104 4360 5997 7224 9160 |
| 1031 1960 3018 4654 6164 8020 9733 | 0256 1665 3182 4512 6021 7278 9195 |
| 1168 1962 3041 4700 6197 8074 9864 | 0296 2078 3325 4551 6183 7365 9301 |
| 1245 1972 3082 4729 6255 8077 9867 | 0533 2096 3489 4615 6263 7508 9466 |
| 1283 2111 3171 4861 6502 8125 9889 | 0554 2130 3495 4771 6297 7914 9510 |
| 1404 2145 3259 4919 6551 8383 9946 | 0650 2556 3536 4798 6340 8054 9627 |
| 1416 2154 3524 4988 6572 8567 9987 | 0717 2625 3692 4949 6480 8211 9864 |
| 1489 2318 3551 5029 6815 8577 | 0725 2689 3722 5017 6617 8497 |
| 1596 2458 3595 5030 6831 8594 | 0739 2718 3812 5157 6823 8741 |
| 1601 2487 3696 5078 7021 8878 | 0918 2802 3882 5192 6883 8757 |
| 1615 2565 3757 5166 7211 8920 | 0958 2828 3908 5202 6893 8763 |
| 1711 2587 4303 5252 7240 8946 | 0976 2830 4016 5702 6894 8791 |

| SWARNALAXMI LION GOLD SATURDAY DrawDate on:18/03/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:178 | DAY - LION SERIES Dr No:37 |
| 1st Prize Rs.50000/- 169237 | 1st Prize Rs.50000/- 479379 |
| 2nd Prize Rs.7000/- 26489 | 2nd Prize Rs.7000/- 49675 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15659 19563 29576 39452 46721 | 18306 25769 35781 38560 52849 |
| 54839 57963 77456 84034 94636 | 60932 73534 86986 92342 94635 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0914 1286 1425 3056 4593 4665 5723 | 1549 3980 5010 5547 5860 7433 7849 |
| 6753 7174 7713 | 7858 7877 8901 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1434 2664 4080 5031 6562 7610 7818 | 0705 1484 1689 1808 3542 3625 4030 |
| 7912 9197 9631 | 4168 4317 9770 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1870 3068 5080 6387 7962 9049 | 0012 1118 2457 3554 5356 7211 8412 |
| 0191 1894 3286 5084 6550 7975 9075 | 0015 1334 2461 3690 5411 7410 8489 |
| 0248 1927 3518 5189 6767 8119 9308 | 0293 1368 2669 3779 5476 7476 8662 |
| 0266 1970 3635 5270 6941 8259 9348 | 0312 1436 2740 3798 5605 7518 8735 |
| 0296 2127 3711 5729 6952 8342 9383 | 0355 1529 2754 3804 5811 7540 8749 |
| 0817 2160 3837 5758 7110 8458 9606 | 0491 1597 2968 3933 5898 7550 8846 |
| 0849 2405 4118 5878 7253 8465 9794 | 0511 1729 2987 4035 6109 7609 8875 |
| 1031 2442 4169 5885 7320 8659 9803 | 0556 1804 3033 4054 6311 7693 9155 |
| 1115 2644 4385 5897 7409 8695 9822 | 0629 1845 3115 4093 6363 7747 9644 |
| 1177 2736 4517 6004 7535 8740 9945 | 0680 1894 3199 4134 6430 7762 9802 |
| 1322 2749 4617 6038 7554 8768 | 0748 2150 3224 4522 6499 8121 |
| 1351 2794 4662 6066 7677 8843 | 0830 2210 3313 4567 6671 8142 |
| 1364 2893 4663 6091 7691 8849 | 0838 2227 3346 4705 6763 8169 |
| 1447 2949 4955 6159 7807 8863 | 0977 2323 3366 4758 6877 8218 |
| 1561 3015 4980 6197 7808 9017 | 1041 2432 3435 5248 7108 8385 |

# పోరాటం ఆగదు

>>గులకు హామీ ఇచ్చి అమలు పరచని హామీలు ప్రధానంగా సిపియస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపుదల, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల్లో అర ్హత కలిగిన వారికి కారుణ్య నియామకాలు చేపట్టడం తదితర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 27వ తేదిన కారుణ్య నియామకాలు పొందని కుటుంబాల ఇండ్ల సందర్శన తదితర ఆందోళన కార్యక్రమాల వివరాలను ఉద్యోగులకు వివరించటంతో పాటు ఉద్యోగులందరు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మరియు దామోదరరావు ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దొప ్పలపూడి ఈశ్వర్, కె.ఆల్‌ఫ్రెడ్, ఎస్.మల్లేశ ్వరరావు, ఏ.సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, బతి ్తన రామకృష్ణతో పాటు తదితరలు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చంద్రబాబు లేఖపై స్పందించిన ఇసి

>> కలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తూ వచ్చినా.. అధికారులు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరించిన తీరుతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్‌రోజు విశాఖలో స్థానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి బూత్‌ల వద్ద పర్యటనపై ఎన్నికల ప్రధాన అధికారికి మూడు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన ఎన్నికల అధికారుల చర్యలకు ఉపక్రమించారు. నాడు విధుల్లో ఉన్న ఫ్లైయింగ్ స్క్వాడ్, తహసీల్దార్, స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌లకు షోకాజ్ నోటిసులు ఇచ్చినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రిప్లైలేఖలో తెలిపారు. అధికారులకు నోటీసులు ఇస్తే సరిపోదని, సుబ్బారెడ్డిపైన చర్యలు తీసుకోవాలని సిఇఒ లేఖకు చంద్రబాబు బదులిస్తూ మరో లేఖ రాశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిన వైఎస్సార్సీ నేత వైవి సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందేనని చంద్రబాబు లేఖలో డిమాండ్ చేశారు. పోలింగ్‌రోజు అక్కయ్యపాలెం ఎన్జీఓస్‌కాలనీ, జివిఎంసీ హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ప్రభావితం చేసేలా సుబ్బారెడ్డి ప్రయత్నించారని లేఖలో పేర్కొన్నారు. స్థానికేతరుడు అయిన సుబ్బారెడ్డి పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తూ పోలింగ్ బూత్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా తిరిగినా అధికారులు చర్యలు తీసుకోలేదని లేఖలో ఆరోపించారు. ఘటనపై తాము ఫిర్యాదు చేసేవరకు అధికారులు దీనిపై స్పందించలేదని చంద్రబాబు ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఎసిసి అమలు చేయాల్సిన రిటర్నింగ్ అధికారి, సిటి పోలీస్ కమీషనర్ తమ విధులను నిర్వర్తించకుండా అధికార పార్టీకి మొగ్గు చూపారని మండిపడ్డారు.

# వర్షాలకు ముందే టిటిడి 'అలర్ట్'!

>>చిన్న బండరాళ్లు జారినా వెంటనే తొలగించి, వాహనాల రవాణాకు ఇబ్బందిలేకుండా చూశారు. అయితే శాశ్వత విధానంలో రెండోఘాట్‌లో బండరాళ్లు విరిగిపడకుండా చూడాలని, ఇందుకు రక్షణగోడలు నిర్మించాలని గత ఏడాది ఐఐటి, జెఎన్‌టియు నిపుణులు సూచించారు. వారి సూచనలతో రెండోఘాట్‌లో భక్తుల ప్రయాణానికి వీలుగా వాహనాల భద్రతకు చర్యలు చేపట్టేందుకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు. ఆ దిశగా అడుగులు వేసేందుకు నిర్ణయించారు.

**వర్షాలకు ముందే టిటిడి 'అలెర్ట్'!**

కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల భద్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా ఘాట్‌రోడ్లపై ప్రయాణానికి అడ్డంకులు కలగకుండా చూసేందుకు ఉపక్రమించింది. వర్షాలకు గతంలో చోటుచేసుకున్న పరిణామాలు, ఘాట్‌లో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న చోట్ల అనుసరించాల్సిన జాగ్రత్తలపై టిటిడి అధికారులు ముందుచూపుతోనే జాగ్రత్తపడుతున్నారు. ఇప్పటికే రెండోఘాట్‌లో సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో ఆర్‌సిసి క్రాష్‌బారియర్స్, సిసికెడ్స్‌వాల్స్ పటిష్టంగా నిర్మించారు. అయితే వరుసగా రెండుమూడు రోజులు బలమైన వర్షాలు వస్తే పరిస్థితిని అంచనా వేయలేకపోతుండటంతో రానున్న రోజుల్లో చిన్నపాటి ఆటంకం కలగకుండా ఐఐటి నిపుణుల హెచ్చరికలు అమలుచేసేందుకు ఉపక్రమించారు. తుఫాన్‌ల కారణంగా, రుతుపవనాలు ప్రభావంతో రానున్న మేనెల, జూన్-జులై మాసాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంటుందనే అంచనాతో ముందుగానే ఘాట్‌లో రక్షణ చర్యలకు సిద్ధమయ్యారు. రెండోఘాట్‌లో అలిపిరి వినాయకస్వామి గుడి దాటిన తరువాత లింకురోడ్డు మధ్య వరకు కొండచరియలు విరిగి పడే ప్రాంతాలను సూచాయప్రాయంగా గుర్తించిన ఇంజనీరింగ్ అధికారులు అందుకు తగ్గట్లు కొండల్లోంచి బండరాళ్లు జారిపడకుండా పటిష్టరక్షణ గోడలు నిర్మించేందుకు సర్వే చేపట్టారు. ఈ సర్వేలో కొండచరియలు జారిపడే అవకాశం ఉన్న చోట్ల వాహనదారులను హెచ్చరిస్తూ, గోడలు నిర్మించే విషయంగా ఎరుపురంగు జెండాలు నాటారు. ఇలా దాదాపు 15కిపైగా అటవీప్రాంతంలో ఈ ఎరుపు జెండాలు ఏర్పాటుచేసి గోడలు నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో వర్షాల ప్రభావం పెద్దగా ఉండదనే అభిప్రాయంతో టిటిడి అందుకు తగ్గట్లు నిర్మాణాలకు ఉపక్రమించింది. ఈ ఎరుపురంగు జెండాలు ఉన్నచోట్ల ఏ మేరకు రక్షణగోడలు నిర్మించాలనే కోణంలో పరిశీలిస్తున్నట్లు టిటిడి ఇంజనీరింగ్ వర్గాలు వెల్లడించాయి. అవసరమైన మేరకు పటిష్టంగా రక్షణగోడలు నిర్మితమైతే భవిష్యత్తులో తుఫాన్‌లు, వరదలు వచ్చినా ఘాట్‌రోడ్డుపై ప్రయాణాలు సురక్షితమనే విశ్వాసం కలుగుతుంది.

## వారం - వర్జ్యం

**19-3-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
త్రయోదశి తె.03-39; ధనిష్ఠ రా.08-45
వర్జ్యం తె.03-29 ల 04-58
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే ఆస్కారం. ఆచి తూచి వ్యవహరించండి.

**వృషభం:** వాహన యోగం. కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగే సూచనలున్నాయి.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కన్య:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. ఓర్పుతో వ్యవహరించండి.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. మనోధైర్యంతో ముఖ్యమైన నిర్ణయం అమలు.

**ధనుస్సు:** సకాలంలో పనులు పూర్తి చేస్తారు. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మీనం:** వృత్తి వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. సకాలంలో పనులు పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

19-03Pg3exHMNWJQE:Layout 1 3/19/23 12:13 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 47, పేజీలు : 10+6 వెల : 8.00

సిక్కు వేర్పాటువాద నేత అమృత్‌పాల్‌సింగ్ అరెస్టు 2లో

చిరుధాన్యాలతోనే ఆహార సమస్యలకు పరిష్కారం: పిఎం 13లో






## అకాల వర్షాలు, పెనుగాలులు

### పంటచేలకు భారీ నష్టం, పిడుగుపాటుకు ఒకరి మృతి

**విజయవాడ, మార్చి18, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అకాల వర్షాలు వెన్నంటుతున్నాయి. శనివారం రాష్ట్రంలో పలు జిల్లాల్లో మంగువాతావరణం ఏర్పడింది.పలు జిల్లాల్లో సన్నటి జల్లుతో వానలు కురిసాయి. అయితే మెట్ట ప్రాంతాల్లో ఆకస్మికంగా ఆకాశం మెఘావృతమై రైతులు తెరుకునే లోపలే కల్లాల్లో మిర్చి తడిసింది.ఈ నేపథ్యంలో ఈ వానలు ఆది, సోమవారాల్లో భారీ వర్షాలుగా మారే అవకాశంతో పాటుగా, పలుచోట్ల పిడుగులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ ఆదేశాలను అనుసరించి ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్ని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకన్ తీరం వరకు సముద్రమట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

దీంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అల్లూరి, మన్యం, అనాకపల్లి, కాకినాడ,తూర్పు,పశ్చిమ గోదవరి, ఏలూరు. కృష్ణా, ఎన్టీఆర్.ప్రకాశం, గుంటూరు. పల్నాడు,బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.అకాల వానలకు మొక్కజొన్న పైరు,అరటి తోటలు,మిరప తోటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలుపుతున్నారు. మామిడి తోటల్లో పూతపైన వాన ప్రభావం ఉంటుందన్నారు. నేడు కురిసిన వానలకు ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో కల్లాల్లో మిర్చి తడిసింది.దీని వలన అపారనష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు.నంద్యాల జిల్లాలో పిడుగుపడి రాచకుంట్లు ఆంజనేయులు(45) అనే గొర్రెల కాపరి మృతి చెందాడు.

# మెరుగైన బాటలో నడవండి

దృష్టి సరిగా పెట్టనందునే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లు చేజార్చుకున్నాం

మంత్రులు, ఇన్‌ఛార్జిలు పునఃపరిశీలన జరపాలి

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం జరగాలి: సిఎం జగన్



సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వ పనితీరును మరింతగా మెరుగుపర్చుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇందుకు అనుగుణంగానే ప్రభుత్వం మార్పులు చోటు చేసుకుంటాయని సిఎం జగన్మోహనరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.మంత్రులు,ఎంఎల్ఎలు బాధ్యతగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఎపి శాసనమండలికి స్దానిక సంస్దలు,ఉపాధ్యాయ ఎంఎల్‌సీ స్దానాలనుంచి గెలిచిన అభ్యర్దులు సిఎం జగన్‌ను ఆయన చాంభర్‌లో లాంఛనంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. సిఎం జగన్ గెలిచిన అభ్యర్దులను అభినందించారు.నర్తు రామారావు,పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాధ్ తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.ఉపాధ్యాయ ఎంఎల్‌సీ స్థానాల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు.గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సీల ఫలితాలపై వాఖ్యానిస్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేసినట్లు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలోనే సిఎం జగన్ అసెంబ్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్,జిఐఎస్ సదస్సులకు సంబంధించి సిఎం జగన్ మంత్రులు, ఎంఎల్ఎలతో పలు వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. జీఐసీ సదస్సు విజయవంతంలో ఆయన మన ప్రభుత్వం పనితీరుకు నిబద్దతకు నిదర్శనమన్నారు. అభివృద్ధి సంక్షేమం అంటే అక్కసుతో ప్రతిపక్షం వ్యహరిస్తోందన్నారు, విపక్షం అనే పదానికి అర్థం ≫2



## చంద్రబాబు లేఖపై స్పందించిన ఇసి

### అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలకు సిద్ధం

**మంగళగిరి, మార్చి 18, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ అధికార దుర్వినియోగం చేస్తుందని ఆరోపిస్తూ టిడిపి,సిపిఐ,బిజేపి నేతలు బహిరంగానే ఆరోపించారు. కానీ, అధికారులు స్పందించిన తీరులో ఎలాంటి మార్పురాలేదు. ఇదే అంశంపై టిడిపి అధినేత చంద్రబాబు రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటుగా,కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.ఎన్నికల్లో అక్రమ ఓట్లు,అధికార దుర్వినియోగంపై చంద్రబాబు లేఖరాయగా,రాష్ట్ర ఎన్నికల సంఘం,ఆయా అధికారులపై చర్యలకు ఉపక్రమించింది. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకతవ ≫2

## వైఎస్సార్సీకి షాకిచ్చిన ఎమ్మెల్సీ ఫలితాలు

### పట్టభద్రుల సీట్లలో టిడిపి గెలుపు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి ఈ నెల 13న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో మేజార్టీ స్దానాలు దక్కాయి.అయితే ఆ పార్టీ బలీయంగా ఉందని అభిప్రాయపడిన పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గాల్లో మొత్తం మూడు సీట్లును ప్రత్యర్ధి పార్టీ టిడిపి,ఆ పార్టీ మిత్ర పక్షాలు చివరి క్షణంలో బలపర్చిన అభ్యర్దులు విజయకేతనం ఏగుర వేసారు.నిజానికి అధికారికంగా పట్టభద్రుల నియోజకవర్గంలో పార్టీ పరమైన మద్దుతుతో అభ్యర్దులను తొలిసారిగా వైకాంగ్రెస్ నిలబెట్టి భంగ పడింది.నిజానికి శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్సీ సత్తా చూపిందనే చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అయిదు స్థానాలను ఏక గ్రీవంగా గెలుచుకుంది. అయితే నాలుగు స్థానాల్లో పోటీకి తలపడి గెలిచింది. ఉపాధ్యాయ ఎంఎల్‌సీ స్థానాలకు ఈ పర్యాయమే అధికారంగా అభ్యర్థులకు వైకాంగ్రెస్ మద్దతును ఇచ్చింది. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ నియోజక వర్గంలో అధికారికంగా అభ్యర్థులకు మద్దతును ఇస్తూ పోటీకి నిలబెట్టింది.

నిజానికి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాలకు సంబంధించి వైఎస్సార్సీ తగిన దృష్టి గతంలో లేదు. తమ అభ్యర్దులను పోటీకి నిలిపిన తరువాత ఓటర్ల చేర్పుపై దృష్టి పెట్టి విమర్శలు ఎదుర్కొంది.ఈ ఎన్నికలల్లో గెలుపుకు సంబంధించి ముఖ్యంగా ఎలక్షనీరింగ్ మేకానిజంలో తప్పటడుగులు వేసింది.

అధికార పార్టీ తప్పిదాలను గమనించి విపక్షాలు ఒక్కటిగా వ్యవహరించడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.సాధారణంగా పట్టభద్రుల నియోజకవర్గాల్లో ప్రభావాన్ని చూపించే వామపక్ష మద్దతున్న పీడీఎఫ్ అభ్యర్థుల ఓటమి అందుకు నిదర్శనం!



## కొనసాగిన సస్పెన్షన్లు

### మళ్లీ 11మంది టిడిపి సభ్యులు బయటకు..

### సభలో గందరగోళంపై ఆగ్రహించిన స్పీకర్ తమ్మినేని

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో శనివారం టిడిపి సభ్యులు వరుసగా 11 మంది సస్పెన్షన్‌కు గురయ్యారు.నేటి ఉదయం సభ మొదలైన వెంటనే స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన వివరాలు వెల్లడించాలంటూ టిడిపి సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన దిగారు .దీంతో సభలో గందరగోళం నెలకుంది.ఈ పరిస్థితుల నడమే మంత్రులు ప్రశ్నోత్తరాలను సమయంలో తాము ఆయా ప్రశ్నలకు బదులు చెప్పాల్సింది చేప్పేశారు. ఒక దశలో టిడిపి సభ్యులు ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనపై సమాచాంం వెల్లడి చేయాలంటూ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాధించారు.

వాయిదా తీర్మానం ఇవ్వడం సభా సంప్రదాయాలకు విరుద్దమని శాసనసభా వ్యవహారాల మంత్రిబుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి వ్యాఖ్యానించారు.వాయిదా తీర్మానం ఇస్తారా? అస్సలు వాయిదా తీర్మానం అంటే ఎంటో తెలుసా అని మండిపడ్డారు.స్పీకరు ఓపికకు సహానానికి తన ధన్యవాదాలు తెలిపారు.ఇది కేవలం సభా సమయాన్ని వృధా చేయడం కోసమే అన్నారు. గతంలో చంద్రబాబు 35సార్లు ఢిల్లీ వెళ్లారన్నారు. ఆ 35 సార్లు చర్చించి,తరువాత ప్రస్తుతం సీఎం ఢిల్లీ పర్యటనపై చర్చిద్దామా అంటూ సవాల్ విసిరారు. దానికి తాము సిద్దమేనంటూ టిడిపి సభ్యులు ప్రతి సవాల్ చేసారు.దీంతో సభలో పరిస్దితులు తీవ్ర ఉద్రిక్తత స్దాయికి చేరుకున్నాయి. స్పీకరు ఈ తీర్మానాన్ని తిరస్కరించడంతో టిడిపి సభ్యులు సీఎం పర్యటన వివరాలు అడుగుతూ టిడిపి సభ్యులు బిగ్గరగా కేకలు వేస్తూ ఆందోళనకు తీవ్రతరం చేసారు.స్పీకరు పోడియం వద్ద గలాట సృష్టించారు.ఢిల్లీ వెళ్లి ఏమి సాధించుకుని వచ్చారు.

పోలవరానికి ఏమీ నిధులు తెచ్చారా, ప్రత్యేక హోదా తెచ్చారా అంటూ ఎద్దేవా చేస్తూ మాట్లాడారు.స్పీకరు చెయిర్ వద్దకే వెళ్లి నినాదాలు చేసారు.తమ వద్ద ఉన్న అజెండా కాపిలను చించి స్పీకరుపై విసిరారు.ఈ అంశానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ దశలో మంత్రి బుగ్గన కలుగచేసుకుంటే కేమారాలో పడాలనే తాపత్రాయంతో టిడిపి సభ్యులు స్పీకరు పక్కన నిలుచుకుని ఆందోళన దిగుతున్నారని వ్యాఖ్యానించారు.వారిని సస్పెండ్ చేయాలంటూ బుగ్గన ప్రతిపాధన చేసారు.దాంతో స్పీకరు టిడిపి సభ్యులను సభనుంచి సస్పెండ్ చేసారు.వారి ప్రవర్తనను మంత్రి దాడిశెట్టి రాజా తీవ్రంగా ఆక్షేపించారు.బెండాళం అశోక్ అచ్చన్నాయుడు, ఆదిరెడ్డి భవానీ, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు,వెలగపూడి రామకృష్ణబాబు, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్,ఏలూరు సాంబశివరావు,డోలా బాలవీరాంజనేయస్వామి, గద్దె రామ్మోహన్‌లను ఒక రోజు పాటు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.అంతకు మందు సీఎం జగన్ డిల్లి పర్యటన వివరాలు తెలపాలంటూ తెలుగుదేశం ఎంఎల ఏలు,ఎంఎల్‌సీలు అసెంబ్లీకి ప్లకార్డులు ప్రదర్శిస్తూ వచ్చారు.

## హౌస్‌రూల్స్‌కు భంగం కలిగిస్తున్న టిడిపి

### -మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో తెలుగుదేశం పార్టీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఎపి ఆర్దిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి ఆరోపించారు. శాసనసభలో బడ్జెట్‌పై ప్రసంగం, చర్చ, ప్రశ్నోత్తరాల సందర్భంలో టిడిపి సభ్యుల వైఖరి బాగోలేదన్నారు.సభలో టిడిపి సభ్యుల ప్రవర్తనపై బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాసన సభలో రాజ్యాంగ విరుద్దంగా. అవగాహనా రాహిత్యంతో ప్రవర్తిస్తోందన్నారు. ఒక విధంగా రభస సృష్టించడానికే అన్నట్లుగా సభకు వస్తుందన్నారు. ప్రజాస్వామ్యమన్న, రాజ్యాంగమన్నా ఎంత మాత్రం గౌరవం లేదన్నారు.స్పీకరుపై కాగితాలు చించి విసరడం,పోడియం దగ్గర అల్లరి చేయడం ఇవన్ని హౌస్ రూల్స్‌కు భంగం కలిగిస్తున్నాయన్నారు. సీనియర్ శాసన ≫2

## వర్షాలకు ముందే టిటిడి 'అలర్ట్'!

### రెండోఘాట్‌లో రక్షణ గోడల నిర్మాణాలకు సర్వే

### కొండచరియలు విరిగిపడే ప్రాంతాల్లో ఎరుపుజెండాలు

**పద్మనాభమ్ / తిరుమల**

శేషాచలంకొండల్లో లోయలతో ముడిపడిన దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి రోడ్డుమార్గం నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం, ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై మరింత దృష్టి సారించింది. తిరుమలకు మొదటి, రెండవ ఘాట్‌రోడ్లు పూర్తిగా 18 కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే నిర్మించారు. ఇందులో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. వరుసగా రెండు,మూడురోజులు జోరు వర్షాలు కురిస్తే ఘాట్‌లో ఎప్పుడు,ఎక్కడ ఎలా కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమల కొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. అంతేగాక పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటి ఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు.



దీంతో అప్పట్లోనే ఘాట్‌లో ప్రయాణం ప్రమాదకరమని చెన్నై ఐఐటి నిపుణులతో బాటు జెఎన్‌టియు, కేరళ ఇంజనీరింగ్ బృందం పలు దఫాలుగా ఘాట్‌రోడ్లను పరిశీలించింది. వర్షాలకు కొండల్లోంచి బండరాళ్లు జారిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పూర్తిగా చెట్లు, బండరాళ్లను తోలగించి ధృడమైన రాతికట్టడం నిర్మించాలని సూచనలతో కూడిన ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనలతో 2022 జనవరి,ఫిబ్రవరి నెలల్లోనే రెండోఘాట్‌లో చాలావరకు మరమ్మతులు చేసి, రాతికట్టడాలతో గోడలను నిర్మించారు. వాటికి అడ్డుగా బలమైన ఇనుపకంచెలను ఏర్పాటుచేశారు. ఆ ఏడాది పెద్దగా వర్షాలులేకపోవడంతో అడపాదడపా కురిసిన వర్షంతో ఘాట్‌లో చిన్న ≫2

## సమస్యలు పరిష్కారమయ్యేదాకా పోరాటం ఆగదు

### అమరావతి జెఏసి ఛైర్మన్ బొప్పరాజు

**సచివాలయం. మార్చి 18. ప్రభాతవార్త:** ఉద్యోగుల ఆర్ధిక, ఆర్ధికేతర సమస్యలు పరిష్కారించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. కార్యాలయాల సందర్శనలతో పాటు ప్రతి ఉద్యోగిని కలిసి చేయి చేయి కలుపుదాం కార్యక్రమంలో భాగంగా బొప్పరాజు మాట్లాడుతూ సియస్‌కి ఇచ్చిన 50 పేజీల మెమోరాండంలో ఉన్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్య, కార్మిక, రిటైర్డు, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన న్యాయమైన ఆర్ధిక, ఆర్ధికేతర సమస్యలు పరిష్కారంపై ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చేంత వరకు ఈ ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిన ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 21 నుండి చేపట్టబోయే వర్క్ టూ రూల్ అనగా ఉదయం 10.30 గం. నుండి సాయంత్రం 5.00 వరకు ప్రభుత్వ పనిగంటలలో మాత్రమే ఉద్యోగులు పని చేయాలని రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ బొప్పరాజు పిలుపునిచ్చారు.

ప్రభుత్వం నుండి ఉద్యోగులకు చట్టబద్దంగా, న్యాయపరంగా రావాల్సిన పాత పెండింగ్ బకాయిలు, డిఏ ఆరియర్స్, పిఆర్సి ఆరియర్స్ తదితర ఇతర అనేక ఆర్ధిక, ఆర్ధికేతర సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం నుండి వ్రాత పూర్వకమైన హామీ వచ్చేంత వరకు ఉద్యోగులందరం ఐక్యంగా పోరాటం చేద్ధామన్నారు. ఉద్యో ≫2

గ్రూప్-1 పరీక్ష కాకుండా మిగిలిన 6 పరీక్షలు రాసి ఎక్కువ మార్కులు వచ్చిన వారిలో ఎవరితోనైనా ప్రవీణ్ గానీ, రాజశేఖర్‌గానీ మాట్లాడారా? అనే కోణంలోనూ సిట్ అధికా రులు దర్యాప్తు జరుపుతున్నారు. ఎక్కువ మార్కులు వచ్చి.. ప్రవీణ్ నుంచి లేదా రాజశేఖర్ నుంచి ఫోన్లు వెళ్లిన వారిని సిట్ అధికారులు పిలిచి విచారణ జరిపించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రవీణ్, రాజశేఖర్‌లకు సంబంధించిన ఫోన్ డాటాను గత అక్టోబర్ నుంచి వారి ఫోన్లకు సంబంధించిన ఇన్‌కమింగ్.. ఔట్‌గోయింగ్ కాల్స్‌పై ప్రధానంగా దృష్టి సారించి సిట్ అధికారులు విచారణను జరపనున్నారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ అనంతరం టీఎస్‌పీఎస్‌సీ ఏఈ పరీక్షల కోసం జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 16-2022 పరీక్షను రద్దు చేస్తున్నట్టు ఈ నెల 15న ప్రకటించింది. సిట్ ప్రాథమిక నివేదిక అనంతరం టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షల్లో భాగంగా గతేడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసింది. దాంతోపాటు ఈ ఏడాది జనవరి 22న నిర్వహించిన ఏఈఈ పోస్టుల కోసం జారీ చేసిన నోటిపికేషన్ నంబర్ 12-2022ను అలాగే అకౌంట్స్ ఆఫీసర్ల నియామకం కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 26న నిర్వహించిన నోటిఫికేషన్ నంబర్ 8-2022ను రద్దు చేస్తునట్టు ప్రకటిం చింది. మొత్తంగా టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన 7 పరీక్షల్లో 4 పరీక్షలను రద్దు చేసింది. అంటే ఈ 4 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్టు కమిషన్ అంగీకరించినట్టుగా భావించాల్సి ఉంటుంది. ఇవి కాకుండా ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీవో, సూపర్‌వైజర్ గ్రేడ్-2 పరీక్షలకు సంబంధించి ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్‌సీ ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు. సిట్ అధికారుల పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం వీటిపై కమిషన్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# ప్రశ్నపత్రాల లీకేజీతో నిరుద్యోగుల ఆందోళన..

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయి. పోటీ పరీక్షలను నిర్వహించే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షా ప్రశ్నాపత్రాలే లీక్ కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. కట్టుదిట్టమైన భద్రత, రక్షణ మధ్య ఉండాల్సిన టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం.. అందులో నుంచే ప్రశ్నాపత్రాలు లీక్ కావడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన ప్రశ్నపత్రాలు లీక్‌కావడంతో కమిషన్ ఛైర్మన్‌పై అందరి దృష్టి ఉంది. ప్రశ్నాపత్రాలు లీకయ్యాయి అంటే ఛైర్మన్‌కు తెలియకుండా జరగదనే అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అవుతుంది. ప్రశ్నపత్రాలను ఫైనల్ చేసేది.. ప్రింటింగ్‌కు ఇచ్చే అధికారం కేవలం కమిషన్ ఛైర్మన్‌కు మాత్రమే ఉంటుంది. ఈ నేపథ్యంలో ఛైర్మన్‌కు తెలియకుండా జరిగే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు చెబుతున్నారు. ఇంత జరిగినా కమిషన్ ఛైర్మన్ తన పదవి రాజీనామా చేయక పోవడంపై రాజకీయ పార్టీల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తూ.. వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పేపర్ లీకేజ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న సుమారు 30 నుంచి 40లక్షల మంది నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కష్టపడి చదివిన వారు పేపర్ లీకేజ్‌పై మరింత మండిపడుతున్నారు. ఎవరో చేసిన తప్పుకు తాము ఎందుకు బాధ్యులం కావాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో అత్యున్నత పరీక్ష గ్రూప్-1. గ్రూప్-1 ద్వారా ఆర్‌డీవో, డీఎస్‌సీ వంటి ఉన్నత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి తెలంగాణ స్టేటన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం జూన్ 2, 2014లో ఏర్పాటు కాగా.. అనంతరం ఆగస్టు 8, 2014లో టీఎస్‌పీఎస్‌సీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 43ను జారీ చేశారు. అనంతరం టీఎస్‌పీఎస్‌సీకి ఛైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులు ఉంటారని అందుకు సంబంధించిన నియమ నిబంధనలను రూపొందించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్‌సీ)గా ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఎస్‌పీఎస్‌సీని ఏర్పాటు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ఏర్పాటు అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపడుతోంది. ప్రధానంగా గ్రూప్స్ ఉద్యోగాలను కేవలం టీఎస్‌పీఎస్‌సీ ద్వారా నిర్వహించను




న్నారు. అందులో భాగంగా మొదటి టీఎస్‌పీఎస్‌సీ కమిటీ గ్రూప్-2 పరీక్షతోపాటు ఇతర ఉద్యోగాల భర్తీని చేపట్టింది. తరువాత టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గ్రూప్-1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో సుమారు 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థికశాఖ ఇప్పటి వరకు సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1, 2, 3, 4 నోటఫికేషన్లను జారీ చేసింది. వాటితోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కూడా పలు నోటిఫికేషన్లను జారీ చేసింది. గత ఏడాది 26 నోటిఫికేషన్లను జారీ చేసినట్టు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. వాటిలో ఇప్పటికే 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వాటిలో గ్రూప్-1, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీఓ, సూపర్‌వైజర్ గ్రేడ్-2, ఏఈఈ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ మొత్తం 7 పరీక్షలు పూర్తయ్యాయి. అయితే టౌన్‌ప్లానింగ్ పరీక్ష నిర్వ హణకు రెండు రోజుల ముందు ఆ ప్రశ్నాపత్రం లీకైనట్టు టీఎస్‌పీఎస్‌సీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమికంగా దర్యాప్తు ప్రారం భించిన పోలీసులు కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యో గులు ప్రశ్నాపత్రాల లీకేజీలో భాగస్వాములు అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కమిషన్ కార్యదర్శి దగ్గర పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌తోపాటు టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో భాగస్వామ్యం అయినట్టు తేలింది. దీంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన ప్రవీణ్‌ను టీఎస్‌పీఎస్‌సీ సస్పెండ్ చేయగా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ తరువాత పోలీసులు విచారణను కొనసాగించారు. ప్రవీణ్, రాజశేఖర్‌ల విచారణ క్రమంలో వారు కేవలం టౌన్‌ప్లానింగ్ పరీక్షకు సం బంధించిన ప్రశ్నపత్రాలనే కాకుండా ఇంకా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కూడా టీఎస్‌పీఎస్‌సీ కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌లోనుంచి దొంగిలించినట్టు తెలిసింది. దీంతో లీకేజీపై స్పందించిన ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించడం కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీంతో సిట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సిట్ అధికారుల విచారనలో దిమ్మతిరిగే విషయాలను నిందితుల నుంచి రాబట్టారు. సిట్ అధికారుల విచారణలో ప్రవీణ్ వ్యవహారం మొత్తం బయటపడింది. తన స్నేహితురాలు రేణుక అభ్యర్తన మేరకు మిత్రుడు రాజశేఖర్‌తో కలసి ఏఈ ప్రశ్నాపత్రం తస్కరించి ఇచ్చానని పోలీసులకు చెప్పాడు. కమిషన్ కార్యాలయంలోని ఒక ఉద్యోగి యూజర్ ఐడి, పాస్‌వర్డ్ దొంగిలించి దాని ద్వారా ఫిబ్రవరిలో ప్రశ్నపత్రాలకు సంబంధించిన ఫోల్డర్‌ను 4 పెన్‌డ్రైవ్‌లలో కాఫీ చేసినట్టు పోలీసులకు చెప్పాడు. కానీ అక్టోబరులోనే మొత్తం ప్రశ్నపత్రాలను తస్కరించినట్టు సిట్ అధికారుల దర్యాప్తులో వెల్లడయింది. అక్టోబర్ 16న గ్రూప్-1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షను నిందితుడు ప్రవీణ్ కూడా రాయడం.. అతనికి103 మార్కులు రావడంతో అనుమానాలు బలపడ్డాయి. ఈ అనుమానంతో సిట్ ఇంకా లోతుగా విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్రవీణ్, రాజశేఖర్‌లు అక్టోబర్ నుంచే కమిషన్‌కు చెందిన కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌ను తమ అధీనంలోకి తెచ్చుకున్నట్టు తేలింది. పోలీసుల దర్యా ప్తును తప్పుదారి పట్టించడానికి పెన్‌డ్రైవ్ నాటకం ఆడినట్టు తేలింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు జరిగిన 7 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను నిందితులు బయటకు తెచ్చి ఉంటారని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ఇలా బయటికి తీసుకొచ్చిన ప్రశ్నాపత్రాల్లో ఏ ప్రశ్నపత్రాలను ఇతరులకు ఇచ్చారనేది లోతుగా దర్యాప్తు చేపట్టాల్సి ఉంటుంది. అందులో భాగంగా గ్రూప్-1కి సంబంధించి 100 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులను సిట్ అధికారులు పిలిచి విచారించాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ●

# 'సంక్షేమ' రగడ

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటక, మహారాష్ట్ర మధ్య సరిహద్దు తగాదాలు శ్రుతిమించి సాగుతున్నట్లు కనిపిస్తోంది. తమకు న్యాయం జరగడం లేదంటూ కర్ణాటకలో కలుస్తామని మహారాష్ట్రలోని కొన్ని జిల్లాల వారు అంటుండగా అదేమాట కర్ణాటకలోని కొన్ని జిల్లాల వారు కూడా అంటూ మహారాష్ట్రలో కలుస్తామని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కర్ణాటకకు ఇది పెద్ద తలనొప్పిగా తయారవుతున్నదనే చెప్పాలి. మహారాష్ట్ర సరిహద్దు జిల్లాలైన షోలాపూర్, సంగ్లిలోని పలు తాలూకా పంచాయతులు, గ్రామ పంచాయతులలోని ప్రజలు తాము కర్ణాటకలో కలవాలని కోరుకుంటున్నారనీ, అందుకు తీర్మానాలు కూడా చేస్తున్నారనీ, తమకు మహారాష్ట్రలో తగిన న్యాయం జరగడం లేదనేది వారి ప్రధాన ఆరోపణ అనీకర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మయ్ తాజాగా చేసిన ఓ ప్రకటన రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ చిచ్చును రగిలిస్తోంది. దానికి ముందు, వెనుక కొన్ని కారణాలున్నాయి. బొమ్మయ్ ఈ ప్రకటన చేయడానికి రెండు వారాల ముందు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా ఇటువంటిదే మరో ప్రకటన చేశారు. దక్షిణ కర్ణాటకలో ఉన్న 865 మరాఠీ మాట్లాడే గ్రామాల వారు తమను మహారాష్ట్రలో విలీనం చేయవలసిందిగా కోరుతున్నారనీ, పలువురు నేతల నుంచి కూడా తనకు విజ్ఞప్తులు అందాయనీ షిండే అనడం పెద్ద చర్చకే దారితీసింది. వారిద్దరు సరిహద్దుల గురించి ప్రస్తావించడం ఇదే మొదటిసారికాదు. రెండు రాష్ట్రాల మధ్య కొన్ని దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యపై గతంలో ఎన్నోఘర్షణలు కూడా జరిగాయి. గతంలోని ముఖ్యమంత్రులు కూడా సందర్భం వచ్చినప్పుడల్లా ఇదే సమస్యను ప్రస్తావించేవారు. అయినా దానికి ఎలాంటి పరిష్కారం లభించకపోవడంతో అది రావణ కాష్టంలా రగులుతూనే ఉంటోంది. సరిహద్దు గ్రామాల ప్రజల మధ్య నీటి తగాదాలు చాలా కాలం నుంచే ఉన్నాయి. వాటికి తోడు సంక్షేమ పథకాలు కూడా ఇప్పుడు కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నట్లు కనిపిస్తోంది. మహారాష్ట్రను ఆనుకొని ఉన్న కర్ణాటకలోని గ్రామాలలో కూడా తమ కొత్త ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలని షిండేప్రభుత్వం ఇటీవల తీసుకొన్న నిర్ణయం కూడా పొగలు, సెగలు రగిలిస్తోంది. సరిహద్దులలోని 865గ్రామాలప్రజల కోసం, 'మహాత్మాజ్యోతిబా ఫూలే జన ఆరోగ్య యోజన' పథకానికి మరో54కోట్లు కేటాయిస్తున్నట్లు షిండే ఆప్రకటనలో తెలిపారు. అంటే అదనంగా కేటాయించే ఈ 54కోట్లు ఆ 865గ్రామాల ప్రజల బీమా సౌకర్యానికి వినియోగిస్తారన్నమాట. ఒక రాష్ట్రం సరిహద్దు గ్రామాల ప్రజల కోసం, తన భూభాగంలోకి రాని ప్రజల కోసం అంత పెద్దమొత్తం కేటాయించడం కూడా ఆలోచించవలసిన విషయమే. 'మా ప్రాంతంలోని ప్రజలకు ఇన్సూరెన్స్ పథకాలు అమలు చేయ డానికి వారెవరు? అమిత్ షా సమక్షంలో గతంలో కుదిరిన ఒప్పందానికి విరుద్ధంగా షిండే వ్యవహరిస్తున్నారు. ఈ తగాదానుఅమిత్ షాకే నివేదిస్తా'నంటూ బొమ్మయ్ సవాల్ విసరడంతో ఇప్పుడు ఉభయ రాష్ట్రాల మధ్య ఇది కూడా చర్చనీయాంశంగా మారింది. 'ఆప్రాంతంలోని పలుతాలూకా, గ్రామపంచాయతులు చేసిన తీర్మానాలు ఉన్నాయి. తమను కర్ణాటకలో కలపలసిందిగా వారు ఆ తీర్మానాల్లో డిమాండ్ చేస్తున్నారు. ఈపరిస్థితిలో మహారాష్ట్ర ప్రభుత్వం కర్ణాటకలో వారి పథకాలు అమలు చేయడమేమిటి?'అని బొమ్మయ్ ప్రశ్నిస్తున్నారు. ఈతగవు ఇలా ముదిరితే ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. గత డిసెంబర్‌లో ఇద్దరు ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటుచేసి, వారిమధ్య రాజీకుదర్చడానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పెద్దప్రయత్నమేచేశారు. ఆ సమావేశంలో బొమ్మయ్, షిండే స్థూలంగా ఒక ఒప్పం దానికి కూడా వచ్చారు. సరిహద్దు వివాదం ప్రస్తుతం


బొమ్మయ్


సుప్రీంకోర్టు విచారణలో ఉన్నందున, ఆ న్యాయస్థానం తీర్పు వెలువరించేదాకా ఇద్దరు సిఎంలు రెచ్చగొట్టే ప్రకటనలేవీ చేసుకోరాదని అమిత్‌షా ఒప్పందం కుదిర్చారు. కానీ మహారాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాన్ని కర్ణాటకలో కూడా అమలు చేయడానికి ప్రయత్నించడంతో రెండువైపుల నుంచి మళ్లీ సూటిపోటి ప్రకటనలు మొదలై వివాదాన్ని మరింతజటిలం చేస్తున్నాయి. కర్ణాటకలో బిజెపిప్రభుత్వం ఉండగా, మహారాష్ట్రలో బిజెపి మద్దతు ఇస్తున్న శివసేన చీలిక వర్గం ప్రభుత్వం అధికారంలో ఉంది. అంటే రెండు రాష్ట్రాలలోను ఉన్నది బిజెపి ప్రభుత్వమే. ఒకేపార్టీ ప్రభుత్వం రెండు రాష్ట్రాలలోఉన్నా ఇటువంటి జటిలసమస్యలకు పరిష్కారం లభించకపోవడమేఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెండు రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదం 1957నుంచి కొనసాగుతోంది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన సందర్భంగా అనేక ఇతర రాష్ట్రాలమధ్య సరిహద్దు సమస్యలు తలెత్తినట్లే కర్ణాటక-మహారాష్ట్ర మధ్యకూడా మొదలయ్యాయి. అయితే రెండు రాష్ట్రాల మధ్య ఒకేపార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు సమస్య సద్దు మణగినా, రెండు వేర్వేరు ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు మళ్లీ తెరపైకి వస్తోంది. కానీ ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోను బిజెపి ప్రభుత్వమే ఉన్నా వివాదాలు ముదురుపాకానపడడం అందరికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 1967నాటిమహాజన్ కమిషన్ నివేదిక ప్రకారం సరిహద్దు పంపకాలు జరిగినా, రెండురాష్ట్రాలు కూడా కొన్నిప్రాంతాల విషయంలో ఇంకా తగవులాడుకొంటూనే ఉన్నాయి. మిగిలిన అంశాలు ఎలాఉన్నా, డిసెంబర్‌లో కుదిరిన ఒప్పందం ప్రకారం ఇద్దరు సిఎంలు నిగ్రహం పాటించి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకుండా ఉండాలి. అలాగే మహారాష్ట్ర పథకం కర్ణాటకలో అమలు చేయడం కూడా సముచితం కాదనేచెప్పాలి. ఎన్నికలు వస్తున్న వేళ, బొమ్మయ్ కూడా ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో మెలగడమేమంచిదని పిస్తుంది. షిండేలో కొంచెం ఆవేశం పాలుఎక్కువ. అయినా ఆయన కూడా వాస్తవ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలి. ●

# బ్యాంకింగ్ సంక్షోభాన్ని గుర్తుచేసిన 'ఎస్వీబి'!

అమెరికా

**గన్ని మోహన్**

పెట్టుబడులు, నిధుల పంపిణీ, రుణదాతలుగా అమెరికాలోని అంతర్జాతీయ బ్యాంకులు ముందంజలో ఉంటాయన్న సంగతి తెలిసిందే. రానురాను ఈవారంలో ప్రముఖ బ్యాంకులుమూతపడటం ఆదేశంలోని బ్యాంకింగ్ రంగ సంక్షోభాన్ని గుర్తుచేస్తున్నాయి. అమెరికాలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటయిన సిలికాన్ వ్యాలీబ్యాంక్ ఈవారంలోనే మూతపడింది. మరో పెద్దబ్యాంకు సిగ్నేచర్‌బ్యాంకు కూడా ఆకస్మికంగా మూతపడింది. బ్యాంకింగ్ నియంత్రణసంస్థ రంగంలోకి దిగి బ్యాంకు కార్యకలాపాలను నిలిపివేయాలన్న ఆదేశాలతో ఇపుడు ఇన్వెస్టర్లు, బ్యాంకులో ఉన్న ఖాతాదారులు ఆందోళనకు లోనయ్యారు. వెంటవెంటనే తమతమ ఖాతాలనుంచి విత్‌డ్రాలు చేసుకునేందుకు తంటాలు పడ్డారు. ఇపుడు అదే కోవలోకి స్విట్జర్లాండ్ కేంద్రంగా అత్యంత పురాతనమైన ఇన్వెస్టర్‌బ్యాంకు కూడా మూతపడుతున్నట్లు ఆందోళన వెల్లువెత్తుతోంది. 50దేశాలకుపైగా ఈ బ్యాంకులు తమతమ సేవలను అందిస్తున్నాయి. జ్యూరిచ్ కేంద్రంగా ఉన్న క్రెడిట్‌స్యూసీ కూడా అదే దారిలోకి వస్తోందని బ్యాంకింగ్ రంగ నిపుణులు సందేహాలు వ్యక్తంచేస్తున్నారు. జ్యూరిచ్‌బ్యాంకు సంగతి పక్కనపెడితే అమెరికాలోని రెండు అతిపెద్ద బ్యాంకులు మూతపడటం చూస్తే బ్యాంకింగ్‌రంగం దివాలా అంచున కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. సిలికాన్‌వ్యాలీ బ్యాంకు అయితే శాంటాక్లారాలో సుమారు 40 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. ఇపుడున్న లెక్కలప్రకారంచూస్తే ఈ బ్యాంకుకు 17లక్షలకోట్లమేర సంపద ఉన్నట్లు కూడా చెపుతున్నారు. అయినా కూడా తగినంత ఆదాయవనరులు లేకపోవడంతో రుణభారం పెరిగింది. అందువల్లనే ఎస్వీబి బ్యాంకును బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ తన పరిధిలోకి తీసుకుంది. ఎక్కువగా టెక్నాలజీ, స్టార్టప్‌లకు రుణాలిచ్చింది. రికవరీలుకష్టం కావడంతో బ్యాంకు నష్టాలుపెరిగాయి. భవిష్యత్తులో మరింతగా కొనసాగవచ్చన్న బ్యాంకు ప్రకటనతోనే బ్యాంకుషేర్లు 60శాతానికిపైగా పడిపోవడంతో ఇన్వెస్టర్లు, ఖాతాదారులను కలవరపరిచింది. 16వ అతిపెద్ద బ్యాంకుగా నిలిచిన ఎస్వీబికి 2.25 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. అమెరికా బాండ్స్ విక్రయం వల్ల వచ్చిననష్టాలను పూడ్చడానికి షేర్లను విక్రయిస్తామని చెప్పినా కస్టమర్లల్లో భయాలు తగ్గలేదు. ఎనిమిదివేల మందికిపైగా ఉద్యోగులున్న ఈ బ్యాంకు దశాబ్దకాలంలోనే భారీగా వృద్ధిచెందింది. అదేస్థాయిలో ఇపుడు పతనమైంది. స్టార్టప్‌లకు ఎక్కువ రుణపరపతిని అందచేసిన ఎస్వీబి తిరిగి రాబట్టుకోవడంలో విఫలమైంది. వడ్డీరేట్లు కూడా వేగంగాపెరుగుతుండటంతో బాండ్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావాలుపడుతున్నాయి.



ఎస్వీబి

అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ద్రవ్యోల్బణం కట్టడి కోసం వడ్డీరేట్లనుపెంచాయి. రేట్లు పెరిగినవెంటనే బాండ్ల పోర్టుఫోలియో విలువలు తగ్గిపోయాయి. అందువల్లనే ఇపుడు ఎస్వీబి కూడా తన షేర్లను తనఖాపెట్టడం లేదా విక్రయించి అయినా సరే ఖాతాదారులకు సర్దుబాటు చేస్తామని ప్రకటించింది. బ్యాంకుకు వచ్చిన డిపాజిట్లతో పెట్టుబడులు పెట్టడం, తిరిగి ఆపెట్టుబడులు నష్టాలను తీసుకురావడంవల్లనే బ్యాంకు దివాలా తీసిందన్నది నిర్వివాదాంశం. వాస్తవానికి అమెరికాలో లేమాన్‌బ్రదర్స్ సంక్షోభం తర్వాత బ్యాంకింగ్‌రంగంపరంగా అతిపెద్ద సంక్షోభం అనే చెప్పాలి. 2008 ఆర్థికసంక్షోభంతర్వాత అమెరికాలో దివాలాతీసిన అతిపెద్ద బ్యాంకు ఎస్వీబి అనిచెప్పాలి. వెంచర్‌క్యాపిటల్ సంస్థలకు బ్యాంకింగ్ సేవలు విస్తృతంగా అందించింది. 1550 మందికంటే ఎక్కువమంది ముఖ్య ఖాతాదారులున్నారు. నష్టాలకు మూలకారణంగా ఎస్వీబీ ఇతర బ్యాంకుల తరహాలోనే అమెరికా ట్రెజరీ బాండ్లలోపెట్టుబడులు పెట్టింది. వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నంతకాలం లాభాలే వచ్చాయి. ద్రవ్యోల్బణం మాటున వడ్డీరేట్లుపెరగడంతో బ్యాంకు ఇపుడు కష్టాల్లోపడింది. బాండ్ల విక్రయం వల్ల వచ్చిన నష్టాలను పూడ్చేందుకు బ్యాంకు షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. దీనితో కస్టమర్లు, ఇన్వెస్టర్లు భయాందోళనలకు గురయ్యారు. వడ్డీరేట్లు పెరగడంతో స్టార్టప్‌లకు ప్రైవేటురంగం రుణసాయం అందడంకష్టం అయింది. కస్టమర్లు బ్యాంకునుంచి సొమ్ములు వాపస్ తీసుకున్నారు. దీనితో బ్యాంకు మరిన్ని కష్టాలు ఎదుర్కొనడం మొదలైంది. షేర్లు అమ్మితీర్చేద్దామనుకున్నా ఈ అమ్మకంలో 1.8 బిలియన్ డాలర్లు నష్టం వచ్చిందని బ్యాంకు స్వయంగాప్రకటించింది. ఈనెల మొదటి వారాంతానికే బ్యాంకు నిల్వలు నెగెటివ్‌స్థాయికి చేరాయి. అమెరికాలోని వెంచర్ క్యాపిటలిస్టులు ఆందోళన చెందడంవల్లనే బ్యాంకుకు ఈపరిస్థితి వచ్చిందని చివరికి మూతపడిందని బ్యాంకింగ్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఇపుడు ఇదే తరహాలో సిగ్నేచర్ బ్యాంకు సైతంమూతపడింది. ఇదికూడా అమెరికాలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటి అనిచెప్పాలి. అంచనాలకు మించి రుణాలివ్వడం, వివిధరంగాల్లో డిపాజిట్లను పెట్టుబడులుగా తరలించడం వంటివాటితో ఈబ్యాంకులు అనుకోని నష్టాలు ఎదుర్కొంటున్నాయి. భారత్‌లోని సుమారు 25 స్టార్టప్‌లకు ఎస్వీబి లాంటి బ్యాంకులు రుణాలు అందించాయి. ఇక్కడ ఖాతాలు తెరవడం, డిపాజిట్లు చేయడం వంటివికూడా కొంతజరిగిందని అంచనా. భారత్ స్టార్టప్‌లకు జపాన్, సింగపూర్, అమెరికాల నుంచి నిధులు వస్తాయి. పెట్టుబడి ఖాతా ఎస్వీబిలోఉంటే స్టార్టప్‌ఖాతా కూడా అక్కడే ఉండటం వల్ల సులువుగా నిధులు సేకరించే మిషతో అక్కడ ఖాతాలు తెరిచాయి. కేవలం పాస్‌పోర్టుసాయంతో ఆ బ్యాంకులో ఖాతాలు తెరిచే సౌలభ్యంఉంది. ఈస్టార్టప్‌లన్ని ఎస్వీబి పరిస్థితితో ఇపుడు అయోమయంలో పడ్డాయి. ఈ నష్టాలనుంచి కోలుకోడానికి అటు బ్యాంకులకు ఇటు కస్టమర్లకు కొన్నేళ్లు పట్టవచ్చు. పైగా షేర్ల అమ్మకంతో నష్టాలు పూడ్చుకోవచ్చని భావించినా తగినంతగా గిట్టుబాటు కాకపోవడంతో అమెరికాలోని అతిపెద్ద బ్యాంకులు ఇపుడు సంక్షోభం అంచున కొట్టుమిట్టాడుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

# రైతుల ఆశలు నెరవేర్చని ఏపి వ్యవసాయ బడ్జెట్

**బొల్లిముంత సాంబశివరావు**

వైసీపీ ప్రభుత్వం 2023-24 వార్షిక రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ అంచనా 2,79,279 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం 2,28,540 కోట్లు. మూలధనం 31,061 కోట్లు. రెవెన్యూలోటు 22,316 కోట్లు, ద్రవ్యలోటు 54,587 కోట్లు. పూర్తిబడ్జెట్ అమలు జరగాలంటే 50 కోట్లకుపైగా కొత్త అప్పులు చేయాలి. బడ్జెట్‌ని ప్రవేశపెడుతూ సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన అంగాలు వ్యవసాయ, పారిశ్రామిక రంగం. ప్రజల ఆర్థికాభివృద్ధి వీటిపై ఆధారపడిఉంది. ఈ రంగాలను రాష్ట్ర బడ్జెట్ చిన్నచూపు చూసింది. సంక్షేమ పథకాల చుట్టూ బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. బడ్జెట్‌లో వ్యవసాయం, దాని అనుబంధరంగాలకు 41,436.29 కోట్లు కేటాయించారు. ఇది గత బడ్జెట్ కేటాయింపు కన్నా 1,616.49 కోట్లు తక్కువ. ఇందులో కూడా వ్యవసాయానికి 11,384.48 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని గమనిస్తే సేద్యానికన్నా, సేద్యేతర కోళ్లఫారాలకు, శీతల గిడ్డంగులకు, ట్రాక్టర్ల కొనుగోళ్లకు బడ్జెట్ కేటాయింపులు ఎక్కువ. సంపన్న వర్గాలు ఈ బడ్జెట్ ద్వారా ప్రయోజనం పొందుతారు. వ్యవసాయానికి తక్కువ కేటాయించి, వ్యవసాయరంగం అత్యధిక ప్రాధాన్యత కలదని, ఆ రంగాన్ని వై.యస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్ పథకం, వైఎస్ఆర్ పంటల బీమా పథకం, సున్నా వడ్డీకే పంట రుణాలు, ఇన్‌ఫుడ్ సబ్సిడీ, ధరల స్థిరీకరణ నిధి, రైతు భరోసా కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన ఎరువులు, రైతుల నుంచి పంటల కొనుగోళ్లు మొదలైన పథకాలతో ఆదుకుంటున్నామని, ఇది రైతాంగ ప్రభుత్వమని వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చాలా గొప్పలు చెప్పారు. వైయస్ఆర్ రైతు భరోసా, సిఎం కిసాన్ పథకం ద్వారా మూడు దఫాలుగా 13,500 రూపాయలు ముందస్తు పంట పెట్టుబడి కోసం రైతుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయి. ఈ సహాయం ద్వారా రైతాంగాన్ని ఉద్ధరిస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేసుకుంటున్నాయి. ప్రతి సంవత్సరం ఎరువులు, విత్తనాల పురుగు మందులు, డీజిల్ ధరల పెరుగుదల గమనిస్తేపంట ముందస్తు పెట్టుబడి వలన రైతాంగానికి చేకూరిన ప్రయోజనం ఏమీలేదు. ఒక్క ఎరువులపైనే గత సంవత్సరంలో 50 కేజీల ఎరువుల బస్తాపై ఎనిమిది వందల రూపాయల వరకు ధర పెరిగింది. పంట ముందస్తు పెట్టుబడి ఒకేసారి ఇవ్వకపోవడం కూడా రైతాంగానికి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతున్నది. ఇంత గొప్పగా చెప్పుకుంటున్న ఈ పథకానికి కేటాయింపులు పెంచకపోవడం, రాష్ట్రం ఇచ్చే మొత్తాన్ని 3,900 నుంచి 4020 కోట్లకు నామ మాత్రంగా పెంచడం, రైతుల ఎడల వైసీపీ ప్రభుత్వ కపట ప్రేమకు అద్దం పడుతున్నది. రైతాంగం పండించే పంటలకు న్యాయమైన ధరలుకల్పించి, వాటి కొనుగోలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహిస్తే, అది రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. రైతాంగం కోరుకునేది కూడా అదే. వైసీపీ ప్రభుత్వానికి రైతాంగం ఎడల ప్రేమ ఉంటే కేంద్రప్రభుత్వం ప్రకటించే మద్దతు ధరకు అదనంగా ప్రోత్సాహక ధరను ప్రకటించాలి. చాలా రాష్ట్రాలు ఆ పని చేస్తున్నాయి. అలాంటి చర్య తీసుకోకుండా రైతు భరోసా పథకం పేరుతో రైతాంగాన్ని ఉద్ధరిస్తున్నట్లు చేస్తుంది. బహిరంగ మార్కెట్‌లో ధరలు పడిపోకుండా చూసేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసినట్లు వైసీపీప్రభుత్వం ప్రకటించింది. అందుకు మూడువేల కోట్లను కేటాయించింది. దాని ద్వారా పంటలకు కనీస ధరలు లభించేలా చేస్తామని ప్రకటించింది. గత రెండేళ్లలో బహిరంగ మార్కెట్లో ధాన్యం, మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధర లభించక రైతాంగం అతి తక్కువ ధరకే వ్యాపారు లకు అమ్ముకోవాల్సి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో ధరల స్థిరీకరణ నిధిలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. ధరల స్థిరీకరణ అలంకార ప్రాయంగా మిగిలింది. ఈ బడ్జెట్‌లో కూడా పథకానికి నిధిని



ఏమాత్రం పెంచకుండా మూడువేల కోట్లను ప్రతిపాదించారు. ఈ మొత్తం ఏ మాత్రం రైతుల ప్రయో జనాలు కాపాడలేవు. ఈ మేరకు కూడా అమలు చేస్తుందనే నమ్మకం లేదు. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు విపత్తుల నిధిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇందు కోసం గత సంవత్సరం 200 కోట్లు కేటాయిం చింది. ఈ సంవత్సరం ఏమాత్రం పెంచకుండా అంతే మొత్తాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి, చీడపీడల వలన రైతులు వేలాది కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. అందుకు అనుగుణంగా రైతులకు పరిహారం అందటం లేదు. నష్టాన్ని లెక్కించే విధానమే లోపభూయిష్టంగా ఉంది. దాని ఫలితంగా రైతులకు నామమాత్రపు పరిహారం పొందుతున్నారు. ఇది కూడా చాలా మంది రైతులకు అందటం లేదు. వైయస్ఆర్ ఫసల్ పంటల బీమా ద్వారా నష్టపోయిన రైతులు పరిహారం పొందే విధంగా బీమా కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వమే బీమా ప్రీమియం మొత్తం చెల్లిస్తామని చెప్పింది. అందుకోసం ఈ బడ్జెట్‌లో 1600 కోట్లు ప్రతిపాదించింది. గత వార్షిక బడ్జెట్ కన్నా 2,802.04 కోట్లు తక్కువ. దీన్ని గమనిస్తే ప్రీమియం చెల్లింపును తగ్గించుకుని రైతులపై భారం మోపనున్నదని అర్థమవుతున్నది. మోడీ ప్రభుత్వం కూడా ప్రీమియం కేటాయింపు మొత్తాన్ని తగ్గించి రైతులపైనే భారం వేసేందుకు సిద్ధమైంది. కేంద్రం బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తున్నది. అసలు పంటల బీమా పథకం రైతుల ప్రయోజనాల పేరుతో దేశ, విదేశీ బీమా కంపెనీల లాభాల కోసం, రైతులకు, బ్యాంకులు ఇచ్చే రుణాలకు గ్యారంటీ కోసం ప్రవేశపెట్టిందే. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణ కోసం 1,212 కోట్లు కేటాయించింది. ఇది రైతాంగ ప్రయోజనాల కోసం కాదు. బడా వ్యాపారస్తుల యంత్రాల మార్కెట్ల కోసం కేటాయింపు మాత్రమే. రాష్ట్రంలో అవసరానికి మించి వ్యవసాయ యాంత్రీకరణ ఉపాధికి ప్రమాదంగా మారి గ్రామీణ పేదరికాన్ని పెంచుతుంది. రైతాంగానికి ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు సంస్థాగత రుణాలు చాలా తక్కువగా అందుతున్నాయి. 27 శాతం మించి రైతులకు రుణాలు ఇవ్వ లేదు. సున్న వడ్డీ రుణాలు ఆర్భాట ప్రచారమే తప్ప ఆచరణలో అందుతున్నది కొద్దిమంది రైతులకే. అందుకు కేటాయించినదే నిదర్శనం. బ్యాంకులు ఇచ్చే రుణాల్లో భూస్వాములు, సంపన్న వర్గాలే అత్యధికంగా పొందుతున్నారు. అత్యధిక మంది రైతులు వడ్డీల వ్యాపారులనే ఆశ్రయిస్తున్నారు. ఎంతో ప్రాధాన్యత గల నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో ప్రతిపాదించింది 11,085 కోట్లు కాగా, గత కేటాయింపు కన్నా 200 కోట్లు తక్కువ. నీటి పారుదల రంగానికి వైసీపీ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా! ఈ మొత్తంతో పూర్తి కావాల్సిన మరమ్మతులు చేయాల్సిన పోలవరం, గోదావరి డెల్టా, పులిచింతల, తెలుగుగంగ, గాలేరు-నగరి, కండలేరు, వంశధార ఫేజ్-2, హంద్రీనీవా, కండలేరు ఎత్తిపోతల పథకం, తోటపల్లి మొదలైన ప్రాజెక్టులు ఎలా పూర్తి అవుతాయి. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 40 రోజులకు మించి పనులు లభించడం లేదు. కూలీలకు నెలల తరబడి కూలీ డబ్బులు అందటం లేదు. కేంద్రం ఇచ్చే డబ్బులు కూడా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారు. పనుల కల్పనలో, వేతన చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కులాల పేరుతో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లు ఆ కులాల్లో ఉన్న పేదల ప్రయోజనాల కన్నా వాటి ద్వారా తనకు అనుకూలమైన వారిని పదవుల్లో నియమించి రాజకీయ ప్రయోజనం పొందేందుకే కులాల పేరుతో పేదలను విడదీయటమే. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన మొత్తాన్ని ఏ ప్రభుత్వం పూర్తిగా ఎప్పుడూ వారి కోసం ఖర్చు చేయలేదు. వారి నిధులు దారి మళ్లించబడుతూనే ఉన్నాయి. ప్రభుత్వ పారిశ్రామిక విధానం రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలమైనది కాదు. వ్యవసాయ ఆధారిత ప్రజల అవసరాలను తీర్చే పరిశ్రమల ఏర్పాటు కాకుండా బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణమైన పరిశ్రమలు ఏర్పాటు చుట్టూ వైసీపీ ప్రభుత్వం తిరుగుతున్నది. వైజాగ్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమల, పెట్టుబడుల సదస్సు అందులో భాగమే. పరిశ్రమల పేరుతో భూములు, నీరు, ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ రైతాంగ వ్యతిరేక, ప్రజావ్యతిరేకమైంది. ●



ఈస్ట్‌పాయింట్ కాలనీలో వేంచేసి యున్న షిరిడీ సాయిబాబా 30వ ప్రతిష్టాపన వార్షిక మహోత్సవం సందర్భంగా శనివారం పంచామృతాభిషేకాలు, అన్నదానం, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి సాయిబాబాను దర్శించుకున్నారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)





# విశాఖలో నేడు వన్డే



నగరానికి చేరుకొన్న టీమిండియా, ఆసీస్ జట్టు

విశాఖలో టీమిండియా, ఆసీస్ క్రికెటర్లకు స్వాగతం పలికిన వర్షం

నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు పయనమైన ఆటగాళ్లు



## విశాఖ వన్డేకు వాన గండం

**తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు పడే సూచన**

**-ఏపీలో మరో రెండ్రోరోజులు పాటు వర్షసూచన**

**-మ్యాచ్ రోజున వర్షం కురిసే అవకాశాలు**



విశాఖపట్నం, మార్చి 18 ప్రభాతవార్త

టీమిండియా ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండో వన్డే మ్యాచ్ విశాఖపట్నంలో జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు వాన ముప్పు ఉన్నట్లు వాతావరణ నివేదికలు చెబుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో నేడు, రేపు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణశాఖ ఇప్పటికే వెల్లడించింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపిలో విస్తారంగా ఇప్పటికే మిగతా7లో

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు అవార్డుల పంట

**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు అవార్డులు వెల్లువెత్తాయని వైఎస్సార్సీపీ సంచార పశు ఆరోగ్య సేవా రథాకలు సిల్వర్ స్కాచ్ దక్కగా వెటర్నరీ టెలి మెడిసిన్ కాల్ సెంటర్ పశువుల వ్యాధి నిర్ధారణ ల్యాబ్స్‌తో పాటుగా ఆంధ్ర గోపుష్టి కేంద్రానికి స్కాచ్ మెరిట్ అవార్డులు వరించాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుచూపుతో వివిధ రంగాల్లో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణలు సరికొత్త విధానాల ఫలితంగా రాష్ట్రానికి అవార్డులు క్యూ కడుతున్నాయని అన్నారు.

**ప్రజారోగ్య సౌకర్యాలు మెరుగుకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేయాలి**

దేశంలో ప్రజారోగ్య సంబంధిత సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేయాలని విజయసా యిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు దేశంలో కొత్త ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దేశంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరత ముఖ్యంగా స్పెషలిస్టు డాక్టర్ల కొరత మిగతా7లో

## విమాన ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు

**-గంటకు పది ఫ్లాట్లు కేటాయించాలి**

**-దుబాయ్, మలేషియా బ్యాంకాకులకు కొత్త సర్వీస్‌ల ప్రతిపాదన**

**-వారణాసికి నూతన సర్వీస్ అవసరం -కార్గో రవాణా తక్షణం పెంచాల్సిందే -కీలక తీర్మానాలు చేసిన సలహా మండలి**

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

విశాఖ అంతర్జాతీయ విమానా శ్రయం నుంచి ప్రయాణించే ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేయాలని ఇందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని సలహా మండలి చైర్మన్ విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ ఆదేశించారు.





శనివారం విమానాశ్రయం టెర్మినల్ భవన్లో జరిగిన సలహా మండలి సమావేశానికి ఎం వి వి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. తొలుత విమానాశ్రయం డైరెక్టర్ కె శ్రీనివాసరావు ఎజెండాలో అంశాలను సభ్యులకు వివరించారు. నూతన బడ్జెట్ ప్రతి పాదనలు తెలిపారు. వీటికి సంబంధించి సభ్యు ల నుంచి తగిన సలహాలు, సూచనలు ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు సభ్యులు అనేక ప్రతిపాదనలు చేశారు. అయితే వీటిపై సాధ్యాసాధ్యాలపై చర్చించిన తర్వాత ఏవైతే తక్షణమే అమలు చేయగలమన్నది నిర్ణయించి వాటినే తీర్మానించి కేంద్ర రాష్ట్రాలకు పంపించాలని చైర్మన్ ఎం వి వి సత్యనారాయణ నిర్ణయించారు. భారతదేశంలో 9వ రిచెస్ట్ సిటీగా ఉన్న విశాఖ ఇతర విమానాశ్రయాలతో పోల్చుకుంటే 19వ స్థానంలో ఉందనీ దీనిని తొమ్మిదో మిగతా7లో

## మేయరమ్మా....శుభాకాంక్షలు

**-రెండేళ్లు పూర్తి చేసుకోవడంతో అభినందనలు**

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

విశాఖ నగర మేయర్‌గా రెండుళ్లు పూర్తి చేసుకున్న గొలగాని హరివెంకటకుమారికి అన్ని వర్గాలూ శనివారం అభినందనలు తెలిపారు. ఓ గృహిణిగా తన ఇంటి పనులు చక్కబెడుతూనే మేయర్‌గా విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దుతున్న ఆమెను అధికారులు, ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ సిబ్బంది కూడా అభినందించారు. చదువుకున్న బీసీ మహిళకు మేయర్ పట్టంగట్టిన ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కూడా ఈ సందర్భంగా వైసీపీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వంమిగతా7లో





## పలు సంతాప కార్యక్రమాలలో పాల్గొన్న ఆడారి



విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా మాతృమూర్తి దాడి సూర్యకుమారి 2వ వర్ధంతి సందర్భంగా ఆ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపి మిగతా7లో

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి ఎదురుదెబ్బ

**-టీడీపీ ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవిరావుకి సత్కారం**

**-మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి**





విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

విశాఖపట్నం మూడు రాజధానులని సమ్మిట్ పేరుతో ఆరు లక్షల ఉద్యోగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పిన పట్టభద్రులు నమ్మలేదు అనడానికి ఎమ్మెల్సీ ఫలితాలు నిదర్శనమని టీడీపీ సీనియర్ నేత మాజీ మిగతా7లో

## క్రియేటివ్ ఫర్నిషింగ్ స్టూడియోను ప్రారంభించిన మేయర్ గొలగాని



విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

క్రియోటివ్ ఫర్నిషింగ్ స్టూడియో బ్రాంచ్‌ను నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ప్రారంభించారు. ఈసందర్భంగా మద్దిలపాలెం ఆటోమేటివ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన క్రియేటివ్ ఫర్నిషింగ్ స్టూడియో బ్రాంచ్‌ను ముఖ్య అతిధిగా విచ్చేసిన మిగతా7లో

## ఏపీలో నేడు రేపు విస్తారంగా వర్షాలు

**అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణశాఖ -ఏపిలో పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వానలు పడే అవకాశం**

**-తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొనసాగుతున్న ద్రోణి**

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఏపీ తెలంగాణ రాష్ట్రాలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల విస్తారంగా మరికొన్ని చోట్ల వడగళ్ల వానలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షాకాలాన్ని తలిపిస్తోంది. రెండు రాష్ట్రాలలోనూ వర్షాలు ఇంకా కురుస్తాయని వాతావరణశాఖ అధికారలు తెలిపారు. నేడు రేపు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.ఏపిలో పలు చోట్ల పిడుగులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని అధికారలు తెలిపారు. అలాగే తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకణ్ తీరం వరకు సముద్ర మట్టానికి మిగతా7లో



## ప్రభుత్వాన్ని గద్దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

**అందుకు నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికలు -బీసీ సాధికారత సమితి గవర రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర**

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

వైసీపీప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షనలే నిదర్శనము అని అనకాపల్లి నియోజకవర్గం బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర అన్నారు. మన రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచక పాలనను ప్రజలు త్వరలోఏ బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని సురేంద్ర అన్నారు. ప్రభుత్వము తప్పులను ఎత్తిచూపే ప్రతిపక్షాల గొంతును నొక్కి వేయడానికి టీడీపీ కార్యకర్తల మీద నాయకులు మీద అక్రమ కేసులను బనాయించి భయభ్రాంతులకు గురిచేయాలని జగన్ అనుకుంటున్నారని ఇలాంటి కేసులకు భయపడి మీరు చేసే తప్పులను మేము చూస్తు ఊరుకోమని ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. ఉత్తరాంధ్ర ,తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన డాక్టర్ వేపాడ చిరంజీవిరావు కంచర్ల శ్రీకాంత్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో విజయం సాదించడానికి నాయకుల అందరికీ దిశా నిర్దేశం చేసి ఘన విజయం సాధించడానికి కృషి చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయడుకి ధన్యవాదాలు తెలిపారు.



## విశాఖపట్నంకు 12 గం.ల్లో 30 విమానాల రాకపోకలు

**-30 ల్యాండింగ్‌లు, 30 టేకాఫ్‌లు -ప్రయాణీకుల రద్దీని పెంచడానికి రెట్టింపు స్లాట్‌లు అవసరం**

జగదాంబ, మార్చి 18,ప్రభాతవార్త

భారతదేశంలో జిడిపిలో 9వ స్థానంలో ఉన్న విశాఖపట్నం వంటి అభివృద్ధి చెందున్న నగరానికి ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల మధ్య 12 గంటల్లో 30 విమానాలను మాత్రమే అనుమతించడంవల్ల వైజాగ్ ఆర్థిక వృద్ధిని నిరోధిస్తుందని ఎయిర్‌లైన్స్ అధికారులు తెలిపారు. ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు 60 స్లాట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అంటే 30 విమాన ల్యాండింగ్‌లు, 30 టేకాఫ్‌లు మాత్రమేనని ఇది 12 గంటల్లో 30 విమానాలు మాత్రమే వచ్చి వెళ్ళగలవని కొత్త విమానాశ్రయం 3 నుండి 4 సంవత్సరాలలో మాత్రమే అంచనా వేయబ డుతుందని అప్పటి వరకు మరిన్ని స్లాట్‌లు అవసరం అని ప్రయాణీకుల రద్దీని పెంచడానికి కనీసం రెట్టింపు స్లాట్‌లు కావాలని ప్రత్యేక బయటి ఎయిర్‌కార్గో తరలింపుకోసం తక్షణమే అనుమతి కావాలని ప్రత్యేక కార్గో విమానాలు కావాలని మరిన్ని అంతర్జాతీయ విమానాలు, సరైన సౌకర్యాలతో రాత్రి పార్కింగ్ అవసరం ఉందని ఎయిర్ లైన్స్ అధికారులు తెలిపారు.



# జగన్‌రెడ్డి అబద్ధాలకు బుద్ధిచెప్పిన పట్టభద్రులు

**-మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు**

అనకాపల్లి, మార్చి 18, ప్రభాతవార్త



విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌లో యువతకు ఏడు లక్షల ఉద్యోగాలు వస్తాయని సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నమ్మబలికినా, మార్చి 23 తర్వాత విశాఖ పరిపాలన రాజధానిగా పరిపాలన చేస్తానని, ఉత్తరాంధ్ర ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్‌రెడ్డి మాటలను నమ్మలేదని పచ్చి అబద్దాలు పలుకుతున్న విషయాన్ని గ్రహించారని, ఉత్తరాంధ్రప్రాంతాన్ని నాశనం చేస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నిశ్శబ్ద విప్లవాన్ని ఓటుతో తగిన బుద్ధి చెప్పారని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో గతంలో చేసిన మాదిరిగానే అధికార దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేయడానికి సచివాలయ సిబ్బందిని కార్పొరేటర్‌ల ద్వారా వెండి ఆభరణాలు, డబ్బును వెదజల్లివిజ్ఞులైన పట్టభద్రులు విజ్ఞతతో ఓటు వేసి తెలుగుదేశంపార్టీ బలపరిచినఅభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించారని, 2019ఎన్నికల సమయంలో యువతకు ఆశలుకల్పించే విధంగా ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్‌క్యాలెండర్ ప్రకటిస్తామని, ప్రభుత్వంలో ఉన్న 2 లక్షల 30 వేలు ఉద్యోగాలుభర్తీచేస్తామని, అధేవిధంగా మెగా డిఎస్సీలో ఉన్న 23వేల ఉపాధ్యాయ పోస్టులు వస్తాయని ఆశతో చదువులు పూర్తిచేసిన నిరుద్యోగులు లక్షలాది రూపాయలు కోచింగ్ సెంటర్లకు వెళ్ళి పరీఓలకు సిద్ధమయ్యారని కానీ, నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జగన్‌రెడ్డి చెప్పిన ఉద్యోగాలు మసిపూసి మారేడుకాయ చేసే విధంగా ఉన్నాయని, వారంతా విసిగుచెంది ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధిచెప్పే విధంగా ఓట్లు వేశారని నాగజగదీష అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు వారంరోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి 2019లో లబ్ది పొందారనితర్వాత కాలయాపనతో ఉద్యోగ ఉపాధ్యాయులను వేధించడం మొదలు పెట్టారని వారుకూడా ప్రభుత్వ వైఖరిపై ఉద్యమాలతో ఓరాడలేక వారు నిరసన ఈ ప్రభుత్వానికిబుద్ధి వచ్చే విధంగా ఓటురూపంలో సహకరించారని, అన్నివేళలా, అన్ని చోట్ల మోసగించలేరని అందర్నీ ఒకేసారి ఒకే విధంగా మోసగించలేరని విషయం తేటతెల్లమైందని నాగజగదీష్ వ్యాఖ్యానించారు. ఇక జగన్‌రెడ్డి ప్రభుత్వం తీరును శాసనసభలో బూతులు మాట్లాడడం కుటుంబ సభ్యులను కించపరచడం పోలీసులతో ప్రతిపక్షాలను అణచివేయడం ప్రతిపక్ష సభ్యులను శాసనసభలో మాట్లాడినా ప్రజాసమస్యలను చర్చించకుండా స్పీకర్ సభ్యులను సస్పెండ్ చేయడం అలాగే రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు జరగకుండా అడ్డుకోవడం వంటి చర్యలను కూడా పరిగణలోకి తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ పట్టభద్రులు నిరుద్యోగ యువతీయువకులు వైసిపి ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా తీర్పునిచ్చినందుకు వారందరికీ నాగజగదీష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవాణిజ్య విభాగం అధికార ప్రతినిధి సరేసతీష్ పార్లమెంట్ కార్యదర్శి మల్లగణేష్. పాల్గొన్నారు.

**ఏపిఇపిడిసియల్ అధికారుల నిర్యక్షంతో**

# అంధకారంలో పరవాడ.. తీవ్రమైన విద్యుత్ కోత

పరవాడ, మార్చి18, ప్రభాతవార్త

ఏపిఇపిడిసియల్ అధికారులు 4 కిలోమీటర్ల 33కెవి లైన్ పట్ల నిర్యక్షం పరవాడ, వాడచీపురుపల్లి, వెంకటాపురం విద్యుత్ సబ్ స్టేషన్‌లకు సుమారు 4 గంటల పాటు తీవ్రమైన విద్యుత్ కోత ఏర్పడింది. శనివారం సాయింత్రం 5 గంటల సమయంలో చిన్నపాటి వర్షం పడడంతో విద్యుత్ లైన్ ట్రిప్ అయ్యి పరవాడ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దింతో స్థానికంగా ఉన్న విద్యుత్ సిబ్బంది 4 గంటలుగా విద్యుత్ లైన్లలో లోపాలను పరిశీలిస్తున్నారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చడానికి సిబ్బంది కృషి చేస్తున్న సాయింత్రం నిలిచిపోయిన విద్యుత్ సరఫరా రాత్రి8.30 నిమషాల వరకు కూడా ఫలించలేదు. కాగా విద్యుత్ శాఖ అధికారులు ఏప్పటికప్పుడు లైన్లు తనిఖీలు చేసి వాటి లోపాలను సరిచేసి ఉంటే చిన్నపాటి వర్షానికే విద్యుత్ లైన్లు ట్రిప్ అయ్యి విద్యుత్ కోతలు లేకుండా చేయగలిగేవారని ఇక్కడి వినియోగదారులు అంటున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయంపై స్థానిక అధికారులను సంప్రదించడానికి ప్రయత్నించగా వారి ఫోన్‌లు అందుబాటులోనికి రాలేదు., మరో వైపు పరవాడలో విద్యుత్ కోత సుమారు4 గంటలు గా ఉండడంతో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ సేవలు కూడా నిలిచిపోయాయి.

# దాడి సూర్యకుమారికి ఆడారి ఆనంద్ ఘననివాళులు

గాజువాక, మార్చి18, ప్రభాతవార్త



జీవీఎంసీ 61వ వార్డు మాజీ కార్పొరేటర్ దాడి సూర్యకుమారి 2వ వర్ధంతి కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ వైఎస్సీపీ సమన్వయకర్త, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఆమె కార్పొరేటర్‌గా ఎంతో మందికి కరోనా సమయంలో ఎనలేని సేవలందించారని వాటిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. వార్డు ప్రజల అండదండలతో ఆమె ఎప్పుడూ ఉంటారన్నారు. కార్యక్రమంలో 61వ కార్పొరేటర్ కొణతాల సుధ, దాడి సత్యనారాయణ, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వేపాడ విజయంతో మార్పు మొదలైంది

**ప్రలోభాలకు లొంగని పట్టభద్రులు, విద్యావంతులు -భవిష్యత్ టీడీపీదే : బొండా జగన్**

గాజువాక, మార్చి18, ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్ టీడీపీతోనే సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ వైపే మొగ్గు చూపారని ప్రజా అభిప్రాయంతో మార్పు మొదలైందని అన్నారు. శనివారం జీవీఎంసీ 87వ వార్డులో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలవడంతో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. దీనిలో భాగంగా శనివారం ఉదయం వడ్లపూడి ఎన్టీఆర్ పార్కులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా విద్యావంతులు అభిప్రాయం నిజాయితీగా తెలిపారని ఈ మార్పు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజన్‌రాజు, విజయరామరాజు, సూరిబాబు, సత్తిబాబు, దానయ్య, రాజేంద్ర, రమణ మూర్తి, శ్రీను, కృష్ణ, టీడీపీ కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్పు ఇప్పుడే మొదలైంది : అనంతలక్ష్మి

గాజువాక, మార్చి18, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంతో మూడున్నరేళ్లపాటు ప్రజలు విసిగిపోయి ఉన్నారని అంతా గమనించిన ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి నిర్ణయం తీసుకున్నారని విద్యావంతుడు అయిన వేపాడ చిరంజీవి రావుని గెలిపించిన విశాఖ పార్లమెంటరీ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి అన్నారు. మార్పు ఇప్పుడే మొదలైందని రాబోయే రోజుల్లో ఇంకా మెను మార్పులు వస్తాయని జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని అన్నారు. అనంతరం వేపాడ చిరంజీవిరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# బీఎఫ్ నూతన హెచ్ఓడీని మర్యాదపూర్వకంగా కలిసిన కార్మికులు

గాజువాక, మార్చి18, ప్రభాతవార్త



స్టీల్ ప్లాంట్ వైఎస్ఆర్‌టీయూసీ ఆధ్వర్యంలో బీఎఫ్ డిపార్టుమెంట్‌లో నూతన హెచ్ఓడీగా బాధ్యతలు తీసుకున్న ఎస్‌కె బట్ట చార్యని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు కష్టపడి పనిచేసే కంపెనీని ప్రగతి పథం వైపు నడిపించాలని అన్నారు. కార్యక్రమంలో వై.మస్తానప్ప, మార్పుపూడి పరదేశి, కర్రి దాలినాయుడు, ఎన్విద్ రమణ, పిట్టారెడ్డి, అండిబోయిన అప్పారావు, గెద్దాడ అప్పలరాజు, బీవీ రామయ్య, ఎస్ మురళి, కె.సోమేశ్వరరావు, సందకోరిటి, ఎస్‌వీ అప్పారావు, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా అంగడిని సందర్శించిన ఆడారి ఆనంద్

గాజువాక, మార్చి18, ప్రభాతవార్త



జీవీఎంసీ 60వ వార్డులో డ్వాక్రా మహిళల చేత ఏర్పాటు చేసిన మెప్మా అంగడిని విశాఖ పశ్చిమనియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్ శనివారం సందర్శించారు. మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వాటి యొక్క తయారిని మార్కెట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలు



ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో మెప్మా శిక్షణలు ఉచితంగా ఇచ్చి ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, పథక సంచాలకులు పాపునాయుడు, మెప్మా రాష్ట్ర మిషన్ మేనేజర్లు ప్రభావతి, ఎన్ఎన్ఆర్ శ్రీనివాస్, డీపీఓ రామలక్ష్మి, సత్యనారాయణ, ఏపీడీ పద్మావతి, డీపీఎం నాగరాజు, రమేష్, సీఓ మహాదేవి, ఇతర సీఓలు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టు డైరక్టర్ శ్రీనివాసరావుని సత్కరించిన ఎంపీ ఎంవీవీ

గాజువాక, మార్చి18, ప్రభాతవార్త



విశాఖ విమానాశ్రయం సమావేశ మందిరంలో సలహాదారుల కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా ఎయిర్‌పోర్టు ఛైర్మన్ విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు. విమానాశ్రయంలో పలు సమస్యలను కమిటీ ముందుకు డైరక్టర్ శ్రీనివాసరావు తీసుకొని వచ్చారు. ముఖ్యమంగా కరోనాకి ముందు దుబాయికి విమానం ఉండేది కానీ తరువాత నుండి లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని కార్గో అనుమతి మార్చి నెల ఆఖరకు పూర్తవుతుందని పునరుద్ధరణ చేయాలని రాత్రి పూట విమానాలు విశాఖలో ఉండి తెల్లవారిన వివిద రాష్ట్రాలకు విదేశాలకు వెళ్లే విధంగా కృషి చేయాలని కేంద్ర మంత్రుల నుండి అనుమతి కోసం లెటర్ రాయాలని బోర్డు నిర్ణయించింది. ఎంవీవీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సలహాదారు కమిటీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు, కరణంరెడ్డి నర్సింగరావు, సిరట్ల శ్రీనివాస్, ఏపీ చాంబర్ ఆఫ్ ట్రేడ్ కామర్స్ డైరక్టర్ ఓ.నరేష్‌కుమార్, కార్గో హెచ్ఓడీ అబ్రహాంలింకన్, చీఫ్ సెక్రటరీ ఆఫీసర్ చంద్రశేఖర్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమిషనర్ కె.కిరీటి పాల్గొన్నారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఇదే పునాది

గాజువాక, మార్చి 18, ప్రభాతవార్త



2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం పొందుతాదనడానికి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడమే పునాదిగా భావిస్తున్నామని విశాఖ జిల్లా టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 63వ వార్డు పరిధి చింతల్లోవ, కాకరలోవ, కాంతినగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవీరావు తన ప్రత్యర్థులపై విజయం సాధించిన సందర్భరాన్ని పురస్కరించుకుని విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. సైకో జగన్ పోవాలి...సైకిల్ రావాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సంధర్భంగా తోట రత్నం మాట్లాడుతూ విశాఖ నుంచి పాలన అన్న జగన్‌ను విశాఖ ప్రజలే వ్యతిరేకిస్తున్నారని, రాష్ట్రమంతటా వైఎస్సార్‌సీపీ పార్టీని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైన జగన్ బుద్ధి తెచ్చుకుని వ్యక్తిగత దూషణలు మానుకుంటే మంచిదన్నారు. జగన్ పాలనతో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయిపోయాయని, రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం తథ్యమన్నారు. టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీ విజయం -విద్యావంతులు విజయం

మాకవరపాలెం మార్చి 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు టిడిపి అభ్యర్థి చిరంజీవిరావుని గెలిపించి ప్రభుత్వం వ్యతిరేకతను చాటారని మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని తామరంలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు విజయం సందర్భంగా మండల టిడిపి అధ్వర్యంలో కేక్‌కట్‌చేసి నాయకులు కార్యకర్తలు మిటాయిలు పంచారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాత్రుడు మాట్లాడుతూ నిరంకుశ ప్రభుత్వ పాలనకు చమరగీతం పాడాలిని ముందుగా మేధావి వర్గం తన సత్తాఏమిటో తెలియజేసినందుకు అయన ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేసారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ టిడిపి విజయానికి స్వచ్ఛంధంగా ముందకు వచ్చిన నిరుద్యోగ, ఉద్యోగులతోపాటు సచివాలయ ఉద్యోగు లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ వ్యక్తిరేక ఓటుతో తన సత్తాచాటిన పట్టభద్రులైన ప్రతీ ఒక్కరికి తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వానికి వ్యక్తిరేకంగా ఓటు వేసారని వేధిం పులకు చేస్తే అటువంటి వారికి మండల తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని నాయుడు తెలిపారు. రాష్ట్రంలో సాగుతున్న ప్రజావ్యతిరేక పాలనకు ప్రజలు పూర్తిస్థాయిలో వ్యతిరేకంగా ఉన్నారని తెలిపేందు కు విద్యావంతులు ఇచ్చిన తీర్పు నిదర్శనంగా అయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బులిరెడ్డి వెంకటరమణ (గోవింద)ఉపాధ్యక్షులు కె.చిరంజీవి మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిటికిల బుచ్చిరాంప్రసాద్ మండల టిడిపి యూత్ అధ్యక్షులు పాసెపు సురేష్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గనిశెట్టి హరహరకుమార్(స్వామి)టిడిపి నాయకులు ఎస్.చినబాబు రుత్తల శేషుకుమార్ కె.శ్రీను యర్రంశెట్టి వెంకటరమణ లాలం వెంకటరమణ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# అకాల వర్షంతో అంధకారంలో గ్రామాలు

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త

18 తేదీన కురుసిన అకాలం వర్షంతో అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. గ్రామాలన్నీ అందకారంగా మారాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన వాతంగి పంచాయితీ కొమరాపురం గ్రామానికి చెందిన లోసుల రాజశేఖర్ అనే వలంటీరుకు చెందిన తాటాకు యిల్లు పూర్తి కాలిపోయి కట్టుబట్టలతో గిరిజన కుటుంబం మిగిలింది.



**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సంపూర్ణ విజయం సాధించడంతో పార్టీ నేతలను ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబుకు తినిపిస్తున్న దృశ్యం. (గాజువాక, ప్రభాతవార్త)**

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**ఉమ్మడి జిల్లాల గురుకుల విద్యాలయాల డిసిఓ ఎస్.రూపవతి**

నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేధ్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలై నట్లు విశాఖ, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల గురుకుల విద్యాలయాల డిసిఓ ఎస్‌రూపవతి తెలియ చేసారు. 5వతరగతి అలాగే ఇంట ర్మీడియట్ మొదటిసంవత్సరం ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థులనుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు అనేక సదుపాయాల కల్పన ఉంటుందన్నారు. అధునాతన డిజిటల్ తరగతులు ఇంగ్లీషు మాద్యమంలో విద్యాభోదన, అపారమైన అనుభవం కలిగిన బోధనా సిబ్బంది పర్యవేక్షణలో నిరంతర విద్యాభ్యాసం, జెవికెకిట్సు, టవల్సు కార్పెట్సు, బెడ్‌షీట్సు, ప్లేటు, గ్లాసు యూనిఫామ్ ఉచితంగా ఇవ్వడం ఉంటుందన్నారు. నిభందనలప్రకారం అమ్మఒడి వర్తింప చేయడం, అన్నిరకాల పోటీపరీక్షలకు తగిన శిక్షణ సిబిఎస్ఇ పాఠ్యప్రణాళికలో అందిస్తున్నట్లు తెలిపారు. పాఠ్య పుస్తకాలు నోట్‌బుక్స్ ఉచితంగా ఇవ్వడం ఉంటుందన్నారు. 24-7 శిక్షణ పొందిన వైద్యునితో నిరంతర పర్యవేక్షణ, ఎన్ఐఎన్ గైడెన్సుతో పాటు ఇఎపిసిఇటి జెఈఈ, ఎన్ఇఇటి వంటి పోటోపరీక్షలకు ప్రత్యేక శిక్షణ, విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీయడం, ప్రోత్సహించడం, క్రీడలలో ఎంపికైన వారికి ప్రత్యేకతర్ఫీదును ఇచ్చి జాతీయ క్రీడా పాఠశాలలకు అర్హులుగా చేయడం జరగనుందన్నారు. ఇందుకు సంభందించిన వైబ్‌సైట్లద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని చెప్పారు. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలోగల గురుకుల పాఠశాలలను సంప్రదించి ఈఅవకాశాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా ఉమ్మడిజిల్లాల గురుకుల విద్యాలయాల డిసిఓ ఎస్‌రూపవతి ఈసంధర్భంగా తెలియచేసారు.

# చిరుధాన్యాలను సాగుచేసుకోవాలి

**వ్యవసాయ సహాయ సంచాలకులు టిఎస్ రాజ్‌కమల్**


నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త



రైతులు అందరూ వేసవి దుక్కులు వేసి చిరుధాన్యాలను సాగుచేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు టిఎస్‌రాజ్ కమల్ తెలియచేసారు. శనివారం నక్కపల్లి మండలం కాగిత, దేవవరం గ్రామాల్లోని క్షేత్ర పర్యటన చేసారు. ఇందులో భాగంగా రైతులకు వేసవిదుక్కులు చేసుకుని అపరాలు అలాగే చిరుధాన్యాలు వేసుకోవడం పట్ల అవగాహన కలుగచేసారు. అపరాలు తీసిన తరువాత రైతులు అందరూ వేసవి దుక్కులు వేసి చిరుధాన్యాలైన ఊదలు, గంట్లు, రాగులు సాగుచేసుకోవాలని తెలిపారు. ఇవి తక్కువ పెట్టుబడి బెట్టుపరిస్థితులలో నీటి ఎద్దడిని తట్టుకుంటూ కేవలం 250, 400ల మి.లీ వర్షపాతం సరిపోతుందన్నారు. ఎరువులు పురుగుమందులు అవసరం లేకుండా ఆరోగ్యపరంగా కూడా ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉదాహరణకు మదుమేహం, గుండెజబ్బులు ఉన్నవారికి ఈఆహారం ఔషదంగా కూడా ఉపయోగపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఆర్‌బికె సిబ్బందికి రైతులు అందరికీ అవగాహన కల్పించి చిరుధాన్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నట్లు తెలియచేసారు. ఈకార్యక్రమంలో వ్యవసాయఅధికారి ఉమాప్రసాద్, ఏఈఓ సత్యనారాయణ, ఆర్‌బికె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఉపాధ్యాయులు కుటుంబాలకు రూ.6లక్షలు చెక్‌లను అందించిన యుటిఎఫ్ నేతలు

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బట్టావారి వీధి జిపి పాఠశాలలో పని చేస్తున్న ఉపాద్యాయుడు బీర బోయిన సుబ్బారావు, రాజవొమ్మంగి అంబేద్కర్‌నగర్ జి.పి. పాఠశాలలో పనిచేస్తున్న వజ్రపు చిన్నబ్బాయిలు పాఠశాలల్లో పనిచేస్తూ ఇటీవల కాలంలో అకాలమరణం చెందారు.. శనివారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయ మీటింగు హాలులో మండల యుటిఎఫ్ శాఖ ఆద్వర్యంలో సంతాప సభ జిల్లా కార్యదర్శి సొర్లం రాజబాబు, మండల అధ్యక్షులు దాసరి పైడిమల్లి అధ్యక్షతన జరిగింది. మండల, జిల్లా యుటిఎఫ్ నాయకులు ముందుగా ఇరువురు ఉపాధ్యాయుల చిత్రపటాలకు పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. ఒకొక్క కుటుంబానికి రూ.3లక్షలు వంతున చెక్కులను ఉమ్మడి జిల్లా కుటుంబ సంక్షేమ అసోసియేట్ ప్రెసిడెంట్ పి.వి.సత్యనారాయణ చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయులు సమస్యలపై అలుపెరగని పోరాటం చేయడమే కాకుండా వారి కుటుంబాలకు కష్టకాలంలో సంక్షేమ పథకాన్ని అందిస్తూ బాసటగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటివరకూ 7482 మంది సభ్యులలో 336 మంది మరణిస్తే వారికి రూ.5కోట్ల సంఘీబావ విరాళాన్ని అందించడం జరిగిందన్నారు. జిల్లా కుటుంబ సంక్షేమ డైరక్టర్, జిల్లా కార్యదర్శి సొర్లం రాజబాబు మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్‌లో కొనసాగుతున్న కుటుంబ సంక్షేమ పథకం ఉపాధ్యాయ కుటుంబాలకు ఒకవరమని అన్నారు. కుటుంబ సంక్షేమ పథకంలో చేరాలని జిల్లా కార్యదర్శి మఠం ఉదయ్ తెలిపారు. మండల అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధానకార్యదర్శి పొట్టబోయిన రమణ, అసోసియేట్ ప్రసిడెంట్ తాడే లక్ష్మీప్రసన్న, గౌరవ అద్యక్షులు సత్యవతి, కోశాధికారి కానెం శ్రీను, సెక్రటరీ బూడి శ్రీనుబాబు, జిల్లా కౌన్సిలర్లు మిరియాల రమేష్‌బాబు, మామిడాడ ప్రధానోపాద్యా యులు రాజేంద్రమోహన్, రాజవొమ్మంగి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాద్యాయురాలు నాగసుశీల, ఉపాద్యాయులు సుబ్బయ్యమ్మ, సుభాషిణి, ఆలీపారాణి, పి.రామకృష్ణ, వెంకటలక్ష్మి, కోడూరి లోవరాజు, కారం శ్రీను, పుల్లి సత్యనారాయణ, నీలాద్రి రాజబాబు, బిడిజ నూకరాజు, వజ్రపు చిన్నబ్బాయి పాల్గొన్నారు.

# అబ్బుర పరిచిన పాడేరు ఎస్టీ అనన్స కాన్వెంట్ విద్యార్థుల ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్

**ఎగ్జిబిషన్ ప్రారంభించిన పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ -కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు -కాన్వెంట్ విద్యార్థుల ప్రతిభను అభినందించిన సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి**

పాడేరు, మార్చి 18, ప్రభాతవార్త



పాడేరు సెయింటెన్స్ ఇంగ్లీషు మీడియం కాన్వెంట్ విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిభిషన్ ఎంతో అబ్బుర పరిచిందని విద్యార్థులు నైపుణ్యత, ప్రతిభ అమోఘమని పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అభినందించారు. శనివారం పాడేరు సెయింటెన్స్ ఇంగ్లీషుమీడియం కాన్వెంట్ యాజమాన్యం కాన్వెంట్‌లో ఏర్పాటు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి



సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, గ్రామ పెద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిభిషన్‌ను సర్పంచ్ ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కాన్వెంట్ లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఆర్ట్, తయారు చేసిన క్రాఫ్ట్ వస్తువులను తిలకించారు. విద్యార్థులు తయారు చేసిన వస్తువులను, ఆర్ట్‌లను పరిశీలించి విద్యార్థుల నైపుణ్యత, ప్రతిభను సర్పంచ్ ఉషారాణి, సుబ్బారావులు అభినందించారు. అలాగే ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ఏవిధంగా వారు తయారు చేసారో వాటి వినియోగంపై విద్యార్థులు సర్పంచ్‌కు వివరించారు. ఎగ్జిబిషన్ అద్భుతంగా ఉందని ఎంతో నైపుణ్యత కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారని వారి ప్రతిభను సర్పంచ్ ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావులు కొనియాడుతూ యాజమాన్యం విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహన్ని అభినందించారు. అంతకు ముందు జరిగిన సభలో కాన్వెంట్ ప్రిన్స్‌పాల్ యానిచరియన్ విద్యార్థుల ప్రతిభ, పైపుణ్యతను వివరించారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు విద్యార్థుల నుద్దేశించి ఇంగ్లీషులో ప్రసంగించడంతో విద్యార్థులను సుబ్బారావు ప్రసంగం ఆకర్షంచింది. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ సర్పంచ్, శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ ఉమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర, కాన్వెంట్ వైస్ ప్రిన్స్‌పాల్ సీనా, ఉపాధ్యాయులు రవి, మూర్తి, శశి, సత్యనారాయణ, రత్నకుమారి, ప్రతాప్, గణేష్, కొణతాల ప్రశాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు వట్టిగడ్డలో అంజు కంటి వైద్యశిబిరం : సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామ లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం కాకినాడ అంజు కంటి ఆసుపత్రి వారి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి తెలిపారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఈవైద్యశిబిరానికి వచ్చి సేవలను పొందాలని యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ లు తెలియజేస్తున్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్‌పై చెక్కుచెదరని అభిమానం

## బిజెపి గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు,మార్చి18,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వ వ్యతిరేక ఓటు తెలుగుదేశం పార్టీకి లాభం చేకూరిందని కానీ ఉత్తరాంధ్రాలో పివిఎన్ మాధవ్ చెక్కుచెదరని అభిమానం ప్రజల్లో ఉందని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర నట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లు 11వేల ఓట్లు పోలవ్వగా,రెండవ ప్రాధాన్యత ఓట్లు 60 వేల ఓట్లు,మూడవ ప్రాధాన్యత ఓట్లు 80 వేల ఓట్లు పోలయ్యాయని కురుసా ఉమామహేశ్వరరావు తెలిపారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌కు పట్టభద్రులంతా అధిక ఓట్లు వేసి తమ అభిమాన్ని చాటుకున్నందులు గిరిజన మోర్చ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు తెలియజేసారు.

# భద్రాచలం శ్రీరామాలయాన్ని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, విజయరాణి

## నారా చంద్రబాబునాయుడు సిఎం కావాలంటూ ప్రత్యేక పూజలు

పాడేరు,మార్చి 18,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి భద్రాచలం శ్రీరాముల వారిని శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీసీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. అలాగే రానున్న సాధరణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలనంతా గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవిని అదిరోహించేలా దీవించాలని కోరుతూ ప్రత్యేకంగా శ్రీరామచంద్రున్ని కోరుకున్నామని బొర్రా నాగరాజు పేర్కొన్నారు. భద్రాచలం శ్రీరామాలయాన్ని దర్శించుకున్న వారిలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు బొడ్డేటి వరలక్ష్మి, ఆనంద్, త్రినాథ్. జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటాకు ఇల్లు దగ్ధం

## కట్టు బట్టలతో మిగిలిన వాలంటీరు కుటుంబం

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ కొమరాపురం గ్రామానికి చెందిన లోసుల రాజశేఖర్ అనే వలంటీరుకి చెందిన తాటాకు యిల్లు శనివారం వర్షం కురుస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోయిందని సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి లు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో వలంటీరు గ్రామాల్లో సేవలను అందించడానికి వెళ్ళడం, భార్య కూడా లేరని జుర్రా జాన్‌బాబు అన్నారు. రూ.1లక్ష పైగా ఆస్తినష్టం జరిగిందని సర్పంచ్ అన్నారు. కట్టుబట్టలతో గిరిజన కుటుంబం మిగిలారు. ప్రమాదవివరాలను ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ దృష్టికి తీసుకుని వెళ్ళి ప్రభుత్వ సహాయం అందేందుకు కృషి చేస్తామని సర్పంచ్, వైస్‌యంపిపి అన్నారు. వైసిపి నేతలు జుర్రా జాన్‌బాబు, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, యాళ్ళ బాస్కరరావు, పాస్టర్ డి.డి.యస్.మనోహర్‌రాజు వలంటీరు కుటుంబాన్ని పరామర్శించారు.

# జిసిసి రూ.1.11 కోట్ల లక్ష్యం పూర్తి చేయాలి : జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో అటవీ పలసాయ ఉత్పత్తులు కొనుగోలు తోబాటు అన్ని రకాల ఆదాయ వనరులు లక్ష్యం రూ.1.11 కోట్లు ఈనెలాఖరుని పూర్తి చేయాలని జిసిసి సేల్స్‌మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లకు సూచించారు. శనివారం రాజవొమ్మంగి బ్రాంచ్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ అటవీ పలసాయమైన తేనె,తిప్పతీగ, రెల్లచెక్క, కుంకుళ్ళు, పిక్కతీసిన చింతపండు, పిక్కతో ఉన్న చింతపండు కొనుగోలు ధరలను గ్రామాల్లో వివరించి కొనుగోలు చేయాలన్నారు. అన్ని రకాల ఆధాయ వనరులు కలిపి రూ.5 కోట్ల 7 లక్షల 18 వేలు కాగా, ఇప్పటివరకూ రూ.3 కోట్ల 44 లక్షల 99 వేలు పూర్తి అయ్యిందన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌంటెంట్ గౌరమ్మ, కలింకోట బుచ్చిరాజు, రౌతు శ్రీనివాసరావు, దళే మాతయ్యమ్మ, ప్రమీలారాణి, అబ్బాయిరెడ్డి, లక్ష్మి, చిన్నయ్య, సుభాషిణి, టైపిస్ట్ వీరభద్రరావు పాల్గొన్నారు.



# నూకాలమ్మతల్లి జాతరకు ముమ్మర ఏర్పాట్లు

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామంలో ఉన్న మండల ప్రజల ఆరాధ్య దేవత నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఈనెల 20, 21, 22 తేదీల్లో జరుగుతున్న రీత్యా సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, గ్రామ పెద్దలు ఆద్వర్యంలో భక్తులు దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో వివిద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయకమిటీ తెలిపారు.

# డ్యురెక్‌తో సహజమైన అనుభూతి

ఆరిలోవ, మార్చి 18, ప్రభాతవార్త

ప్రపంచంలో సురక్షితమైన లైంగిక బ్రాండ్ డ్యూరెక్స్ రియల్ ఫీల్ ను మార్కెట్‌లోనికి విడుదల చేసింది. నాన్- కండోమ్స్ శ్రేణిలో ఇటువంటివి మొదటి సారి ఆరంభించబడ్డాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. రియల్ పాలీపోప్రిన్ మెటీరియల్‌తో తయారైన ఇవి చాలా మృదువైరవనియు, భాగస్వాములకు మంచి అనుభూతిని ఇస్తుందన్నారు. మంచి సంతృప్తి పొందిన భావనను అందించడమే లక్ష్యంగా దీన్ని రూపొందించినట్లు తెలిపారు.డ్యూరెక్స్ వినయోగదారుల నుండి సేకరించిన అభిప్రాయాల కనుగుణంగా వీటిని తయారు చేశారన్నారు. డ్యూరెక్స్ రియల్ ఫీల్ వినియోగదారులకు నిజమైన, సహజసిద్ధమైన స్పర్శ ఇస్తుందన్నారు.

# నగరంలో అందుబాటులోకి వచ్చిన సిట్రోన్ ఈ-సి3

జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త




సిట్రోన్ కొత్త ఈ-సి3 కారు వైజాగ్‌లోని వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది.లామైనస్ సిట్రోన్ వైజాగ్ షోరూమ్‌లో ఈ కారు ఇప్పుడు లభిస్తుంది. సిట్రోన్-సి3 ఆల్-ఎలక్ట్రిక్ ప్రారంభ ధర సుళువుగా ఉండడం విశేషం, సెగ్మెంట్-లీడింగ్ రేంజ్-320 కిమీలుగా ఉంది. డాక్టర్ రుద్రభట్ల కృష్ణ ఈ కారు మొదటి డెలివరీని తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో షోరూం ఎండి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కారుపట్ల చాలా మంది వినియోగదారులు ఆసక్తిని కనబరిచారు. భారతీయ రోడ్లపై సుళువుగా డ్రైవ్‌చేసే విధంగా ఈ కారును రూపొందించినట్టు తెలిపారు. ఒక కుటుంబానికి పూర్తిస్థాయిలో సంతోషాన్ని ఇవ్వడంతోపాటు మరింత మందిలో ఆసక్తిని కల్పించింది.ఈ కారు వినియోగంపట్ల విశాఖ ప్రజలు సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు.

# అంగన్వాడీ వర్కర్లు దోమతెరలు వినియోగంపై మరింత అవగాహన కల్పించాలి : చీడిపల్లి ప్రసాద్

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త



గ్రామాల్లో బాలింతలు, గర్భిణీలకు దోమతెరలు వినియో గం, పరిసరాలు పరిశుభ్రతపై అంగనవాడీ వర్కర్లు అవగాహన కల్పించాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ లండా దేవామణి అద్యక్షతన అంగన్‌వాడీ వర్కర్లుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పౌష్ఠికాహారం, బరువుతక్కువ చిన్నారులకు గుర్తించి వారికి డబుల్ రేషన్ పౌష్ఠికాహారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎంలు సత్యవతి, బవాని, హెల్త్‌అసిస్టెంట్ నానిబాబు, సూపర్‌వైజర్లు అరుణలత, అమ్మాజీ, అమ్మిరాజు, నాగజయలక్ష్మి, అన్నపూర్ణ, డిఇఓ చక్రవేణి, వర్కర్లు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి గృహప్రవేశాలు చెయ్యాలి

పాయకరావుపేటరూరల్, మార్చి 18 ప్రభాతవార్త



జగనన్నకోలనీ ఇళ్ళనిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్దిదారులు ఉగాదినాటికి గృహప్రవేశాలు చెయ్యాలని మండలప్రత్యేకాధికారి లచ్చన్న, ఎంపీడీఓ సాంభశివరావు, ఇఓపిఆర్‌డి చంద్రశేఖర్ లబ్దిదారులకు తెలియచేసారు. శనివారం పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామంలో జగనన్న కోలనీఇళ్ళనిర్మాణాలను పర్యవేక్షించారు. గృహనిర్మాణాలకు చెందిన లబ్దిదారులతో వీరంతా మాట్లాడారు. ఇప్పటికే ఇళ్ళనిర్మాణాలు పూర్తిచేసిన లబ్దిదారులు ఉగాదినాటికల్లా గృహప్రవేశాలు చెయ్యాలని తెలిపారు. అనంతరం కేశవరం గ్రామంలో మండలపరిషత్ ప్రాధమికపాఠశాలనందు మధ్యాహ్న భోజన పథకం పనితీరుపట్ల తనిఖీలు నిర్వహించి సంతృప్తివ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో హౌసింగ్‌ఏఈ, మండల ఇంజనీరింగ్ శాఖ అధికారి, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

# గొంతినకు గోల్డుమెడల్

## స్పోర్ట్సులో స్వర్ణ సిల్వర్ పతాకాలు సాధించిన గొంతిన శ్యామలను అభినందించిన తోట నగేష్ బృందం

పాయకరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త



ఆంధ్రాయూనివర్శిటీ నిర్వహించిన స్పోర్ట్సులో పాయకరావుపేటకు చెందిన గొంతినశ్యామల స్వర్ణ, సిల్వర్ పతాకాలు సాధించినందుకుగాను శనివారం స్థానిక గ్రంధాలయం ఆవరణలో జిల్లామాజీ గ్రంధాల యసంస్థచైర్మన్ తోటనగేష్ పూలమాలలు శాలువాతో సన్మానించారు. నగేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది జగతాశ్రీను, ఎంఈఓ గాంధీ, టిడిపినాయకులు యాళ్ళవరహాలబాబులుకూడా శ్యామలను ఘనంగా సత్కరించారు. ఈసంధర్భంగా నగేష్‌మాట్లాడుతూ పాయకరావుపేట పట్టణానికి చెందిన శ్యామల ఆంధ్రాయూనివర్శిలో చదువుతూ యూనివర్శిటీ నిర్వహించిన క్రీడలైన క్రికెట్, త్రోబాల్, బాట్మెంటన్‌లో పాల్గొని స్వర్ణ సిల్వర్ పతాకాలు సాధించింది. పాయకరావుపేట కీర్తిప్రతిష్టలు యూనివర్శిటీలో వెలుగెత్తిచాటిందని అభినందించారు. ప్రతివ్యక్తి చదువుతోపాటు క్రీడలలో కూడా మంచి నైపుణ్యం కనపరచినప్పుడే ప్రతిమనిషి అన్నిరంగాల్లో ఉన్నతస్థాయికి ఎదుగుతారని నగేష్ అన్నారు. కాంగ్రెస్‌పార్టీరాష్ట్రఅధికారప్రతినిది జగతాశ్రీను, ఎంఈఓ గాంధీ మాట్లాడుతూ ప్రతిమనిషికీ చదువు ఒకటే సరిపోదని పిట్నెస్‌కూడా మనిషిలో ఉండాలని అప్పుడే ఆమనిషి ఉన్నతచదువులు చదువుకునే శక్తిసామర్ధ్యం ఉంటుందని అన్నారు. విద్యార్థిని గొంతిన శ్యామల మాట్లాడుతూ తనతండ్రి చలం, తాత అప్పారావు కుటుంభసభ్యులు ప్రోత్సాహంతో తాను క్రీడలలో ఇంతగా రాణించానని తనను అభినందించిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, పెంకే శ్రీను, ఇంజరపుసూరిబాబు, జగతాశ్రీను, గోపిమఠాల్, వామాలశ్రీను, కర్రిశ్రీను పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి పాయకరావుపేట ఎంఈఓ గాంధీ

## వైఎస్సార్ కాంగ్రెస్, టిడిపిలో టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం

పాయకరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఎంఈఓగా పని చేస్తున్న గాంధీ 2024 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నట్లు ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోకూడా రాజకీయాల్లోనికి రావాలని ఆశ ఉన్నప్పటికీ కొన్నిప్రత్యేక పరిస్థితుల్లో ఆయన కొంత వెనుకడుగు వేసినట్లు తెలిసింది. పార్టీలకు అతీతంగా అన్నిరాజకీయ పార్టీలతో తత్సంబందాలు కలిగిన గాంధీ, ఉపాధ్యాయులతోనూ సఖ్యతగా ఉంటారు. వీరందరితో ఉన్న సన్నిహిత సంభందాలు తన రాజకీయ భవిష్యత్‌కు ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ప్రధానపార్టీ అయిన వైసీపీ, టిడిపి ఏదో ఒకపార్టీనుంచి పోటీచేసే ఆలోచన చేస్తున్నట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. సుమారు మూడురోజుల క్రితం ఎస్‌రాయవరం మండలం వచ్చిన మాజీమంత్రి గంటాశ్రీనువాసరావు టిడిపికి చెందిన కొంతమంది రాజకీయనాయకులతో కలిసి వెళ్ళి గంటాను కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇవ్వడంతో గాంధీ పాయకరావుపేట టిడిపి టికెట్ ఆశిస్తున్నట్లు అందువల్లే గంటాను కలిసినట్లు ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా కొంతమంది వైసీపీ నాయకులతో కూడా టచ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈప్రచారంపై ప్రభాతవార్త ఎంఈఓ గాంధీ వద్ద ప్రస్థావించగా రాజకీయాల్లోనికి రానని మాత్రం చెప్పలేదు వస్తే ఎలా ఉంటుంది ఏపార్టీ తరుపున పోటీచేస్తే బాగుంటుంది అని చిరునవ్వుతో సమాధానం చెప్పారు. స్థానికంగా ఉంటూ ఎలాంటి గొడవలు లేకుండా రాజకీయాలకు అతీతంగా అందరితో సఖ్యతగా ఉండే గాంధీ మేధావులకే మేధావులుగా పేరుపొందిన ఇక్కడ స్థానిక రాజకీయనాయకులు, ఆయన వెన్నంటిఉండే తెలివైన ఉపాధ్యాయులు ఇతరత్రా వర్గాలు ఎంతవరకూ మద్దతు తెలుపుతాయో తేల్చిచెప్పడం అంతసులువైన విషయం కాదు. ఎంఈఓ గాంధీ ఒక మేధావిలౌక్యంగా ఉంటూ అందరితో సఖ్యత మెలగుతారని అందరూ అంటూ ఉంటారు. ప్రత్యక్షరాజకీయాలకు వచ్చిన తరువాత ఇతని గురించి పూర్తిస్థాయిలో ఎంక్వరీచేసి అప్పుడు గాని ఈయనకు మద్దతు ఇవ్వాలా లేదా అన్న విషయం తేల్చుకోవచ్చని ఈయనతో సఖ్యంగా ఉండే వారినుండి అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికంగా ఉపాధ్యాయులు వృత్తిలో పాతుకుపోయిన గాంధీ స్థానిక నినాదంతో ముందుకు వెళితే రాజకీయాల్లో ఒక ఊపు ఊపవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం టిడిపిలో మాజీ ఎమ్మెల్యే వంగలపూడిఅనితకే మళ్ళీటికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు అధిష్టానం నుండి వచ్చిన సమాచారం. వైసీపీలో టికెట్ మారుస్థారు అని ఊహాగానాలు ఉన్నాయి. అది ఎంతవరకూ సాధ్యం అవుతుందో వేచిచూడాలి. ఇప్పటికే టికెట్ రేసులో ఇరు పార్టీలకు 50మందికి పైగా అభ్యర్థులు ఉన్నారు. ఇంతమందిని దాటుకుని గాంధీ ముందు వరుసలో ఉంటారా అది సాధ్యమేనా అనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.

## క్రియేటివ్ ఫర్నిషింగ్ స్టూడియోను ప్రారంభించిన మేయర్ గొలగాని

5పేజీ తరువాయి

మేయర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇటువంటి స్టూడియోలు మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆమెతో పాటు స్వాతి ప్రమోటర్స్ ఎండి రమేష్‌రెడ్డి , స్టూడియో బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో నేడు రేపు విస్తారంగా వర్షాలు

5పేజీ తరువాయి

0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని, వర్షాలకు ఇదే కారణమని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం విజయగరం విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు, మన్యం అనకాపల్లి కాకినాడ ఉభయ గోదావరి జిల్లాలు, ఏలూరు, కృష్ణా ఎన్టీఆర్ ప్రకాశం గుంటూరు పల్నాడు, బాపట్ల జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

ట్రైన్‌లో ప్రయాణీకులకు భద్రత స్వచ్ఛత కరపత్రాలను శనివారం పంపిణీ చేస్తున్న రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి



# విశాఖలో నేడు రెండో వన్డే

విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖలో ఆదివారం 19న రెండో వన్డే పోతిన మల్లయ్యపాలెం క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఇప్పటికేవన్డే మ్యాచ్ కోసం టీమిండియా ఆస్ట్రేలియా జట్లు నగరానికి చేరుకున్నాయి. విశాఖ ఎయిర్ పోర్టులో క్రికెటర్లకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. తమ తమ క్రికెటర్లను చూడడానికి అభిమానులు ఎయిర్‌పోర్టు వద్ద బారులు తీరారు. ఇరుజట్ల ఆటగాళ్ల భారీ బందోబస్తు నడుమ ఎయిర్ పోర్టు నుంచి రాడిసన్ బ్లూ హోటల్‌కు పయనమయ్యారు. టీమిండియా, ఆసీస్ క్రికెట్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. రోడ్లన్నీ రద్దీగామారే అవకాశాలు కనిపిస్తునా న్నయి. అప్పుడే నగరంలో క్రికెట్ ఫీవర్ మొదలైంది.

## విశాఖ వన్డేకి వాన గండం

5పేజీ తరువాయి

పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. రేపు విశాఖలో డే అండ్ నైట్ మ్యాచ్ జరగనుండగా టికెట్లన్నీ అమ్ముడయ్యాయి. ఏపీ కోస్తీ జిల్లాలో వర్షాలు పడుతుండగా ఆదివారం విశాఖలోనూ వరణుడి ప్రభావం కనిపించే అవకాశాలున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతన్నారు. దాంతో ఈ మ్యాచ్ జరగడంపై సందిగ్ధత నెలకొంది.నిన్న మంబయిలో జరిగన తొలి వన్డేలో ఆసీస్‌పై టీమిండియా 5 వికెట్ల తేడాతో నెగ్గడం తెలిసిందే. దాంతో మూడు వన్డేల సీరీస్‌లో టీమిండియా 10తో ముందంజ వేసింది. వర్షం నేపథ్యంలో ఆటగాళ్ల ప్రాక్టీసు లేనట్టేనని తెలుస్తోంది. ఇక రేపు మ్యాచ్ జరిగే అంశం వరణుడిపూ ఆధారపడి ఉంది.విశాఖలో ఉరుమలతో కూడిన వర్షాలు పడొచ్చని వాతావరణ కేంద్రం చెప్పగా ఈ సాయంత్రమే నగరంలో జల్లు కురిసింది. దీంతో వర్షం కారణంగా వన్డే ఉంటుందో లేదో నన్న అనుమానం అభిమానుల్లో నెలకొంది. భానుడు కరుణించాలని క్రికెట్ మ్యాచ్ జరగాలని తమ అభిమాన టీమిండియా క్రికెటర్లు ఆసిస్‌పై విజయం సాధించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు అవార్డుల పంట

5పేజీ తరువాయి

నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. దేశంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య లక్ష దాటడం శుభపరిణామమని 2014కి ముందు 51348మాత్రమే ఉన్న ఎంబీబీఎస్ సీట్లు ఇప్పుడు ఏకంగా 1,01043కి పెరిగాయని చెప్పారు. దీంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 52778సీట్లు, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 48265 సీట్లు అందుబాటులో కి వచ్చాయని తెలిపారు. అలాగే దేశంలో పీజీ వైద్య సీట్ల సంఖ్య 110శాతం పెరగడం ద్వారా వైద్య విద్యార్థులు తమ జీవితకాల కల సాకారం చేసుకునే మార్గం సుగమం అవుతుందని అన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షాలతో జరిగిన భేటీలో రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు త్వరితగతిన అమలు చేయాలని కోరడం ద్వారా తనకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరేది ముఖ్యం కాదని మరోమారు స్పష్టం చేశారని అన్నారు. రిసోర్స్ గ్యాప్ కింద రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ. 36,625కోట్లు చెల్లించేలా ఆదేశాలివ్వాలని పోలవరం ప్రాజెక్టు కు సత్వర పూర్తికి రూ. 10వేల కోట్లు విడుదల చేయాలని కడప స్టీలు ప్లాంట్ కు గనుల కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అలాగే భేటీలో ప్రత్యేక హోదాపై పునరుద్ఘాటించారని విజయసాయిరెడ్డి తెలిపారు.

# విమాన ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు

5పేజీ తరువాయి

స్థానంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని సలహా మండలి ప్రతే యక సలహాదారు ఓరుగంటి నరేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. అనంతరం చైర్మన్ ఎంవివి సత్యనారాయణ కొన్ని ముఖ్య తీర్మానాలను ప్రతి పాధించారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించాలని గంటకు అ0స్లాట్లు కేటాయించాలని గతంలో విశాఖ నుంచి దుబాయ్ వరకు నడిచే ఎయిర్ ఇండియా విమానం చాలా కాలం నుంచి నిలిచిపోయినందున ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .కాబట్టి దుబాయ్, మలేషిఆ బ్యాంకాక్ లకు కొత్త సర్వీసులు నడిపే విధంగా పలు విమాన యాన సంస్థలను కోరాలని నిర్ణయించారు. దీనిపై డైరెక్టర్ శ్రీనివాసరావు వివరిస్తూ కౌలాలంపూర్‌కి నూతన సర్వీస్ నడిపేందుకు మలిండో సంస్థ ముందుకు వచ్చిందన్నారు. మిగిలిన ప్రాంతాలకి ఇండిగో ఏయిర్ ఏసియా, ఇతర సంస్థలను సంప్రదిస్తున్నామన్నారు. వారణాసికి నూతన సర్వీస్ అవసరము అని కాబట్టి అన్నిటికీ అవసరమైన సహకారం కోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల సహాకారం కోసం సలహా మండలి తరపున తీర్మనాలు చేసి పంపాలని ఎంపీ ఎం వి వి సత్యనారాయణ సూచించారు. అంతేకాకుండాఇ కార్గో రవాణా తగ్గిపోయిందని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సభ్యులు చైర్మన్ డైరెక్టర్ ల దృష్టికి తీసుకు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము త్వరలోనే అన్ని విమానయాన సంస్థలతో ప్రత్యేక సమావేశం పెంచాలని విమానయాన సంస్థలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మరింత కనెక్టివిటీ పెంచాలని విమానాశ్రయాలు మరింత గా అభివృద్ధి చేసే ప్రయత్నాలు చేస్తోందని సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఐతే ఈలోగ ముఖ్య పనులు వేగవంతం చేయాలని చైర్మన్ డైరెక్టర్ శ్రీనివాసరావు ను కోరారు. విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం లోపల కొన్ని మార్పులు చేర్పులు చెయ్యాలని చైర్మన్ ఎంవివి సత్యనారాయణ ఆదేశించారు. అదే విధంగా మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిచేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో సభ్యులు చైర్మన్ ఎంవివి సత్యనారాయణతో పాటు పదోన్నతి పై బదిలీ కానున్న డైరెక్టర్ శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బి రవీంద్రనాయుడు, కరణం రెడ్డి నర్సింగరావు, సిరట్ల శ్రీనివాస్, అంబటి శైలేష్, కిరిటీ, వివిధ విభాగాల నుంచి అధికారులు పాల్గొన్నారు.

# మేయరమ్మా...శుభాకాంక్షలు

5పేజీ తరువాయి

నుంచి నిధులు రప్పించడం వార్డుల అభివృద్ధికి వాటిని ఖర్చు చేయడం , కార్పొరేటర్లతో నిత్యం మమేకమై ఆయా ప్రాంతాల సమస్యల పరిష్కారానికి మేయర్ గొలగాని హరివెంకటకుమారి చేస్తున్న కృషిని నగర ప్రజలు కొనియాడుతున్నారు. ఇంట్లోని పిల్లల్ని తీర్చిదిద్దినట్లే తనకు అప్పగించిన బాధ్యతల్ని నగరాభివృద్ధికి చేయాలిసన పనుల్ని ఆమె అంతే చక్కగా తీర్చిదిద్దుతున్నారని జీవీఎంసీ మహిళా ఉద్యోగులు కూడ ఈ సందర్భంగా ఆమెను పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు. ఆమె చాంబర్‌కు వెళ్లి జీవీఎంసీ ఏవో పద్మజ, సూపరింటెండెంట్ తిరుమలరావు , శ్రీనివాస్, భవాని, మంజుల, మేయర్ పీఏ హెన్నా, ఏపీడి సూర్యకళతో పాటూ ఆమె కార్యాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# పలు సంతాప కార్యక్రమాలలో పాల్గొన్న ఆడారి

5పేజీ తరువాయి

ఎంఎస్‌ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం 61వ వార్డు దివంగత కార్పొరేటర్ కీర్తిశేషులు దాడి సూర్యకుమారి దాడి సత్యనారాయణ (డిపో) ద్వితీయ వర్ధంతి సందర్భంగా మల్కాపురంలో ని స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆడారి అనంద్‌కుమార్ హాజరై సూర్యకుమారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసి ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి నా వంతు సహకారం ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్, 63వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, 58వ వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ,సచివాలయం కన్వీనర్లు, పారిశ్రామిక ప్రాంత సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి ఎదురుదెబ్బ

5పేజీ తరువాయి

మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. ఎమ్మెల్సీగా టిడీపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపొందడంతో శనివారం టిడిపి కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చిరంజీవిరావు కు ఘనంగా సత్కరించారు. అనంతరం బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పిన, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుతో పట్టభద్రుల రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మలేదని అన్నారు. టిటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలను సెమీఫైనల్ అన్నారని ఇందులో తమ అభ్యర్థి గెలిచి రానున్న ఎన్నికలలో టీడీపీ గెలుపుకు బోణి కొట ఇట చూపించారన్నారు. ఎమ్మెల్సీ చిరంజీవిని గెలిపించిన పట్టభద్రులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజధాని ముసుగులో విశాఖలో వైసీపీ నేతలు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. గంగవరం పోర్టుని ఆధానికి అప్పనంగా అప్పగించారని, స్టీల్ ప్లాంట్ కాపాడుకునే ప్రయత్నం వైసీపీ చేయలేదని విమర్శించారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పాలన సాగలేదని డిస్ట్రక్షన్ మోడ్‌లో వైసీపీ పరిపాలన సాగించిందని దుయ్యపట్టారు. కూల్చివేతలతో జగన్ పాలన మొదలు పెట్టారని అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు జరిగిన అనేక ఎన్నికల్లో అక్రమాలతో గెలిచారని తెలిపారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైసీపీ అగ్రనేతలు మోహరించి అనేక రకాల అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ తాను సామాన్య కుటుంబం నుంచి వచ్చానని 34నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పించిన చంద్రబాబునాయుడు కు ముందుగా కృతజ ్ఞతలు తెలిపారు.పార్టీ శ్రేణులు ఎటువంటి విపక్షత చూపించకుండా గెలుపుకు కృషి చేశారన్నారు. తన దగ్గర చదవుకున్న విద్యార్థులు కూడా గెలుపుకు కృషి చేశారని వైసీపీ నేతలు ఓటర్లకు భయభ్రాంతులకు గురిచేసి వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో మార్పుకు ఈ ఎన్నికల ఫలితాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు నిరుద్యోగుల ఉద్యోగుల సమస్యలపైనే కాకుండా సిపిఎస్ రద్దు స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు దృష్టి పెడతానన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించి గురుతరబాధ్యతను అప్పగించారని అది ఓమ్ము చేయనని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, టిడిపి నేతలు, బుద్ధ నాగజగదీష్, కోన రవికుమార్, దామచర్ల సత్య, పాత్రుడు, నెల్లూరు చౌదరి పివి జి కుమార్, గిడ్డి ఈశ్వరి పాసర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో మెషీన్ లెర్నింగ్‌పై ముగిసిన రెండు రోజుల కార్యశాల



మాధవధార, మార్చి 18 ప్రభాతవార్త
సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో మెషీన్ లెర్నింగ్‌పై జరుపుతున్న రెండు రోజుల కార్యశాల శనివారం తో ముగిసింది. రెండవ రోజు జీవశాస్త్రంలో ఆవిష్కరణలపై హౌ కంప్యూటర్ సైన్స్ కెన్ అన్‌లాక్ డిస్కవరీస్ ఇన్ బయాలజీ అనే అంశంపై కార్యశాల జరిగింది. ఈ కార్యశాలకు వక్తగా మైక్రోసాఫ్ట్‌లో పరిశోధకులు రోహిత్ ద్వివేదుల వ్యవహరించారు. డీప్ లెర్నింగ్ అమలు గురించి బయో ఇన్ఫర్మేటిక్స్, బయోస్టాటిస్టిక్స్, సంప్రదాయ మెషీన్ లెర్నింగ్ విధానాల గురించి రోహిత్ ద్వివేదుల వివరించారు. మెషీన్ లెర్నింగ్ ఉపయోగించి న్యూరల్ నెట్‌వర్క్‌లను ఎలా అమలు చేయాలో కూడా రోహిత్ వివరించారు. సాంఖ్య శాస్త్రంలో పరీక్షించడానికి ఉపయోగించే నమూనాలను ఆయన ప్రస్తావించారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డి.వి. రామమూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్లకోమా వారోత్సవాలను జయప్రదం చేయండి



నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
ప్రపంచ గ్లకోమా వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 12 నుండి 18 వరకు జరుగుచున్న ప్రత్యేక శిబిరాలలో భాగంగా అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో నక్కపల్లి గ్రామ సచివాలయ ప్రాంగణంలో ప్రత్యేక గ్లకోమా అవగాహనా శిబిరాన్ని నిర్వహించారు. గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఎం.కిషోర్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో డా.కిషోర్ కుమార్ మాట్లాడుతూ 40సం.లు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలతోపాటు గ్లకోమా పరీక్షలు ప్రతీ సంవత్సరం విధిగా చేయించుకోవాలని గ్లకోమా వ్యాధి వల్ల కంటిలో వత్తిడి ఎక్కువై తద్వారా కంటి లోపల రెటీనాలో నరాలు దెబ్బతిని చూపు శాశ్వతంగా పోతుందని, నిశ్శబ్దంగా చూపును హరించే ఈ గ్లాకోమా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఈ గ్లకోమా వారోత్సవాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అఫ్తాల్మిక్ అధికారి మజ్జి గణపతి రావు మాట్లాడుతూ గ్లకోమా నిర్ధారణ పరీక్షల కొరకు అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ముందుగా గుర్తిస్తే ఈ వ్యాధిని చాలావరకు నివారించ వచ్చునని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 55 మందికి కంటి పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇచ్చారు. 104 వైద్యాధికారి డా.కీర్తి నిధి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, వైద్య సిబ్బంది త్రినాథ్, ఝాన్సీ, రత్నం, నవరంజిని, విజయలక్ష్మి తదితరులు తమ సేవలందించారు.

## కుళ్ళిన కోడిగుడ్ల పంపిణీపై తనిఖీ చేసిన ఐసిడిఎస్ అధికారులు



కోటవురట్ల, మార్చి 18 ప్రభాతవార్త
కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామం అంగన్వాడీ సెంటర్‌లో కుళ్ళిన గుడ్లు పంపిణీ చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడీ సెంటర్‌కు కోడిగుడ్లు ఎప్పుడు సరఫరా అయ్యాయని అంగన్వాడీ కార్యకర్త గంగను అడిగి తెలుసుకున్నారు. తాను 11న కేంద్రానికి సరఫరా చేసిన గుడ్లనే పంపిణీ చేశానని, అయితే ఆ గుడ్లు కుళ్ళిపోయాయని లబ్ధిదారు ఫిర్యాదు మేరకు మరల మార్చి ఇవ్వడమైందని సమాధానం ఇచ్చారు. తన కేంద్రంలో ఎటువంటి నిల్వ గుడ్లు లేవన్నారు. దీనిపై విచారించిన సూపర్‌వైజర్ రాజేశ్వరి గుడ్లు కుళ్ళిపోవడం వాస్తవమేనని ఈనెల 11న అంగన్వాడీ సెంటర్‌కు సరపరా చేసిన గుడ్లు పాడైనట్లుగా గమనించామన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు రూపంలో తెలియజేస్తామన్నారు. అనంతరం ఆమె అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న బాలింతలతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా వినియోగించాలని పౌష్టికాహార పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలన్నారు.

## వినాయకుని ఆలయానికి విరాళం



నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
మండల కేంద్రమైన నక్కపల్లి చేనేత కాలనీలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సిద్ది వినాయకుని ఆలయ నిర్మాణానికి ఆ కాలనీకి చెందిన బొడ్డు సరోజిని కుటుంబం 15000 విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. నిర్మాణానికి సహకరించేందుకు ముందుకొచ్చిన బొడ్డు సరోజినీ కుటుంబంతో పాటు బొడ్డు సత్యనారాయణ, చిన్న, శ్రీనుల కుటుంబాల ను కమిటీ సభ్యులు మామిడి వరహాలుబాబు, మహేష్, బద్రి, త్రిమూర్తులు, రాజబాబు, వెంకటరమణ, త్రిమూర్తులు అభినందించిన వారిలో ఉన్నారు.

## సకాలంలో ఇల్లు కట్టుకోండి...
### ఆలస్యం చేయొద్దు.. లబ్ధిదారులకు ఎండిఓ దెందుకూరి సూచన



నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా నిర్మిస్తున్న జగనన్న గృహ నిర్మాణాల నిర్మాణాలు సకాలంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గృహాలతో పాటు నక్కపల్లి కేంద్రంలో ఉన్న మూడు లేఔట్లను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణాల విషయమై చర్చించి బిల్లులు ఆలస్యం కావు మెటీరియల్ సకాలంలో అందజేస్తామని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా లేకుండా నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయనతోపాటు ఏఈ రాజు ఆర్డబ్ల్యుఎస్ జేఈ నాగభూషణం, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్నం భోజనం పరిశీలన



నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
మండలంలోని జానకయ్యపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు ఆ పాఠశాల పూర్వపు కమిటీ అధ్యక్షులు కురందాసు కృష్ణ శనివారం పరిశీలించారు. నిర్వాహకులు సక్రమంగా వండి విద్యార్థులకు పెట్టడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు గ్రామానికి చెందిన కురందాసు రాజబాబులు ఉన్నారు.

## గంటా శ్రీనివాసరావును విమర్శించే స్థాయి వీసంకు లేదు : టిడిపి నేత కొప్పిశెట్టి




నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
రాష్ట్రంలోని ఏ చోట నిలబడిన గెలిచే సత్తా ఉన్న నాయకుడు నేటికీ ఓటమనేది తెలియని నాయకుడు గంటా శ్రీనివాసరావు అని, అటువంటి నాయకుడిని విమర్శించే స్థాయి మీది కాదని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన స్థానికలు విలేకరులతో మాట్లాడుతూ వైకాపా పని అయిపోయిందని గంటా శ్రీనివాసరావు మాట్లాడాలని చెబుతున్నారని మేధావులు, పట్టభద్రులు ఈ ఎన్నికల్లో ఎటువంటి తీర్పు ఇచ్చారో తెలుసుకున్నైన మాట్లాడితే మంచిదని అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలోనే కాదు ఎక్కడైనా గంట శ్రీనివాసరావు పోటీ చేసే సత్తా ఉన్న నాయకుడని, తన చరిత్రదని ఇప్పటికే ఒకసారి ఎంపీగా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తని, రాజకీయాల్లో అడుగుపెట్టిన దగ్గర్నుంచి ఓటమి తెలియని వ్యక్తిని వెంకటేష్ అన్నారు. అటువంటి గంట శ్రీనివాసరావును విమర్శించే హక్కు లేదని, అది మీ స్థాయి కాదని ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు.

## భీమిలి టిడిపి కార్యాలయంలో విజయోత్సవం



భీమునిపట్నం, మార్చి 18, ప్రభాతవార్త
స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్సీ విజయోత్సవం ఘనంగా నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డి.ఏ.ఎన్.రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, 4వ వార్డు అధ్యక్షులు పాసి నర్సింగ రావు, బడి గంట నీలకంఠం, పిట్టా సురేష్, మాజీ జడ్పీటీసీ ప్రెసిడెంట్ దామోదరరావు ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, బాణాసంచా కాల్పులు జరిపారు. చిన్న బజార్ జంక్షన్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. భీమిలి పార్టీ కార్యాలయంలో కోరాడ రాజబాబు కేక్ కట్ చేసి విజయోత్సవసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రాష్ట్రంలో మార్పును చూపుసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో టిడిపి మెజార్టీ సాధించిందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేసి శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు. గంట నూకరాజు మాట్లాడుతూ రాజబాబు నాయకత్వంలో భీమిలిలో టిడిపి సమైక్యంగా పని చేసింది అన్నారు. డి.ఏ.ఎన్.రాజు, కురిమిన లీలావతి, చిలక నర్సింగ రావు, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కనకల అప్పలనాయుడు, పోలిరాజు, చోడిపల్లి సాయి, పిట్టా వెంకట్రావు, మద్దిల దేవుళ్ళు, కె.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్మాక వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు




నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
ఉప్మాక వెంకన్న కళ్యాణ్ ఉత్సవాల్లో భాగంగా రెండో శనివారం ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
### నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్



నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
నర్సీపట్నం డివిజన్ పరిధిలో కొత్త అమావాస్య పండుగ సందర్భంగా నిబంధనలను అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పని నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం నక్కపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ఇటీవల జరిగిన ఉప్మాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా బాధ్యతగా వ్యవహరించడం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేటట్లు కృషి చేసిన ఎస్సై శిరీషతోపాటు సిబ్బందిని అభినందించారు. సర్కిల్ సిబ్బందితోపాటు సర్కిల్ సిబ్బంది కూడా సిఐ అప్పలరాజు, వి.నారాయణరావులు ఆధ్వర్యంలో బాధ్యత వ్యవహరించడంతోపాటు కీలకమైన ఒక హత్య కేసు విషయంలో మిగతా సిబ్బందితోపాటు వీరు కూడా చాకచక్యంగా వ్యవహరించి ఛేదించారని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో జరిగే పండుగలలో అసాంఘిక కార్యకలాపాలు, కోడి పందాలు, అసభ్యకరమైన డాన్సులు ప్రదర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. నక్కపల్లి, పాయకరావుపేట సర్కిల్ పరిధిలో ప్రత్యేక సిబ్బందిని పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా వాహనాలు తనిఖీ, మద్యం తాగి వాహనం నడిపితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టులు ఉంటాయని అన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో సమావేశం



యలమంచిలి, మార్చి 18 ప్రభాతవార్త
యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మెయిన్ రోడ్డుపై కాలువ పూడికతీత పనులను పరిశీలించిన అనంతరం ఆ వైపు ఉన్న షాపు యజమానులతో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామాకుమారి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి షాపు యజమానులకు విధివిధానాలను వివరించారు. ప్రధానంగా కాలువ పైన పూర్తిగా పలకలు వేయరాదని ఒకవేళ కాలువపై పలకలు వేసుకుంటే మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మూడు అడుగుల దూరంలో లేదా నాలుగు అడుగుల దూరంలో మ్యాన్ హోల్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతి షాప్ ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రధానంగా ఈ మధ్యకాలంలో యలమంచిలి పరిసర ప్రాంతాల్లో ఎక్కడో చంపివేసి ఇక్కడ పడి వేస్తున్నారని వారిని పట్టుకోవడంలో ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పోలీసులు వారికి సహకరించాలని షాప్ యజమానులకు కోరారు. ప్రతి షాప్ ముందు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రతి రెండు షాపుల ముందు డస్ట్ బిన్లను స్వయంగా ఏర్పాటు చేసుకోవాలని ఎక్కడపడితే అక్కడ చెత్తను కాలవలో వేయరాదని సూచించారు. కాలవలోని పూడికతీత ప్రస్తుతానికి 300 ట్రాక్టర్లు తరలించామని ఇంకా 200 ట్రాక్టర్లు ఉంటుందని అన్నారు. షాపు యజమానులు మున్సిపల్ అధికారులకు సహకరించాలని మునిసిపాలిటీ పరిధిలో తగినంత మాన్ పవర్ లేకపోవడంతో ప్రతిరోజు కాలువలు తీయడానికి వీలు ఉండదని వారంలో రెండుసార్లు మాత్రమే కాలువలో పూడిక తీయడానికి వీలు ఉంటుందని ఇకనుంచి షాపు యజమానులు తప్పనిసరిగా మ్యాన్ హోల్స్ ఉన్న ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కృష్ణవేణి వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## యలమంచిలి నుండి ఇద్దరు హాకీ క్రీడాకారుల ఎంపిక



యలమంచిలి, మార్చి 18 ప్రభాతవార్త
యలమంచిలి హాకీ ఇండియా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా గ్రాస్ రూట్ లెవెల్‌లో హాకీని ప్రోత్సహించడంలో భాగంగా మార్చి 19 నుండి 26 వరకు చెన్నై రాష్ట్రం రామ్నాధ్‌పురం సౌత్ జోన్ మెన్, మహిళల విభాగాలకు టోర్నమెంట్‌ను హాకీ ఇండియా నిర్వహించడం జరుగుతుందని పురుషుల మహిళల విభాగాలకు, అనకాపల్లి జిల్లా నుండి పురుషుల జట్టుకు కొటారు తేజ అప్పికొండ వెంకటేష్‌లు ఇద్దరు (యలమంచిలి నుండి) మహిళా జట్టుకు ఝాన్సీ (దేవరాపల్లి) ఎంపిక అయ్యారని హాకీ అనకాపల్లి జిల్లా అసోసియేషన్ కో ఆర్డినేటర్ కొటారు నరేష్ తెలిపారు. మొదటి సారి సౌత్ జోన్ పోటీలకు పాల్గొంటున్న క్రీడాకారులకు స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, ఎంపీపీ గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లులు బెజవాడ నాగేశ్వరావు అరెపు గుప్తా శుభాకాంక్షలు తెలిపారు.



## మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న
## ఏపీ ప్రెస్ అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్

పాడేరు మార్చి18,ప్రభాతవార్త
గిరిజన ఆరాధ్య దైవం మోదకొండమ్మ అమ్మవారిని రాష్ట్ర ప్రెస్ అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ శని వారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసా దాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్‌బాబు, డివిజనల్ పిఆర్ఓ పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.3 పునరుద్దరణ చట్టబద్ధతకై పోరాటం చెయ్యాలని ఎంఎల్‌సి వేపాడకు విజ్ఞప్తి
### టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండు రంగస్వామి



పాడేరు, మార్చి18, ప్రభాతవార్త
ఉత్తరంధ్ర పట్టభద్రుల శాసనమండలి వేపాడ చిరం జీవి రావు గెలుపుకు కృషి చేసిన వారందరికీ తెలుగు దేశం పార్టీ రుణపడి ఉంటుందని టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండు రంగస్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వున్నా నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగ అవకాశాలకై జీవో.3 పునరుద్దరణ చట్టబద్ధతకై అలాగే బోయ వాల్మీకిలను బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని డిమాండ్ చేస్తూ ఐక్య ఉద్యమాలు ఎంతో అవసరం అని పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థి గెలవడం వైసిపి ప్రభుత్వానికి ఒక చెంప దెబ్బ అని ఇప్పటికైనా అధికార వైసిపి ఆలోచించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు డిఎస్సీ పోస్టులు గాని ఇతర శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చెయ్యలేదని జీవో.3పై కనీసం రివ్యూ పిటిషన్ వెయ్య లేదని వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే షెడ్యూల్ ప్రాంతంలో 100% శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే ఇచ్చే విధంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి కోరాలని డిమాండ్ చేశారు. జీవో.3పై రివ్యూ పిటిషన్ వెయ్యించడంలో ఏజెన్సీలో వున్నా వైసిపి నాయకులు పూర్తిగా విఫలం అయ్యారని వైసిపి నాయకులు ఆదివాసీ ప్రజల పరిరక్షణ వుంటారా అధికార వైసిపి పక్షణ ఉంటారా ప్రజలకు సమాధానం చెప్పాలని లేదా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల తీర్పు ఏ రకంగా ఉందో 2024లో ప్రజల తీర్పు ఇలానే ఉంటుందని అన్నారు. గిరిజన ప్రాంత సమస్యలపై ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ద్వారా ప్రభుత్వానికి నిలదీసే కార్యక్రమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు కిముదు మహేశ్వరీ, అరకు నియోజకవర్గం తెలుగు యువత నాయకులు కర్జ అచ్చిబాబు, రమేష్, కామరాజు, రోహిణి పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థులు పరిశోధనపై దృష్టి పెట్టాలి

భీమునిపట్నం, మార్చి 18, ప్రభాతవార్త



ఫార్మసీ విద్యార్థులు పరిశోధనపై దృష్టి పెట్టాలని భీమిలి మండలం చిప్పాడ దివిస్ కంపెనీ జీ.ఎమ్. వై. కోటేశ్వరరావు చెప్పారు. శనివారం అవంతి ఫార్మా కళాశాలలో అపోథెకే 2కె 23 జాతీయ సెమినార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఫార్మారంగంకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. మనిషి ఆనందంగా జీవించే అనేక మందులు అవసరం ఇంకా ఉందన్నారు. ఫార్మసీ విద్యార్థులు ఉద్యోగాల కోసం చూడకుండా పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు క్యాన్సర్ మందులు కనుకొనే ముందుండాలని, ఫార్మసీ విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. ఏ.యూ.ఫార్మసీ ప్రొఫెసర్ కె.ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనకు ప్రభుత్వ పరంగా సౌకర్యాలు కల్పించారని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యదర్శి ప్రియాంక మాట్లాడుతూ అవంతి ఫార్మసీ విద్యాసంస్థ విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకొని వెళ్లడంలో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకటపతి రాజు, డైరెక్టర్ చంద్రశేఖర్, రఘు ఫార్మసీ కళా శాల ప్రిన్సిపాల్ జగదీష్ పండా, అవంతి విద్యాసంస్థల ఎండి శ్రావణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నందిస్, ఏ.ఓ. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది.

## తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి18,ప్రభాతవార్త
అంగన్వాడీ కేంద్రాలలో ఉంటున్న బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అంగన్వాడీ సిడిపిఒలను, సూపర్‌వైజర్లను ఆదేశించారు. వారు బరువు పెరగక పోవటానికి కారణాలను విశ్లేషించి తదనుగుణంగా పోషకాహారాన్ని అందించాలని, అవసరమైతే డాక్టర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. అటువంటి వారిని కొన్ని దినాలు ఆసుపత్రిలో ఉన్న పౌష్టికాహార పునరావాస కేంద్రంలో ఉంచి పౌష్టికాహారం అందించాలన్నారు. సూపర్‌వైజర్లు ప్రతి వారంలో కనీసం ఐదు రోజులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ఆయా గ్రామాలలో కొంత సమయం వారితో గడపాలని, వారికి అవసరమైన సూచనలు అందించాలని, చిన్నారులకు తల్లిపాలు పట్టే విధానం, పొజిషన్ వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఆయా అంగన్వాడీ కేంద్రాలలో స్టాక్ వెరిఫై చేయాలని, ప్రతి రోజు వంట వండుతున్నదీ లేనిదీ పరిశీలించాలని ఆదేశించారు. సూపర్‌వైజర్లు గ్రామాలను సందర్శించే తేదీలు ముందుగానే షెడ్యూల్ వేసుకుని, దాని ప్రకారం పర్యటించాలని, అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలపై ఆరా తీయాలని సూచించారు. కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో కొన్ని రోజులు వంట చేయటం లేదని దృష్టికి వచ్చినందున, కేంద్రాలకు ఎంతమంది వస్తున్నారు, ఎంతమందికి వంట చేస్తున్నారు అనేది పరిశీలించాలన్నారు. అంగన్వాడీలకు రాలేని బాలింతలు, గర్భిణులకు టేక్ హోమ్ రేషన్ అందించాలన్నారు. గత సమావేశంలో అంగన్వాడీ కేంద్రాల సందర్శన ఫోటోలను తీయాలన్న ఆదేశాల అమలును కలక్టర్ పరిశీలించారు. ఆయా కేంద్రాల సూపర్‌వైజర్లు తీసుకున్న ఫోటోలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ, తక్కువ బరువున్న పిల్లల బరువులను ఒక రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ఒక నెల రోజులు వ్యక్తిగతంగా పర్యవేక్షించి నెల తరువాత బరువును పరిశీలిస్తే ఖచ్చితంగా పెరుగుతుందని, ఐతే పర్యవేక్షణ చేస్తూ, పౌష్టికాహారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణా కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మి, పాడేరు డివిజన్ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ విజయం విద్యావంతుల వైపే : మండల అధ్యక్షులు



హుకుంపేట, మార్చి 18 ప్రభాతవార్త
మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన విద్యార్థి వేపాడ చిరంజీవిరావు గెలుపు సందర్భంగా శనివారం మండల అధ్యక్షుడు కొర్ర తులసిరావు ప్రధాన కార్యదర్శి సిరగం సూర్యకాంతం ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా తులసీ రావ్ మాట్లాడుతూ విద్యావంతులకు ప్రభుత్వానికి జరిగిన పోరాటంలో అంతిమ విజయం విద్యావంతల వైపే నిలిచిందని వేపాడ చిరంజీవిరావుని పట్ట భద్రులందరూ ఆదరించి మెజారిటీతో గెలిపించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నేటి యువతకు నిరుద్యోగులకు ప్రజలకు మేలు జరగాలంటే భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పరిపాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. పట్టభద్రులు అందించిన ఈ విజయం వైసిపి ప్రభుత్వానికి చెంప పెట్టని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో శూన్యమని అందుకే ప్రజల గొంతు వేపాడ చిరంజీవి రావు అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యల నుండి పోరాడే నాయకుడు చిరంజీవి రావు అవుతారని అందుకే పట్టభద్రులు పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రుల ఎన్నికల విజయం ఒక సెమీఫైనల్ మాత్రమేనని రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో చరిత్ర సృష్టించి చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఎంతో ఓపికతో నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిట్టి లక్ష్మణుడు రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సహకార సుబ్బారావు అరకు పార్లమెంటరీ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణరాజు, నాయకులు తిరుపతిరావు సాగర సత్యవతి తామర్ల సత్యనారాయణ గూడెం సర్పంచ్ గాన ప్రకాష్ కామేష్ వెంకట్ నాగు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ ఐడితో ఆధార్ కార్డు అనుసంధానం చివరి తేదీ మార్చి 31



నర్సీపట్నం మార్చి 18 ప్రభాతవార్త
ఆధార్ కార్డుతో ఓటర్ ఐడి అనుసంధానం చేసుకోవడానికి మార్చి 31వ తారీకు చివరి తేదీ అని నర్సీపట్నం ఎఫ్ఎసి తహశీల్దార్ అన్నాజీరావు తెలిపారు. ఓటర్ల అవగాహన కోసం సచివాలయాల పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆధార్ కార్డు ఓటర్ ఐడి అనుసంధానం వల్ల దొంగ ఓట్లకు ఆస్కారం ఉండదని, పారదర్శకంగా ఓట్లు వేసుకోవచ్చునని అన్నారు.

## 22న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవాలు
### సంస్కృతి చారిటబుల్ సేవా సంఘం అధ్యక్షులు గవిరెడ్డి వెంకటరమణ



నర్సీపట్నం మార్చి 18 ప్రభాతవార్త
నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం బిసి కాలనీలోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వద్ద సంస్కృతి చారిటబుల్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ నెల 22వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని సేవా సంఘం అధ్యక్షులు గవిరెడ్డి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కళ్యాణం రాట వేసి ముత్తైదువులకు వాయినాలు అందజేశారు. అనంతరం కళ్యాణానికి సంబంధించిన పోస్టర్లను కరపత్రాలను సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ సంస్కృతి చారిటబుల్ సేవా సంఘం ఏర్పాటై ఈ ఉగాదితో ఏడాది పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ కళ్యాణోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు ఈ నెల 20వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేదపాఠశాల విజయనగరం శాఖ ప్రిన్సిపాల్ కెవిఎన్ కృష్ణప్రసాద్ పాటు పలువులు పండితులతో ఈ కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని స్వామివారి అనుగ్రహం, తీర్థ ప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయాలని కోరారు. తమ ట్రస్ట్ ద్వారా ఇటువంటి కార్యక్రమం చేయడం భగవంతుడి కృపగా భావిస్తున్నామని, భవిష్యత్తులో తమ ట్రస్ట్ ద్వారా మరెన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. మా సేవా సంఘంను ప్రోత్సహిస్తున్న వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.


## నూకాలమ్మ పండుగ ఏర్పాట్ల పరిశీలన



నర్సీపట్నం మార్చి 18 ప్రభాతవార్త
నర్సీపట్నం అబీద్ సెంటర్లోని నూకాలమ్మ తల్లి పండగ సందర్భంగా గుడి దగ్గర జరుగుతున్న ఏర్పాట్లను శనివారం నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి నూకాంబిక గుడి చైర్మన్ ధనిమిరెడ్డి నాగు పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ ధనిమిరెడ్డి ప్రసాద్, నాయకులు కర్రి గోవిందు ఈఒ పాల్గొన్నారు. నూకాంబిక అమ్మవారి పండుగ మహోత్సవాల్లో భద్రతా ఏర్పాట్లను శనివారం రూరల్ సిఐ రమణయ్య, టౌన్ ఎస్సై గోవిందరావు పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఎమ్మెల్సీ గెలుపుతో మాడుగుల్లో దేశం సంబరాలు

మాడుగుల మార్చి 18 ప్రభాతవార్త
ఈనెల 13న జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందడం పట్ల ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. దేశం పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందిన చిరంజీవి గెలుపు రేపటి ఎన్నికల విజయానికి నాంది అని కొనియాడారు. వైసిపి అరాచక పాలనకు ఉత్తరాంధ్ర పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారంటూ ఆ పార్టీ నాయకులు పుప్పాల అప్పలరాజు, ఉండూరు దేవుడు తదితరులు విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఒక్కరే ప్రజలకు సురక్షిత న్యాయమైన పాలన అందించగలరని అన్నారు. ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ గెలుపు రేపటి ప్రభుత్వ ఏర్పాటుకు నాంది వాచకం అని అన్నారు. ఇక బెదిరింపులు ఎన్నాళ్లు సాగవని అన్నారు. కాబట్టి తెలుగుదేశం కార్యకర్తలు ఈ ఎన్నికల విజయాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ట పరిచి రానున్న సాధారణ ఎన్నికల్లో పార్టీ అఖండ విజయానికి సైనికులవలె పని చేయాలని కోరారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ ఆవరణలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అపార్టీ నాయకులు ఎన్.సన్యాసిరావు, బి.రమణ, ఈ సర్వరావు, ఎం ఈశ్వరరావు, ఒంద్రు కృష్ణ, పి.సంతోష్ మండల గల పలువు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## చిరంజీవి గెలుపుపై విజయోత్సవ ర్యాలీ



కురుపాం, మార్చి 18 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో డాక్టర్ వేపాడ చిరంజీవిరావు విజయంతో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. శనివారం కురుపాం టీడీపీ టిక్కెట్ ఆశిస్తున్నా ఆశావహులు కురుపాంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ దత్తి లక్ష్మణరావు , ద్వారపురెడ్డి సత్యన్నారాయణ ఆదేశాల మేరకు ఈరోజు కురుపాం మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. కురుపాం దూళికేశ్వర ఆలయం నుంచి కురుపాం బస్టాండు నుండి పార్టీ కార్యాలయం వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశవాహులు అయినటువంటి బిడ్డిక పద్మావతి, బిడ్డిక తమ్మయ్య, పువ్వల లావణ్య, భూపతిదొర, విజయ్ మాస్టారు, తాడంగి రామారావు, మాజీ ఎంపీపీ రమణమూర్తి, యువ నాయకులు చందక రామక్రిష్ణ, టి.యన్.యస్.యఫ్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు సువ్వనా గోవిందా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమ సీనియర్ నాయకులు మాజీ ఎం.పి.టి.సి బిడ్డిక కడాయి లేవిడి మాజీ సర్పంచ్ కద్రక లక్ష్మణరావు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## రాజీమార్గంతోనే కేసులు పరిష్కారం

### కోర్టు జడ్జి సబ్బవరపు వాణి



శృంగవరపుకోట, మార్చి 18 ప్రభాతవార్త : రాజీమార్గంతోనే కేసులు పరిష్కారం జరుగుతుందని మండల న్యాయసేవా కమిటీ చైర్మన్, ఎస్.కోట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. శనివారం ఎస్.కోట కోర్టులో కుటుంబ తగాదాలు మరియు వినియోగదారుల పరిరక్షణ చట్టం పరిధిలో ఉన్న కేసుల రాజీ పరిష్కారం నిమిత్తం ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కోర్టు జడ్జి సబ్బవరపు వాణి మనోవర్తి కేసులకు సంబంధించి కక్షిదారులను పిలిపించి వారికి రాజీ పరిష్కారం నిమిత్తం అవగాహన కల్పించారు.కుటుంబ తగాదాలకు సంబంధించి రాజీ పరిష్కారం చేసుకోవడం ద్వారా కేవలం డబ్బులునే కాకుండా కాలాన్ని కూడా ఆదా చేసుకోవచ్చని మిగతా జీవితాన్ని సుఖంగా జీవించడానికి అవకాశం ఏర్పడుతుందని వీలైనంత త్వరగా రాజీ పరిష్కారం కోసం కక్షిదారులు ఆలోచించుకోవాలని జడ్జి సబ్బవరపు వాణి సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాసంఘం అధ్యక్షులు అల్లు సత్యాజీ,ఏపీపీ కేశవరావు, న్యాయవాదులు ఈశ్వరరావు,సూరిదేముడు, శర్మ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగరంగ వైభవంగా శ్రీరామనవమి ముహూర్తపురాట




సాలూరు, మార్చి 18 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న మెంటాడవీధి శ్రీ శ్రీ శ్రీ కోదండరామ మందిరం వద్ద శనివారం ఉదయం నర్సింగరావు, లీలమ్మ దంపతుల చేతుల మీదుగా శ్రీరామనవమి ముహూర్తపురాట శాస్త్రోక్తంగా వేదమంత్రాల వాయిద్యాలతో వేయడం జరిగింది. ఈనెల 22వ తేదీన ఇక్కడ రంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తారు. అంతేకాకుండా శ్రీరామనవమి రోజు ఎంతో వేడుకగా సీతారాముల కళ్యాణం జరిపిపేందుకు అన్ని ఏర్పాట్లు మెంటాడవీధీ రామమందిరం వద్ద వీధి పెద్దలు ,యువకులు ఏర్పాటు చేస్తున్నారు. శ్రీరామనవమి ఉత్సవాలు ఎన్నో ఏళ్లుగా కన్నుల పండువుగా నిర్వహిస్తూ లోకకళ్యాణం కోసం సీతారాముల కళ్యాణం జరపడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి మెంటాడ వీధి పెద్దలు, శ్రీశ్రీశ్రీ కోదండరామ మందిరం అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## వైకాపా పరిపాలనలో ప్రజలు విసిగి చెందారు



రామభద్రపురం, మార్చి 18 ప్రభాతవార్త : ఎన్నికల్లో పట్టభద్రులందరూ తెలుగుదేశం వైపు మొగ్గుచూపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలతో చిరంజీవిరావు విజయోత్సవంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైకాపా నాలుగు సంవత్సరాలు పరిపాలనలో ప్రజలు విసిగి చెంది తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీబలపరిచిన అభ్యర్థిని ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజార్టీతోగెలిపించడం కార్యకర్తలు, మేధావులు, పట్టభద్రులు, నిరుద్యోగులు, ఏకమై వైకాపా పార్టీ మీద ఉన్న కసితో అలాగేజగన్మోహన్ రెడ్డి పరిపాలనలో యువతకు చాలా అన్యాయం జరిగిందని అందుకే పట్టభద్రులు మండిపోయి తెలుగుదేశం పార్టీకే పట్టం కట్టడం ఇది ఒక ఉదాహరణ అని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా బాగా బలపడిందని అన్నారు. ఈ విజయోత్సవాన్ని చూసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయభాస్కర్ ప్రధాన కార్యదర్శి చిన్నమ్మ మాస్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బి సీతారాం, డీలర్ రామారావు, రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, పూడి రామనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వైకుంఠ నారాయణునికి పంచామృత అభిషేకాలు



విజయనగరం, మార్చి 18 ప్రభాతవార్త : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణ ప్రాంగణంలో వైకుంఠ నారాయణునికి పంచామృత అభిషేకాలు చేశారు. శనివారం ఉదయం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణ స్వామికి అభిషేకాలు అర్చన ప్రత్యేక పూజలు చేశారు. ఎన్‌సిఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు సాగుతో భూసారాన్ని పెంచుకోవాలి



వేపాడ, మార్చి 18 ప్రభాతవార్త: రైతులు నవధాన్యాల పంటలను సాగు చేసి భూసారాన్ని పెంచుకోవాలని మండల యాంకర్ రామలక్ష్మి కోరారు. వేపాడ మండలం బానాది గ్రామంలో శనివారం రైతులకు నవధాన్యాలు సాగుపై అవగాహన కల్పించారు. రైతులందరూ వారి వద్ద ఉన్న మినుము, పెసలు ,ఉలవలు నువ్వులు, కందులు, చిరుధాన్య విత్తనాలను, జీలుగ, జనుము వంటి పంటలు వరికి ముందు తొలకరిలో ఎకరాకు పది నుండి 12 కేజీలు విత్తనాలు వేసుకోవాలని సూచించారు. చిరుధాన్యపు పంటల సాగువలన భూమిలో ఉండే పోషకాలు పెంచడంతోపాటు పంటకు అవసరమయ్యే పోషకాలను ముందుగా సిద్ధం చేసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్‌పిలు అప్పలనాయుడు ,చిట్టిబాబు ,రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బోరు బావి ఏర్పాటు



మక్కువ, మార్చి 18 ప్రభాతవార్త : ఎటర్నల్ లైట్ ట్రస్ట్ అధ్వర్యంలో శంబర గ్రామంలో ఎరగడవలస వెళ్ళే దారిలో కమ్యూనిటీ బోర్‌వెల్ వేయడం జరిగింది. బోర్‌వెల్‌ను ఎటర్నల్ లైట్ ట్రస్ట్ సంస్థ అధ్యక్షుడు వెన్న విజయ్‌కుమార్ గ్రామ సర్పంచ్ వెదుళ్ళ సింహాచలమమ్మ చేతులు మీదుగా బోర్‌వెల్‌ను ప్రారంభించడం జరిగింది. తాగు నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో బోర్లువేయడం సంస్థ ఉద్దేశ్యమని సంస్థ అద్యకుడు విజయ్ కుమార్ సంస్థ ప్రతినిదులు సుమన్, శశి బూషన్ తెలియజేశారు. ఇంకా ఏ గ్రామానికి అయినా తాగునీటి సమస్య వుంటే తన దృష్టికి తీసుకు రావాలని తెలియజేసారు.

## ఆస్తి పన్నుబకాయిదారులకు వడ్డీ మినహాయింపు

### – కమీషనర్ శ్రీరాములునాయుడు



విజయనగరం కార్పొరేషన్, మార్చి 18 ప్రభాతవార్త : ఆస్తి, ఖాళీస్థలాల పన్నుబకాయిలకు సంబంధించి ప్రభుత్వం వడ్డీమాఫీ చేసినందున పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్తి,ఖాళీలస్థలాల పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలను ఒకేసారి ఏకమొత్తంలో చెల్లిస్తే వడ్డీ మినహాయింపును ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ నెలాఖరులోగా చెల్లించినట్లయితే వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని చెప్పారు. నగరంలో 67,480 అస్సెస్‌మెంట్లు ఉన్నాయని వీటిద్వారా 15.67 కోట్ల రూపాయల పాతబకాయిలు ఉండగా, వీటిపై 20.27 కోట్ల రూపాయలు వడ్డీగా ఉందన్నారు. ఆస్తిపన్ను బకాయిదారులు ఈ మొత్తం బకాయిలను చెల్లించినట్లయితే 20.27 కోట్ల రూపాయల వడ్డీమాఫీ జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నగరంలో ఆస్తిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులను వసూలు చేసేందుకు 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పది సచివాలయాలకు ఒక బృందం చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ఖాళీస్థలాల పన్నుబకాయిలు 2.05 కోట్ల రూపాయలు ఉండగా, మరోకోటి రూపాయలు వడ్డీ ఉందన్నారు. పూర్తిస్థాయిలో పన్ను బకాయిలు చెల్లిస్తే కోటిరూపాయల వడ్డీ రాయితీని పొందవచ్చని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం లోపాన్ని అధిగమించాలి : కలెక్టర్




పార్వతీపురం, మార్చి 18 ప్రభాతవార్త : జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు శతశాతం పౌష్టికాహారం అందించి రక్తహీనత లోపాన్ని అధిగమించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి మహిళా, శిశు సంక్షేమ అధికారులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం అమలు, బాల్య వివాహాల నిర్మూలనకు చేపడుతున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం ప్రాంతంలో పేద మహిళలు ప్రసవం సమయంలో రక్తహీనత, హిమోగ్లోబిన్ శాతం లోపం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న సందర్భాలు ఉన్నాయని, మానవతా దృక్పథంతో విధిగా పౌష్టికాహారం సక్రమంగా శత శాతం చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందేవిధంగా పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం రక్త హీనత నివారణకు, బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించి ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్న లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలని సూచించారు. వై యస్ ఆర్ సంపూర్ణ పోషణ క్షేత్ర స్థాయిలో కొంత మందికి అందడం లేదని ఆరోపణలు వస్తున్నాయని, కారణాలను విచారించి అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేవిధంగా చూడాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కేతిరెడ్డి విజయ గౌరిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, పనితీరుపై స్థానికుల వద్ద ఆరా తీయాలని సూచించారు. పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించి ప్రగతి స్పష్టంగా కనిపించాలన్నారు. గ్రామ సచివాలయంలో రక్త హీనత లోపం ఉన్న వారి జాబితా గోడపై ప్రదర్శించాలని లేని పక్షంలో సంబంధిత ఎమ్‌పిడిఓ, సిడిపిఓ, సూపర్ వైజర్లు బాధ్యత వహించాలని హెచ్చంచారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే స్పందించాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లల వివాహాలు కుల ఆనవాయితీ అనే కారణాలను చూపి ఉదాసీనత ప్రదర్శిస్తే సంబంధిత గ్రామ సచివాలయం మహిళా పోలీస్, చైల్డ్ లైన్ , మహిళా శిశు సంక్షేమ అధికారులుపై చర్యలుతప్పవన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు మండల స్థాయి కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు.

## హెల్మెట్ వాడకంపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన



విజయనగరం క్రైం, మార్చి 18 ప్రభాతవార్త : వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతను వివరించేందుకు ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. శనివారం స్థానిక ఎత్తు బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ద్విచక్ర తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. హెల్మెట్ వినియోగం వలన ప్రమాదాలకు గురైన చిన్నపాటి గాయాలతో బయట పడవచ్చునన్నారు. వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురైనపుడు తలకు తీవ్ర గాయాలై, మృతి చెందుతున్నారన్నారు. ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రజలు, వాహనదారులను చైతన్యపరిచేందుకు, అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో ఎత్తు బ్రిడ్జి వద్ద సిగ్నల్స్ పడి, ఆగివున్న వాహనదారులకు హెల్మెట్ ధారణ గురించి డిఎస్పీ ఎల్.మోహనరావు, ట్రాఫిక్ ఎస్ఐ లు లోవరాజు, దామోదర్, ఎఎస్సైలు ఆదిత్య, నూకరాజు ఇతర ట్రాఫిక్ సిబ్బంది అవగాహన కల్పించారు.

## రహదారి నిబంధనలు పాటించండి



గజపతినగరం మార్చి 18 ప్రభాత వార్త : ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను విధిగా పాటించాలని గజపతినగరం ఎస్సై సి.హెచ్. గంగరాజు అన్నారు . శనివారం ఆయన రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు మోటార్ వాహనాలు నడుపుతూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారి భద్రత అందరి బాధ్యత అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే వాహనదారులు ఎం.వి.యాక్ట్‌లో నిబంధనలపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 19 మార్చి 2023

## సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు

### – టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున



విజయనగరం, మార్చి 18 ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఒరవడే ఉండబోతోందని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున చెప్పారు. పార్టీ కార్యాలయమైన అశోక్‌బంగ్లాలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులను, మంత్రులను ప్రజలు విశ్వసించడం లేదని, వారిని మోసగాళ్లగా జనం భావిస్తున్నారని అన్నారు. ఈ కారణంగానే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఎమ్మెల్సీ ఫలితాలతో జగన్ పోవాలి–సైకిల్ రావాలి అన్న నినాదానికి ప్రజలు బలాన్ని చేకూర్చారన్నారు. రాయలసీమలో కూడా ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు. పిడిఎఫ్ తరపున పోటీ చేసిన కోరెడ్ల రమాప్రభ ప్రజాసేవలో కొనసాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వీలైతే తమతో కలిసి రమాప్రభ నడవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేవలం 40 రోజుల ముందే అభ్యర్థిని ప్రకటించిన ఉత్తరాంధ్ర ప్రజలు చిరంజీవిరావును గెలిపించడం హర్షణీయమన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తీర్పును ఇచ్చిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిజేసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో విజయనగరం నియోజకవర్గ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం దశలవారీ పోరాటం!

### – ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్ దామోదరరావు




విజయనగరం కార్పొరేషన్, మార్చి 18 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు చేస్తున్నామని ఏపిజెఎసి అమరావతి స్టేట్ సెక్రటరీ జనరల్ కలిశెట్టి దామోదరరావు అన్నారు. దశలవారీ జరుగుతున్న పోరాటంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర కార్మికులు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నల్లబ్యాడ్జీ నిరసనల కార్యక్రమాలను పరిశీలించేందుకు శనివారం విజయనగరం డిపోనకు దామోదరరావు, విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారుడు జి.డి ప్రసాద్, ఆర్టీసీ ఇయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదమజ్జి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పి.భానుమూర్తి, విజయనగరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.ఎస్.రాజు, రవికాంత్, జిల్లా నాయకులు పి.ఎస్.కుమారి, నాయుడు, కె.వి.రమణ, డిపో గౌరవాధ్యక్షుడు టి.ఎస్.ఎన్.రాజు, కార్యదర్శి చవక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈ విజయం కోసమే వేచి చూశాం : బేబినాయన



బొబ్బిలి, మార్చి 18 ప్రభాతవార్త : ఈ విజయం కోసమే వేచిచూశామని బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు అన్నారు. శనివారం స్థానిక దర్బారు మహాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిరావు గెలుపుతో పార్టీ వర్గాల్లో నూతనుత్తేజం వచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ విజయపథంలో నడవడానికి కార్యకర్తలే ప్రధాన సారథులని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీ కార్యకర్తలదేనని అభివర్ణించారు. తెంటు లక్ష్మంనాయుడు మాట్లాడుతూ పార్టీ విజయానికి సమిష్టి కృషే కారణమన్నారు. రాజులు మధ్య విబేధాలు ఉన్నట్లు కొన్ని పత్రికలు, అదిష్టాన పార్టీ మాపై దుష్ప్రాచారం చేస్తున్నాయన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే ఎవరనేదికాదు పార్టీ ఏది నిర్ణయిస్తే దానికి మేము సిద్దంగా ఉన్నామన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే ప్రతినిధి ఎవరనేది అధిష్టానం తెలియజేస్తుందని స్పష్టం చేశారు. ఇదే ఉత్సాహంతో వచ్చే ఎన్నికల్లో టీడపీ సత్తా ఏమిటో తెలియజేయాలన్నారు. ఈ విజయోత్సవంలో తెంటు లక్ష్మంనాయుడు, చింతల రామకృష్ణ, అల్లాడ భాస్కరరావు, గెంబలి శ్రీనివాస రావు, రాంబార్కి శరత్, రౌతు రామూర్తినాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌బికెలలో చిరు ధాన్యాలపై పీఎం వర్చువల్ సందేశం



గుర్ల, మార్చి 18 ప్రభాతవార్త : 2023 గ్లోబల్ లైవ్ కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన మంత్రి వర్చువల్ సందేశం శనివారం జరిగింది. ఈ సందేశంలో చిరు ధాన్యాలపై ప్రతీ ఒక్కరూ అవగాహనతో ఆరోగ్యంను కాపాడుకోవచ్చని అన్నారు. చిరు ధాన్యాలపై కలిగే ప్రయోజనాలు వివారించారు. ఈ సందేశం ప్రతీ రైతుభరోసా కేంద్రాలలో ఇంటర్నేషనల్ మీల్లెట్స్ 2023 గ్లోబల్ లైవ్ కాన్ఫరెన్, ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌కు మహిళా సంఘాలు, ఎఫ్‌పిజి సభ్యులు, హాజరయ్యారు. చోడవరం రైతు బరోసా కేంద్రంలో స్థానిక సర్పంచ్ సురేష్, ఏపిఎం పి.నారాయణ రావు, వై.భారతిదేవి, సీసీ పైడిరాజు,సచివాలయం సిబ్బంది పాల్గొని తిలకించారు.

## స్వామి ఇలా అయిందేమిటి!?

### ఎమ్మెల్సీ ఫలితమే ఎమ్మెల్యే భవితవ్యమా...?



విజయనగరం, మార్చి18 (ప్రభాత వార్త) : మిగిలిన వారి సంగతి ఎలా ఉన్నా మొన్న జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు రిహార్సల్స్.. తన భవిష్యత్తును తేల్చబోయే ఎన్నికలే సుమా.. అన్నంత సీరియస్‌గా అధికార పార్టీ బలపరచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడిన విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఫలితం చూసి ఒక్కసారిగా కుప్ప కూలిపోయినట్లు అయిపోయారట.. ఎక్కడ తేడా జరిగిందో తెలియని అయోమయంలో పడ్డారని సమాచారం..!

ఇప్పటికే తన భవిష్యత్తు విషయంలో ఆందోళనలో ఉన్న ఉప శాసనసభాపతి.. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి గోదాలోకి దిగారు... ఎన్నికలు ఏవైనా గాని ఒక ప్రణాళిక మేరకు పని చేయడం స్వామికి అలవాటు.. తాను స్వయంగా బరిలో ఉండే అసెంబ్లీ ఎన్నికలే గానీ.. తన అనుచరులు.. గతంలో సతీమణి.. సోదరుడు.. మొన్నటికి మొన్న కుమార్తెను రంగంలో ఉంచే మునిసిపల్ ఎన్నికలే అవనీ.. మొత్తంగా తాను రాజకీయ అరంగేట్రం చేసిన విజయనగరం అర్బన్ ఎన్నికల మొదలు ఏ ఎన్నికలైనా గాని తనకు తెలిసిన.. తానే కనిపెట్టిన అన్ని మార్గాల్లో పని చెయ్యడమే స్వామి పద్ధతి..!

మొన్నటి ఎన్నికలనే తీసుకుంటే జిల్లాలో ఇద్దరు మంత్రులు సహా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఎవరూ కూడా వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. అయితే ఇప్పటికే కాస్త బ్యాడ్ టాక్.. అధినేత దగ్గర కూడా నెగిటివ్ రిపోర్ట్ ఉందన్న ప్రచారం.. జనాల్లో నమ్మకం తగ్గిందని.. భయం పెరిగిందని విమర్శలు.. టికెట్ అనుమానమేనన్న ఆందోళన.. వచ్చినా గెలుపు కష్టమన్న ఫీడ్ బ్యాక్.. వీటన్నిటి మధ్య తానేమిటో ముందుగా తనకు.. అధినేతకు.. పార్టీలో వ్యతిరేకులకు.. జనానికి.. అందరినీ మించి ప్రత్యర్థి పక్షంలోని ప్రముఖులకు తెలియజేయాలని.. అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే తన సత్తా ఏమిటో నిరూపించుకోవాలనే తాపత్రయంతో మిగిలిన వారి సంగతెలా ఉన్నా కోలగట్ల మాత్రం హోరాహోరీ బరిలోకి దిగి పని చేశారు. పోటీలో ఉన్నది సీతంరాజు అన్నట్టు గాక తన భవిష్యత్తు ఉన్నట్టు కష్టపడి పని చేశారు. సొంత ఎన్నికల్లాగే ఓటున్న ప్రతి ఇంటి తలుపు తట్టారు. తనకు తెలిసిన పద్దతుల్లో పట్టభద్రుల వివరాలు సేకరించి తన మనుషుల చేత ఓటర్లుగా నమోదు చేయించారు. ప్రతి ఓటరును పలకరించారు.. సాధ్యమైన మేర హామీలు ఇచ్చారు. ఓటు సీతంరాజుకి కాదు తనకే అన్నారు.. ఆయనతో పాటు కుమార్తె నేతృత్వంలో బలగం మొత్తం సర్వశక్తులూ ఒడ్డి కష్టపడింది.. డిప్యూటీ మేయర్‌గా కుమార్తె సాధించిన కీర్తికి కూడా ఈ ఎన్నికలు కొలమానమని భావించారో ఏమో.. ఆమెని కూడా గట్టిగానే తిప్పారు..! ఫలితం..అందరూ చూసిందే..భంగపాటు.. పెరిగిన ఆందోళన.. 2024పై నీలినీడలు.. ఏం చేయాలో పాలుపోని పరిస్థితి.. కష్టే ఫలి... దీనికి వ్యతిరేకంగా నష్టే బలి.. చతికిలపడ్డ బాహుబలి..!

### క్యాంపెస్ ఇంటర్వ్యూల్లో
## 21 మంది అవంతి విద్యార్థులకు ఉద్యోగాలు



**గరివిడి, మార్చి 18 ప్రభాతవార్త :** డిల్లీకి చెందిన ఈ ఇన్‌ఫ్రాటిక్ సిస్టమ్స్ సంస్థ నిర్వహించిన క్యాంపెస్ ఇంటర్వ్యూల్లో స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 21 మంది పిఎస్ఈ, ఈసిఈ విభాగాల విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ-ఇన్‌ట్రాటిక్‌సిస్టమ్స్ సంస్థ హెచ్.ఆర్. గౌరవ్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో కళాశాలకు చెందిన 172 మంది విద్యార్థులు రాత ఇంటర్వ్యూలకు హాజరవ్వగా తమ ప్రతిభతో 21 మంది ఉద్యోగాలు పొందారు. ముంబాయి, ఢిల్లీ, పూణే, బెంగుళూరు నగరాల్లో సంస్థ బ్రాంచిల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. విద్యార్థులు సామర్థ్యం బట్టి మూడు లక్షల నుంచి నుంచి ఏడు లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందని ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థినీ ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన శిక్షణను కళాశాలలో ఇప్పిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, అవంతీ విద్యా సంస్థల ప్లేస్ మెంటు అదికారి టి.శ్రీనివాసరావు, కళాశాల ప్లేస్‌మెంటు అధికారి ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
### సిఐటియు డిమాండ్



**పాచిపెంట, మార్చి 18 ప్రభాతవార్త :** భోజనం నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలో కర్రివలస గ్రామంలో శనివారం ఆయన పాఠశాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా ఈనెల 20వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమానికి నిర్వాహకులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థకు స్వచ్ఛంద సంస్థలకు అప్పగించరాదని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు బర్ల రాములమ్మ వై.సరస్వతి పిలుపునిచ్చారు మాట్లాడుతూ దశాబ్దం కాలంగా ఇదే వృత్తిని నమ్ముకొని చాలీచాలని వేతనంతో పిల్లలకు భోజనాలు వండి పెడుతున్నామని సంబంధిత అధికారులు గుర్తించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేసి మాకు యూనిఫాం అందించి ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కృషి చేయాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలని ఉధృతం చేస్తామని తెలిపారు.

## సీతా రామ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



**వంగర, మార్చి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రం వంగరలో సీతా రామా ఫిల్లింగ్ స్టేషన్‌ను శనివారం విశాఖపట్నంకు చెందిన టీం దినేష్ ఆర్ గాడ్గిల్ ప్రారంభించగా, విశాఖకే చెందిన ఇఒ అంకిత రోహన్ శ్రీకాకుళానికి చెందిన ఎస్.ఒస్వరాజ్‌దాస్‌లు పెట్రోల్ బంకును ఒక్కక్కరూ, ఒక్కొక్క దానిని ప్రారంభించారు. అనంతరం ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన ప్రతీ ఒక్కరూ కార్లకు, బల్లుకు పెట్రోలు,డీజిల్‌ను వాహనాలకు వేస్తూ మాజీ జెడ్పిటీసీ సభ్యుడు బి.వాసుదేవ రావు నాయుడు మాజీ ఎ.ఎం.సి. చైర్మన్ పైల వెంకటరమణ తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ సురేష్ ముఖర్జీ, టీడీపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి, పలుగ్రామాలు ఎంపిటీసీలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు, వంగర, సంగాం, మద్దువలస, ఎం.సీతారాంపురం తదితర గ్రామాల నుండి పలువురు పాల్గొన్నారు. అనంతరం బంకు మేనేజ్‌మెంట్ మండలంలోగల ఎంపిపీ సురేష్ ముఖర్జీ, మాజీ ఎంపిపీ, జెడ్పిటీసీ బొత్స వాసు దేవరావు నాయుడు,మాజీ ఏఎంసి మాజీ చైర్మెన్ పైల వెంకటరమణ, తెలుగుదేశం అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాధులు, బల వెంకటనాయుడు తదితరులకు శాలువలతో సన్మానించారు.

## ఎమ్మెల్సీగా చిరంజీవిరావు గెలుపుతో వేడుకలు



**సంతకవిటి, మార్చి 18 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల అప్పల నాయుడు అభినందనలు తెలియజేసారు. అనంతరం ఆయన నివాస ప్రాంగణంలో కార్యకర్తలు నాయకులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గట్టి భాను, మండల తెలుగు యువత అధ్యక్షుడు వావిలపల్లి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీరాములు, జనరల్ సెక్రటరీ గురుగుబెల్లి రాజు, సీనియర్ నాయకులు తమ్మినేని సింహాచలం, మాస్టారు ఎన్ని రమణ, మన్నెల రమేష్, వెంపటాపు మురళీ, మీసాల సాయి ప్రతాప్, గెడ్డాపు జనార్థన్, కొరికాన జనార్థన్, కెల్ల శివ, వావిలపల్లి రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కరగాన రామారావు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## రేగిడి పంప్ హౌస్ పరిశీలన



**రేగిడి, మార్చి 18 ప్రభాతవార్త :** రానున్న వేసవిని దృష్టిలో వుంచుకుని నగరంలో ప్రజలకు ఎటువంటి నీటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజారోగ్య శాఖ, పర్యవేక్షక ఇంజనీర్ కె.రాజారావు తెలిపారు. శనివారం రాజాం నగర పంచాయతీలో రేగిడి పంప్‌హౌస్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఇస్తున్న నీటి శాతం తగ్గకుండా వుండేలా ఎక్కడికి అక్కడ నీటి నిల్వ, క్రాస్ బండ్లు అవసరాన్ని బట్టి గుర్తించి అందుకు తగ్గట్టుగానే పైప్‌లైన్, బోర్‌వెల్స్ మెయింటైన్ పనులకు మరియు మోటారు మరమ్మతులకు మెటీరియల్ కొనుగోలు, కార్యాచరణ ప్లాన్ రూపొందించినట్లు చెప్పారు. ఈయనతో పాటు విజయనగరం కార్యనిర్వాహక ఇంజనీర్ కె.దక్షిణామూర్తి, రాజాం మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, కె.రత్నాకర్, టెక్నికల్ ఆఫీసర్ కె.ఫణికుమార్ మరియు మున్సిపల్ వార్డు సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయాలి



**పార్వతీపురం రూరల్, మార్చి 18 ప్రభాతవార్త :** వెంకంపేట, చినబొండపల్లి గ్రామాలను శనివారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహన రావు ఆకస్మికంగా సందర్శించి పిల్లలకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేస్తున్నది,లేనిదీ గృహ సందర్శనలు చేసి టీకా కార్డులను పరిశీలించారు. పిల్లల వయసును బట్టి షెడ్యూల్ ప్రకారం ఇప్పటివరకు వేసిన టీకాల తేదీలను, తదుపరి వేయబోయే టీకా తేదీలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లల తల్లిదండ్రులకు టీకా ఆవశ్యకతను వివరిస్తూ తదుపరి టీకా తారీఖున గుర్తుంచుకోవాలని, అదేవిధంగా వైద్య సిబ్బంది తప్పనిసరిగా తల్లిదండ్రులకు ముందుగా తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా పిల్లలకు ఏవైనా ఆరోగ్య సమస్యలున్నాయా పిల్లల తల్లి దండ్రులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని అత్యవసర మందులు ఇంటి వద్దనే ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పిల్లల ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించి, వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని డిఐఒ జగన్మోహనరావు వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది కమలకుమారి, అరుణశ్రీ, పద్మావతి, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఔను..వాళ్ళిద్దరూ కష్టపడ్డారు
### ఎమ్మెల్సీ విజయానికి బాగస్వాములయ్యారు





**శృంగవరపుకోట, మార్చి 18 ప్రభాతవార్త :** జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు బలపరిచిన ఎమ్మెల్సీ గా వేపాడ చిరంజీవి భారీ మెజారిటీతో గెలుపునకు ఎస్.కోట నియోజక వర్గంలో టీడీపీపార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్,మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, అలాగే నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణల ఇరువురు అహర్నిశలు కృషి చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు.నియోజకవర్గంలో ఇటు కోళ్ల అటు గొంపక్రిష్ణల ఇద్దరూ వేపాడ చిరంజీవి గెలుపు కోసం అలుపెరుగని ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో వారిరువురు సుడిగాలి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో నిర్వహించిన ఇంటింట ప్రచారంలో ఇటు పట్టభద్రులును అటు ఉద్యోగులును కలిసి వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి అలాగే నిరుద్యోగం, ఉపాధి కరువు, అభివృద్ధి శూన్యం తదితర వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించి పలు అంశాలను వారికి వివరిస్తూ వేపాడ చిరంజీవి విజయానికి వారిరువురు సఫలీకృతులయ్యారు. ఇక హోరాహోరీ పర్యటనలతో కోళ్ల, గొంపక్రిష్ణలు ప్రచారాలు రేకెత్తించారు. వీరిరువురు ప్రచారాలతో పట్టభద్రులు, ఉద్యోగులు నుంచి మంచి స్పందన లభించినట్లు తెలుస్తోంది. మరి అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా ఇటు కోళ్ల అటు గొంపక్రిష్ణల ప్రచారాలు నియోజకవర్గంలో ఒక తుఫాన్‌లాగా సాగాయి. ఇక వీరిరువురు నిర్వహించిన హోరాహోరీ ప్రచారాలతో ఒకదశలో అటు వైసీపీ నేతలకు ముచ్చెమటలు పట్టాయనడంలో ఎటువంటి సందేహం లేదు. మొత్తం మీద ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవి భారీ మెజారిటీతో గెలుపు కోసం ఎస్.కోట నియోజకవర్గంలో నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్,మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, నియోజకవర్గ టీడీపీ పార్టీ యువనేత గొంపక్రిష్ణల ఇరువురు తీవ్ర స్థాయిలో కష్టపడ్డారు. విజయానికి బాగస్వాములయ్యారని నిరూపించుకున్నారు. అయితే కోళ్ల, గొంప క్రిష్ణలు ఇద్దరూ వేరువేరుగా ప్రచారాలు చేపట్టినా చివరకు టీడీపీ పార్టీ విజయం కోసమే కదా మరి.

## మహాదాతకు.. మహాభిషేకం



**గరుగుబిల్లి, మార్చి 18 ప్రభాతవార్త :** తోటపల్లిలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం పునర్ నిర్మాణం కోసం విరాళంగా 20 లక్షల రూపాయలు విరాళం అందజేసిన మునగపాటి వైష్ణవీ వెంకట్ వర్మ దంపతులకు ఘణ స్వాగతం పలికిన ట్రస్ట్ సభ్యులు, భక్తులు. ఈ సందర్భంగా టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ తరపున ప్రచురించిన ఉగాది కాలెండర్ ను వైష్ణవీ దంపతులు ఆవిష్కరించారు. ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డి.ధనుంజయరావు,తోటపల్లి ,సంతోషపురం, కొత్తూరు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆవాల కన్నయ్య, డి.రజని, మరడాన సింహాచలం, వేమల శ్రీనివాసరావు, బాంక్ మేనేజర్ గంటా శ్రీనివాసరావు, చుక్కా భాస్కర రావు, జయ బాబు ,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఎమ్. తవిటి నాయుడు, టెంపుల్ పూర్వ చైర్మన్ ఆర్నిపల్లి గంగాధర్ నాయుడు, టెంపుల్ మాజీ ఈఓ సీతమ్ నాయుడు, కార్యవర్గం నుండి గుడ్ల హరి ప్రసాద్, బిఎన్‌బీ రావు, మోనంగి ప్రకాష్, ఎమ్. పకీరునాయుడు,తామాడ దుర్గారావు, శ్రీ రామ చంద్ర మూర్తి, శ్రీహరి, దేవస్తానం సిబ్బంది అప్పలాచార్యులు, మురళీనాయుడు, ఆర్.ఐ.ఎమ్.వాసు నాయుడు, అంబటి గౌరునాయుడు, ప్రశాంతి,కెంగువ రవికుమార్, పెంటపాటి సాయి కిరణ్, వడ్డి మహేష్, వరప్రసాద్, బంకురు అప్పల నాయుడు, చంద్ర శేఖర్ పాల్గొన్నారు. జట్టు సిబ్బంది, టెంపుల్ ట్రస్ట్ ఎక్జిక్యూటివ్ ట్రస్టీ డా.డి.పారినాయుడు నిర్వహించారు.

## సాలూరు ప్రభుత్వ ఐటిఐలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు
### జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ వి.రవికుమార్



**సాలూరు, మార్చి 18 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశామని పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ ఐటిఐ కళాశాల కన్వీనర్, ప్రిన్సిపల్ వి.రవికుమార్ స్థానిక విలేకరులకు తెలిపారు. శనివారం ఉదయం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో జిల్లాలో 5 నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సాలూరు ప్రభుత్వ ఐటిఐలో ఇంటర్, ఐటీఐ పూర్తి చేసిన యువకులకు అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, టూ వీలర్ సర్వీసెస్ అసిస్టెంట్ కోర్స్‌లకు శిక్షణ, ఉపాధి కల్పిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాలకు 94947 77553, 9052508903 ఫోన్ నంబర్లకు సంప్రదించి కోర్సులలో చేరవచ్చని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిల్మ్‌కు క్లాప్ కొట్టిన రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి



**శృంగవరపుకోట, మార్చి 18 ప్రభాతవార్త :** ఎస్.కోటలోని ఆర్‌సిఎం స్కూల్లో శనివారం నిర్వహించిన 'కమల?' షార్ట్ ఫిల్మ్ షూటింగ్ ముహూర్తపు కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని క్లాప్ కొట్టి ప్రారంభించారు.ఈ 'కమల?' షార్ట్ ఫిల్మ్ కు నిర్మాతగా కమల టీమ్, దర్శకుడుగా ఎస్టీఆర్, కొరియోగ్రాఫర్‌గా రాక్ స్టార్ రాజేష్, స్టోరీ సత్య లుగా వ్యవహరించు నున్నారని షార్ట్ ఫిల్మ్ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలు వైసీపీ పతనానికి ప్రారంభ సూచికలు
### – టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు



**నెల్లిమర్ల, మార్చి 18 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ఘన విజయం సాధించడం వైసిపి పాలనను ప్రజలు ఛీకొట్టడమేనని టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ఎంఎల్‌సిగా చిరంజీవిరావు గెలుపును పురస్కరించుకుని నెల్లిమర్లలో బంగార్రాజు ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయిలో శనివారం విజయోత్సవ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రామతీర్థం జంక్షన్‌లో బాణా సంచా కాల్చారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. రామతీర్థం జంక్షన్ నుంచి స్థానిక నగర పంచాయితీ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంగార్రాజు విలేకర్లతో మాట్లాడారు. ఎంఎల్‌సి ఎన్నికలతోనే వైసిపి పతనం ప్రారంభమయిందని అన్నారు. వైసిపి పాలనా తీరును ప్రజలు ప్రధానంగా పట్టభద్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. విశాఖ రాజధాని అని సిఎం జగన్ ప్రకటించిన తర్వాతే ఉత్తరాంధ్ర పట్టభద్రులు టిడిపి అభ్యర్థి చిరంజీవిరావును బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారని, దీన్ని బట్టి ఉత్తరాంధ్ర ప్రజలు అమరావతి రాజదానినే కోరుకుంటున్నట్లు స్పష్టమవుతుందన్నారు. ఇప్పటికైనా వైసిపి పాలకులు తమ తప్పుడు నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవాలని బంగార్రాజు అన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌తో పాటు డెంకాడ మాజీ ఎంపిపీ కంది చంద్రశేఖరరావు,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, పూసపాటిరేగ మాజీ జెడ్‌పిటిసి ఆకిరి ప్రసాదరావు,ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,నగరపంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, రెడ్డి వేణు, జిల్లా మహిళా కార్యదర్శి కింతాడ కళావతి,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి దంగా భూలోక,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కలిదిండి పాణిరాజు,డెంకాడ మండలకమిటి అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, కౌన్సిలర్ నరవ రామలక్ష్మి, యువజన నాయకుడు కర్రోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కోటదుర్గమ్మ తల్లి
### – వీరఘట్టంలో ఘనంగా ముగిసిన ప్రతిష్టా మహోత్సవాలు
### – మంత్రోచ్ఛరణలతో మారుమోగిన వీరఘట్టం
### – శర్మయాజీని కొనియాడిన భక్తజనం



**వీరఘట్టం, మార్చి 18 ప్రభాతవార్త** ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూసిన శ్రీకోటదుర్గమ్మ తల్లి ఆలయ పునర్నిర్మిత నూతన ప్రతిష్టా మహోత్సవాలు శనివారంతో ముగియడంతో ఆలయంలో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీకోటదుర్గమ్మ తల్లి ఆలయంలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. అసంఖ్యాక దేవాలయ ప్రతిష్టాపకులు, అగణిత యజ్ఞ యాగకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి విరాళాలు అందజేసే దాతలచే మూడు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 16వ తేదీన ఉత్సహ విగ్రహాన్ని ఊరేగించారు. 17న పూర్ణ కళశానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతే గాకుండా మూడు రోజులు పాటు హోమాన్ని కూడా నిర్వహించి దాతలు హోమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేశారు. చివరి రోజైన శనివారం ఆలయ శిఖరాన పూర్ణ కళశాన్ని దాతలచే పూజలు చేయించిన అనంతరం ఏర్పాటు చేశారు. టన్నుకు పైగా బరువున్న దుర్గమ్మ తల్లి ఏకశిలా విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేసి నిజరూప దర్శనాన్ని భక్తులు తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు. దాతలు పూజలు చేసిన కళశాన్ని నెత్తిన పెట్టుకుని ఆలయానికి చేరుకుని మొట్టమొదట దర్శన భాగ్యాన్ని కల్పించారు. సుమారు 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆలయాన్ని ఎంతో సుందరంగా చూడముచ్చటగా నిర్మించారు. ఆలయాన్ని తిలకించేందుకు ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి కూడా భక్తులు భారీగా తరలి వస్తున్నారు. దుర్గమ్మతల్లి ప్రతిష్టా కార్యక్రమం అయినంత వరకు వాతావరణం ఎంతో అనుకూలంగా ఉండి భక్తులకు ఎంతో ఉత్సహాన్నిచ్చింది అయితే ప్రతిష్టా కార్యక్రమం పూర్తి అయిన మరుక్షణమే వాతావరణం మారిపోయి భారీ వర్షం కురిసింది. అంతా దుర్గమ్మ చలవేనంటూ భక్తులు ఆనందంతో పరవశించిపోయారు.

## సక్రమంగా విధులు నిర్వహించాలి : ఎడిపి



**కురుపాం, మార్చి 18 ప్రభాతవార్త :** సక్రమంగా విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో వైద్యం అందించాలని ఐటీటిసి(ఎయిడ్స్) వైద్యశాఖ ఎడిషినల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.కామేశ్వర ప్రసాద్ అన్నారు. శనివారం రాత్రి కురుపాం ఆసుపత్రిని అకస్మాత్తుగా పరిశీలించారు. అన్ని శాఖల సిబ్బందికి ప్రశ్నించారు. అన్ని రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి సూచనలు చేశారు. ఆసుపత్రి పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారులు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక దశలో కేన్సర్ గుర్తిస్తే మేలు
### ఒమేగా ఆసుపత్రి ఎండి డాక్టర్ విద్యాసాగర్



**నెల్లిమర్ల, మార్చి 18 ప్రభాతవార్త :** క్యాన్సర్‌ను ప్రాధమిక దశలో గుర్తించడం ద్వారానే నివారించవచ్చని ఒమేగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి.విద్యాసాగర్ అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో శనివారం క్యాన్సర్‌పై అవగాహన-నియంత్రణ విధానం అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. భారత్‌లో 2020 నాటికి 19.3 మిలియన్ మంది క్యాన్సర్ బాధితులు ఉన్నారని, 2040 నాటికి 28.9 మిలియన్‌లకు చేరుకునే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ బాధితుల్లో ఎక్కువ మంది యువత ఉండడం బాధాకరమన్నారు. మహిళల్లో అత్యధికంగా రొమ్ముక్యాన్సరుల, పెద్ద ప్రేగు కేన్సర్‌లు వస్తున్నాయన్నారు. ప్రతి ఆరు సెకెన్లకు ఒకరు మరణిస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డిఎస్ఎన్ రాజు,రిజిష్ట్రర ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, పారా మెడికల్ డీన్ డాక్టర్ లక్ష్మీ నరసింహాచార్యులు,డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ, ప్రొఫెసర్ కృష్ణమూర్తి, రేడియాలజీ విభాగం అధిపతి నూకరాజు, రషీద్, ఆసిఫ్, డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను దోచుకుంటున్న బీజేపీ : రాకేష్ రెడ్డి



**విజయనగరం టౌన్, మార్చి18 (ప్రభాత వార్త) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను నిట్టనిలువునా దోచుకుంటోందని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. సమస్యలపై పోరాడితేనే పార్టీ బలపడుతుందన్నారు. ఈనెల 19వ తేదీ నుంచి నెలరోజుల పాటు ప్రజల్లోకి ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి చెంపదెబ్బ తగిలిందన్నారు. డబ్బు, వెండి నాణేలు పంచి, దొంగ ఓట్లు చేర్పించి ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైసీపీకి ప్రజలకు బుద్ధి చెప్పారన్నారు. ప్రజల్లో వైసీపీ పట్ల వ్యతిరేకత రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. వచ్చే నెలలో రాహుల్‌గాంధీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించనున్నారని తెలిపారు. నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ సంపదను సృష్టిస్తే, నేడు బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్, నాయకులు పరమేశ్వరరావు, భాస్కరరావు, డోల శ్రీనివాస్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై కృషి చేస్తున్న మహిళలకు అవార్డులు
### కమీషనర్ బాలాజీ ప్రసాద్ వెల్లడి



**నెల్లిమర్ల, మార్చి 18 ప్రభాతవార్త :** మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పారిశుద్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు తదితర రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్5)నాడు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత -2023 అవార్డులను అందజేయనున్నట్లు నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ వెల్లడించారు. నెల్లిమర్లలోని కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పారిశుద్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు విభాగాల పరిధిలోని టాయిలెట్స్ నిర్వహణ,మురుగునీటి శుద్ధి,తడిపొడి చెత్త సేకరణ,చెత్తను తరలించే పద్దతులు,పొడి చెత్తను వినూత్న రీతిలో వినియోగించడం,చెత్త నుంచి సంపద తయారీ,స్వచ్ఛతపై అవగహన కల్పించడం,చెత్తతో కళాకృతులు,సేంద్రియ ఎరువుల తయారీ,సాంకేతికత, నూతన ఆవిష్కరణ తదితర అంశాలో కృషి చేస్తున్న మహిళలు నెల్లిమర్లలోని మెప్మా కార్యాలయంలో ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.

## రాణీ మల్లమ్మదేవి కోనేరు సుందరీకరణ ఎప్పుడో!



**బొబ్బిలి, మార్చి 18 ప్రభాతవార్త :** పట్టణంలో పలు కోనేరులు పార్కులు సుందరీకరణ ప్రతిపాదనలు పెట్టి సంవత్సరాలు గడిచిపోయిన ఆ పనులు జరగకపోవడంతో అక్కడ మంజూరైన నిధులు ఏమయ్యాయి. పనులు ఎప్పుడు నిర్వహిస్తారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదక వాతావరణం ఎప్పుడు అందిస్తారోనన్న ప్రశ్నలకు తావిస్తోంది. గతంలో సుమారు 50 లక్షల రాణీ మల్లమ్మదేవి కోనేరు గట్టు సుందరీకరణకు అప్పటి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలియజేసి పనులు ప్రారంభించి మధ్యలో విరమించుకున్నారు. ఇప్పటి కౌన్సిల్‌కు పట్టణ సుందరీకరణకు కనీస ఆసక్తి లేకపోవడంతో చాలా పనులు ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. మల్లమ్మదేవి కోనేరును చుట్టు వాకింగ్ ట్రాక్ వేసి, చుట్టూ చిన్నచిన్న మొక్కలు నాటాలని పలువురు కోరుకొంటున్నారు. కోనేరు సందరీకరణ చేస్తే గత చరిత్ర సజీవంగా వుట్టిపడుతోంది. భావితరాలకు చరిత్ర గుర్తు తెచ్చేవారమతామని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వివాహ నిశ్చితార్థానికి హాజరైన ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త



శనివారం 92వ వార్డు వుడా కాలనీకి చెందిన వైఎస్సార్సీపీ లీడర్ బొడ్డేటి సురేష్ కుమార్తె నిశ్చితార్థం మహోత్సవమునకు బెహరా భాస్కర్ రావు జీవీఎం సీ కోఆప్షన్ సభ్యులు వారి ఆహ్వానం మేరకు కుమారి కళ్యాణ మండపం గోపాలప ట్నం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన దాంపత్యంలోకి అడుగుపెడుతున్న నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈకార్యక్రమంలో గోపాలపట్నం, పరిధిలోగల వైఎస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు, 91వ వార్డు అధ్యక్షులు గుణశెట్టి శ్రీనివాస రావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పల స్వామినాయుడు, 89, 90, 91, 92 వార్డుల జేసీఎస్ క్లస్టర్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ వైఎస్సార్సీపీ నాయకులు, ప్రముఖులు మహిళలు హజరైయున్నారు.

## అనగనగా కథలా పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త



వర్థమాన నటుడు విశాఖ వాసి కంచర్ల ఉపేంద్ర నటించిన అనగనగా కథలా పోస్టర్ ఆవిష్కరణ శనివారం డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిత్ర కథానాయుకుడు కంచర్ల ఉపేంద్ర, సీనియర్ పాత్రికేయులు నగబోయిన నాగేశ్వరరావు, పాత్రుడు, స్మార్ట్ పిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్‌కుమార్ తదితరులు పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్భంగా నటుడు ఉపేంద్ర మాట్లాడుతూ తన సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ బ్యానర్ పై కంచర్ల ఉపేంద్ర, సుబ్బలక్ష్మీ, సునీత నిర్మాతలుగా వ్యవహరిస్తున్న చిత్రానికి ఎస్ వి పసలపూడి డైరెక్షన్ వహించారన్నారు. ఈచిత్రం ప్రేక్షకులని ఎంతో ఆకట్టుకుంటుందని అన్నారు. ప్రేక్షకుల తనని ఆదరించాలని కోరారు.

## సమాజానికి దిక్సూచి పాత్రికేయులు

**-వర్థమాన నటుడు కంచర్ల ఉపేంద్ర**

**-ఘనంగా స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉగాది సంబరాలు**

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త



సమాజానికి దిక్సూచిగా ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి తమ సంస్థఅండగా నిలుస్తుందని వర్తమాన సినీ నటుడు కంచర్ల ఉపేంద్ర హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సహకారంతో తాము ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన గుర్తు చేశారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఉపేంద్ర పాల్గొన్నారు. తమ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీ రిపోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థకు అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్ మాట్లాడుతూ నిర్దిష్టమైన లక్ష్యంతో ఏడేళ్ల క్రితం ప్రారంభించిన తమ సంస్థ ఎన్నో విజయాలు నమోదు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ సహావృత్తి పరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు చెప్పారు. అసోసియేషన్ కోసం ప్రత్యేక ఒగా ఒక భవనం నిర్మాంచే అంశం పరిశీలనలో ఉందన్నారు. ఈ ఏడాది విభిన్న కార్యక్రమాలతో జర్నలిస్టులకు భరోసా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరైన అసోసియేషన్ గౌరవ సలహాదారు ఎన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ భవన నిర్మాణం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాత్రికేయులకు ఉగాది పురస్కారాలతో సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు దుస్తులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## యువతే దేశానికి వెన్నుముక

**కృష్ణా ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ విజయ**

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త



యువతే దేశానికి వెన్నుముక అని డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ అన్నారు. ముుత బలంగా ఉన్న దేశం ఎంతో ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు. కృష్ణ కాలేజీలో నైబర్ హుడ్ పార్లమెంట్ అని అంశంపై నెహ్రూ కేంద్ర ఏర్పాటు చేసిన యువ సదస్సులో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం ఎంతో సుసంపన్నమైనదని పేర్కొన్నారు. యువత సమర్ధవంతంగా పనిచేసినప్పుడు దేశం ప్రగతి బలంగా నడుస్తుందన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా హాజరైన ఇండియన్ ఇన్ఫరేమ్షన్ సర్వీస్ అధికారి ఎండి షఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను, కూలంకషంగా వివరించారు విద్యా ఉపాధి అవకాశాలను తెలిపారు. ఎన్వైకె రిసోర్స్ పర్సన్ సీనియర్ జర్నలిస్ట్ ఎన్ నాగేశ్వరరావు జి 20 సదస్సుప్రాముఖ్యత వివరించారు. యువదర్శకుడు ఆకిర సురేష్ మాట్లాడుతూ యువత ప్రధాన అంశంగా చిత్రాలు వస్తున్నాయని దానిలో మంచిని గ్రహించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా ఆయన తీసిన సినిమా గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారి జి మహేశ్వర రావు అధ్యక్షత వహించారు. కృష్ణ కాలేజి కోఆర్డినేటర్ రవిబాబు, నేషనల్ అవార్డు గ్రహీత ఆర్ లీలార్పసాద్, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డా.బి పద్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డా.వి రత్నభారతి, డా.వి సుధా తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళపాక అన్నమాచార్యులు వర్ధంతి సందర్భంగా శోభయాత్ర ప్రారంభించిన పేడాడ

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త



ఆర్కే బీచ్ రోడ్‌లో శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు 12వ తరం వంశస్థులు శ్రీ హరి నారాయణ చార్యులు సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శోభయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈసందర్భంగా ఆర్కె బీచ్ లోని కాళీ మాత గుడి నుంచి అన్నమయ్య విగ్రహం వరకు సుమారు 400మంది హరికీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య వంశస్తులు పెద్ద ఎత్తున భక్తులు ,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఏవిఎన్ కళాశాల పాలిటెక్నిక్‌లో ఘనంగా అవిన్యాపాలిటెక్ ఫెస్ట్-2 కె-23

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

ఏవి ఎన్ కళాశాల పోలిటెక్నిక్‌లో శనివారం అవిన్యాపాలిటెక్ ఫెస్ట నిర్వహించారు. కళాశాల విద్యార్థులకి పేపర్ ప్రెసెంటేషన్ ప్రాజెక్టు సమినార్, కల్చరల్ ఈవెంట్స్ స్పోర్ట్స ,గేమ్స నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ ఎం మంగమ్మ తెలిపారు. ముఖ్య అతిధిలుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ నారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే కళాశాల కరెస్పాండెంట్ అదీప్ భానోజీరావు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందజేస్తామని హామీ ఇచ్చి రూ. 50వేలు రూపాయలు సెలెబ్రేషన్స్‌కి స్పాన్సర్ చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతాలలో గీతం ఎస్‌టిఐ హబ్

**గిరిజనులకు నిరంతరం ఉపాధి శిక్షణ**

రుషికొండ, మార్చి 18, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల అరకు, పాడేరు మండలాలలోని 12గిరిజన గ్రామాలలో గిరిజనులు సామాజిక ఆర్థిక స్వావలంబన సాధించడానికి వివిధ ఆధునిక స్వయం ఉపాధి మార్గాలపై నిరంతరం శిక్షణ అందించడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కు అనుబంధ సీడ్ (సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్) డివిజన్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి భారీ ప్రాజెక్టును మంజూరు చేసింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగం పరిశోధకులు డాక్టర్ ఐ.శరత్‌బాబు ఈ ప్రాజెక్టుకు ప్రధాన పర్యవేక్షకుడుగా వ్యవహరించనున్నారు. సహపర్యవేక్షకులుగా ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, ప్రొఫెసర్ మంజు శ్రీ సహకారం అందించనున్నారు. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా డిఎస్‌టి రూ. 3.64కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని డాక్టర్ శరత్‌బాబు తెలిపారు. వీటిలో పాడేరు లో సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ (ఎస్‌టిఐహబ్) ను ఇతర ప్రాంతాలలో అనుబంధ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గీతం ఎస్‌టిఐ హబ్‌లకు ఐటిడిఎ కృషి విజ్ఞాన కేంద్ర , ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ట్రైఫెడ్ జిసిజిసి, నాబార్డు మరియు స్థానిక స్వచ్ఛంధ సంస్థల సహకారం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. వీటి ద్వారా రానున్న మూడు సంవత్సరాలలో దాదాపు 4వేల మంది గిరిజనులకు లబ్ధి పొందేలా చేయాలన్నది తమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

**గీతం ఎస్‌టిఐ హబ్‌ల ద్వారా అందించే శిక్షణ**

గీతం సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా రెండు సౌర ఆధారిత శీతల గిడ్డంగులు, వెజిటబుల్ ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ప్రధానంగా ఎంపిక చేసిన గిరిజనులకు వారి ప్రాంతాలలోనే పలుసలు పూల సాగు, వలస గింజల నుంచి నూనెను వెలికి తీసే పద్ధతులు, వ్యర్థాలను పాడి పరిశ్రమలో పశువులకు ఆహరంగా ఉపయోగించే విధానం వలస పూల సాగు సమయంలో తేనె టీగల పెంపకం , తేనె సేకరణ శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసే పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ శరత్‌బాబు తెలపారు. నాణ్యత ప్రమాణాలను పాటించడం ద్వారా ఎస్‌టిఐ హబ్‌ల నుంచి అందించే గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలను పెంచడానికి క్వాలిటీ ఎన్స్యూరెన్స్ , క్వాలిటీ కంట్రోల్ ప్రయోగ శాలలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.గీతం ఎస్‌టిఐ హబ్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజనులు ఉత్పాదన నుంచి నాణ్యత ప్రమాణాల వరకు నైపుణ్యంతో వ్యవహరించాలని తమ ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు. గిరిజనులకు వీటితో పాటు అంతర్ పంటల ప్రాధాన్యతను తెలిసేలా చిరుధాన్యాలను పండించే పద్ధతులపై శిక్షణ, అవగాహన కలిగిస్తామన్నారు డాక్టర్ శరత్‌బాబు విజయనగరం జిల్లా అలమండ గ్రామంలో గ్రామీణ మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ద్వారా పలు శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుండటంతో భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ప్రస్తుత ఎస్‌టిఐ హబ్‌ల నిర్వహణ బాధ్యతను అప్పగించినట్లు డిఎస్‌టి శాస్త్రవేత్త డాక్టర్ కొంగ గోపీకృష్ణ తెలిపారు. గిరిజన ప్రాంతాలలో ఈ ప్రాజెక్టు కొత్త వెలుగులను నింపగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇష్ట పడుతూ.. కష్ట పడండి

**తల్లిదండ్రులే మనకి నిజమైన హీరోలు : ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి**

ఏయూ, మార్చి 18, ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడే తత్వాన్ని ఇష్టపడాలని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ కెమిస్ట్రీ విభాగంలో వర్సిటీ పూర్వ దేవ పురాణం తనసొంత నిధులతో ఆధునీకరించి అందించిన సమావేశ మందిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నిజమైన హీరోలు వారి తల్లిదండ్రులేనన్నారు. నేటి తరానికి దేవ పురాణం ఒక రోల్ మోడల్ గా నిలుస్తారన్నారు. వర్సిటీలో చదువుకున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దేవ పురాణం మాట్లాడుతూ తన అభివృద్ధికి కారణమైన మూలాలను తాను మరువలేదన్నారు. వర్సిటీ తనకిచ్చిన ఒక గొప్ప అవకాశంగా దీనిని భావిస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత, ప్రిన్సిపాల్ ఆచార్య కె శ్రీనివాసరావు, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ కిషోర్ బాబు, విభాగాధిపతి ఆచార్య శ్యామల తదితరులు ప్రసంగించారు. అనంతరం సమావేశ మందిరం శిలాఫలకాన్ని విద్యార్థులో ప్రారంభింపచేశారు.

## ఎమ్మెల్సీ చిరంజీవిరావు విజయంతో 55వ వార్డులో సంబరాలు

జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త



టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ఎమ్మెల్సీగా విజయం సాధించినందుకు జివిఎంసి 55వవార్డులో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్‌చేసి వార్డు నాయకులతో కలిసి ఆనందంగా రంగులు జల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, ప్రధానకార్యదర్శి ఎం.అప్పలనాయుడు, కార్యదర్శి ఎం.దేవి,యువత అధ్యక్షులు నగేష్, మహిళా అధ్యక్షురాలు వి.అప్పలనర్సమ్మ, ఈ.ఈశ్వరరావు ఎస్.రమణప్పారావు, జె.ప్రకాష్, కె.కోటి, డి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవాల సంరక్షణ అందరి బాధ్యత

జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త



మూగ జీవాల సంరక్షణ అందరి బాధ్యత అని రోటరాక్ట్‌క్లబ్ వైజాగ్ కపుల్స్, సన్ ఇంటర్నేషనల్ ఆర్‌టిఎన్ జాస్తి కరుణ పిలుపునిచ్చారు. రోటరాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వైజాగ్ యూత్ సర్వీసెస్ నేతృత్వంలో శనివారం పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు విశాఖ సొసైటీఫర్ ప్రొటెక్షన్ అండ్ కేర్ ఆఫ్ యానిమల్స్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడున్న మూగజీవాలు గోవులు,దూడలు,కుక్కలు,తాబేలు వంటి అనేక రకాల వాటినిపరిశీలించి సేవలందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మూగజీవాలపట్ల కరుణ, సేవా అలవర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.వేసవిలోని రోడ్లపై ఉండే మూగజీవాలను సంరక్షించి ఆదుకోవాలన్నారు.రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని రోడ్లపై ఉండే మూగజీవాలను సైతం విద్యార్థులుమంచినీరు ఆహారం అందించేందుకు సందర్శన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోజంతా అక్కడ సందర్శించినతర్వాత విఎస్‌పిసిఎ అభ్యర్థన మేరకు మూగజీవవాలకు అవసరమైన ఫీడింగ్ బౌల్స్, బక్కెట్లు, 50 కేజిల రైస్‌బ్యాగ్,200 కుక్కలకు బిస్కట్లు, తాబేలు విజిటబుల్స్ అందచేసారు. ఆర్‌టిఆర్ నిత్యజాస్తి, ఆర్‌టిఆర్‌వి.శంకర్ పవన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిని అభినందించిన విశాఖ జిల్లా అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు

అగనంపూడి,మార్చి 18, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు అత్యధిక మెజార్టీతో విజయం సాధించినందుకు అగనంపూడి ప్రాంత టిడిపి నాయకులు కలిసి దుశ్శాలువ, బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ నా గెలుపునకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పట్టభద్రుల ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ టైంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు నాకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చి ప్రోత్సహించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజక వర్గంలో 34 నియోజకవర్గాల్లో పార్టీ అధినేతలు నుండి కార్యకర్తల వరకు అహర్నిశలు కృషిచేసిన నాకు విజయాన్ని చేకూర్చినందుకు వారి రుణం తీర్చుకోలే నిది. ఉత్తరాంధ్ర నియోజకవర్గంలో పట్టభద్రుల సమస్యలను, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా నిర్వాసితుల ఉపాధి తదితర సమస్యలు రాష్ట్ర శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం టిఎన్టీయుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి, విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికారప్రతినిధులు నెల్లిశ్రీనివాస రావు, కసిపల్లి శ్రీనివాసరావు, అగనంపూడి ప్రాంత టిడిపి సీనియర్‌నాయకులు తలారి వెంకటరమన తలారి శ్రీను పాల్గొన్నారు.

## సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ

జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త



శ్రీసామవేదం షణ్ముఖ శర్మ దివ్య ఆశీసుస్సులతో లోక కళ్యాణార్థం భక్తులందరిచేత కోటిసార్లు హనుమాన్‌చాలీసా పారాయణ, శ్రీరామనామ లిఖిత మహాయజ్ఞం నిర్వహంచే క్రమంలో భాగంగా లోక కళ్యాణార్థం శనివారం ఎంవిపి కాలనీ భద్రం పార్కు ప్రాంగణంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులందరిచేత 108సార్లు సామూహికంగా హనుమాన్‌చాలీసా పారాయణ నిర్వహించారు.శ్రీ అభయ ఆంజనేయ సువర్చల పీఠం వ్యవస్థాపకులు మారుతీ వారి బృందం విభిన్న రాగాలలో భక్తులందరి చేత హనుమాన్‌చాలీసా పారాయణ చేయించారు. ఈ కార్యక్రమానికి కందాళ వెంకట సత్యశ్యామ్, అరుణగాయత్రి దంపతులు సారధ్యంవహించగా, ఎయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ఎస్.వీరభద్రరావు, సుధా సీతాపతిరావు, డి.శ్రీనివాస్, వివి ఆదినారాయణమూర్తి, కె.కృష్ణవేణి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడే ఎపిడబ్ల్యుజెఎఫ్ ఉగాది సంబరాలు

జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సంబరాలను ఆంధ్రాయూనివర్శిటీ డా.బి.ఆర్ అంబేడ్కర్ అసెంబ్లీ హాల్లో ఈనెల 19వ తేదీ ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నట్టు ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు గంట్లశ్రీనుబాబు, అధ్యక్షుడు పోతుమహంతి నారాయణలు తెలిపారు. ఉగాది సంబరాలకు నగరంలోని ప్రముఖులు హాజరౌతారన్నారు. ఈ ఉగాది సంబరాలకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వారి కుటుంబసభ్యులతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీనూకాంబికా అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

అనకాపల్లి,మార్చి 18, ప్రభాతవార్త



శ్రీగౌరీ పంచాయతీ దేవస్థానం శనివారం కొత్త అమావస్య జాతర సందర్భంగా గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీనూకాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. ఆలయం వద్ద నుండి కోలాటాలు,అమ్మవారి సంకీర్తనలతో పెంటకోట సుజాత కోలాటాలు, మేళ తాళాలతో ఊరేగింపుగా శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయానికిచేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులను ఆలయ వర్గాలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ చంద్రవేఖర్,ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసిరావు,కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రిశివసత్యనారాయణ, మాజీ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, పిల్లి సూరప్పారావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పీజీ పరీక్షలో ప్రెప్ ల్యాడర్ టాప్ ర్యాంకులు

ఆరిలోవ, మార్చి 18, ప్రభాతవార్త

ఆన్‌లైన్ మెడికల్ ప్రిపరేషన్ ప్లాట్‌ఫామ్ ప్రెప్ ల్యాడర్ విద్యార్థులు నీట్ పీజీ పరీక్ష 2023 ఫలితాల్లో తమ ద్వారా సబ్జెక్టు నేర్చుకుని ఆలిండియా టాప్ 10 ర్యాంకుల్లో 8 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని ప్రెప్ ల్యాడర్ మీడియా విభాగం తెలిపింది. టాప్ 8 ర్యాంక్ హూల్డర్‌లలో ఆలిండియా ర్యాంక్ 1,2,3,4,5,6,7,10 ఉన్నాయని అన్నారు. ఎమ్.బి.బి.ఎస్ పూర్తి చేసి దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ ఇన్స్టిట్యూట్‌లలో పోస్టు గ్యాడ్యుయేషన్ కోర్సులను అభ్యసించడానికి జాతీయ స్థాయి అర్హత, ర్యాంకింగ్ పరీక్షలను ఎన్.బి.ఈ ప్రకటించిన ఫలితాల్లో 8 మంది ప్రెప్ ల్యాడర్ అభ్యర్థులు ఆలిండియా టాప్ ర్యాంకుల్లో 10 ర్యాంకులు ను సాదించారని తెలిపారు.

## మేయర్‌కు అభినందన వెల్లువ



ఆరిలోవ, మార్చి 18, ప్రభాతవార్త

విశాఖ నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి మేయర్‌గా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక 12వ వార్డు తన స్వగృహం యందు ఆమెకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, జీవీయంసీ సిబ్బంది అభినందనలు తెలిపారు. చదువుకున్న బీసీ మహిళకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేయర్ పీఠం అందించారని వైకాపా శ్రేణులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు రప్పించడం, వార్డుల అభివృద్ధికి వాటిని ఖర్చు చేయడం, కార్పొరేటర్లుతో నిత్యం మమేకమై ఆయా ప్రాంతాల సమస్యలు పరిష్కారానికి మేయర్ గొలగాని హారివెంకటకుమారి చేస్తున్న కృషిని నగర ప్రజలు కొనియాడుతున్నారు. ఇంట్లోని పిల్లల్ని తీర్చిదిద్దినట్టే తనకు అప్పగించిన బాధ్యతల్ని, నగరాభివృద్ధికి చేయాల్సిన పనుల్ని ఆమె అంతే చక్కగా తీర్చిదిద్దుతున్నారని జీవీయంసీ మహిళ ఉద్యోగులు కూడా ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చాలిచ్చి అభినందనలు తెలియజేశారు.


VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ LAND FOR SALE: 700 sqyds, 70x90 feet, park view, north facing corner bit, existing 40 feet bt road, 100 metre from kommadi double road, Contact 9949174550.
(Ro.No.58440)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

O.A. 979/2022

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank of India, Main-3, Visakhapatnam
Vs
Bhogavarapu Satwik and others

To
4. Hanuman Logistics,Rep by B. Satwik, Flat No. 505, M.M. Paradise, Kommadi, Madhurawada, Visakhapatnam-530048. ...(Defendant-4)

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS OA/979/2022 was listed before Hon'ble Presiding Officer/Registrar on 19.04.2023.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 26,64,525.79/- (application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(vi) You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on 19.04.2023 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 16th day of March 2023.

Signature of Officer Authorized to issue Summons
Debts Recovery Tribunal, Visakhapatnam

## భారీ మెజార్టీతో తెదేపా విజయం





ముంచంగిపుట్టు, మార్చి 18 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టుభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని వేపాడ చిరంజీవి రావుని భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని చేకూర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రులకు ఉద్యోగ ఉపాధ్యాయ మేధావులకు వివిధ ప్రజాసంఘాలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. విజయోత్సవ సభ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం ఆరుకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు టీ.డీ.పీ అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రటరీ గడ్డంగి రామూర్తి మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో మండల ఉప అధ్యక్షులు బాబూజీ కిలగాడ సర్పంచ్ శివశంకర్ వనభసింగి సర్పంచ్ లక్ష్మన్ టిఎన్ ఎస్ ఎఫ్ మండల అధికార ప్రతినిధి చిరంజీవి మాజీ మండల కార్యదర్శి నైకం శంకర్రావు క్లస్టర్ ఇన్ చార్జిలు కిల్లో లైకోన్ మండి కిషోర్ కామేష్ టిఎన్ఎస్ఎఫ్ మండల అధికార ప్రతినిధి ప్రభాకర్ సీతారాం సదానందం రామకృష్ణ సిబిఎన్ యువ నాయకులు కూడా సుబ్రహ్మణ్యం గురుమూర్తి ధనుంజయ్ భగీరధి యువ నాయకులు రాము సిద్దు గోపాల్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పాడేరు గిరిజన సంస్కృతి పరిరక్షణ సమ్మేళనం



ముంచంగిపుట్టు, మార్చి 18 ప్రభాతవార్త
ఏప్రిల్ 9 జూనియర్ కాలేజ్ గ్రౌండ్ పాడేరు 10గం.కు జనజాతి (గిరిజన) సురక్షమంచ్ నిర్వహించనున్నట్లు ముంచింగిపుట్టు మండల అధ్యక్షులు వి.నీలకంఠం తెలిపారు. ఈ ర్యాలీలో హిందూ బంధువులను ఉద్దేశించి ముఖ్య అతిథి గిరిజన జన జాతి సురక్ష మంచ్ రాష్ట్ర కన్వీనర్ ఉబ్బేట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజనుల విలక్షణమైన సంస్కృతి సాంప్రదాయాలు, సామాజిక వెనుకబాటుతనం సంకోచించే స్వభావం కలిగిన మాకు దేశంలో 700లకు పైగా ఉన్న గిరిజన తెగల అభివృద్ధికి పురోగతికి రాజ్యాంగ నిర్మాతలు రిజర్వేషన్లు, ఇతర సౌకర్యాలు రాజ్యాంగంలో పొందుపరిచారు. గిరిజన సమాజంలో సామాజిక వ్యవస్థ, ఆచార సంప్రదాయ పండుగలు, ఆరాధ్య దైవం, దేవీ దేవతల పుణ్యస్థలాలపై విశ్వాసం, నమ్మకంపై ఆధారపడి ఉంటాయని మతం మారుతున్నప్పుడు ఒక వ్యక్తి తన దేవతలను, ప్రకృతి ఆరాధనను వదులుకోవాలని (బైబిల్‌లో క్రిస్టియన్‌గా ఉండాలంటే తప్పనిసరి షరతు ఉంది) అప్పుడు అతను తన సొంత మత సంస్కృతిని వదులుకోవాలి కాబట్టి మతం మారిన వ్యక్తులను షెడ్యూల్డ్ తెగకు చెందని వాడిగా ప్రకటించాలని అతన్ని షెడ్యూల్ తెగల నుండి మినహాయించి రిజర్వేషన్ యొక్క అన్ని సౌకర్యాలను దూరం చేయాలన్నారు. మండల అధ్యక్షులు వెంగడ నీలకంఠం మాట్లాడుతూ మతం మారిన క్రైస్తవ గిరిజనుడు షెడ్యూల్డ్ తెగల, మైనారిటీల యొక్క రెండు సౌకర్యాలను అన్యాయంగా, అనైతికంగా, రాజ్యాంగ ప్రాథమిక స్ఫూర్తికి విరుద్ధంగా ఉపయోగించుకుంటున్నారని ఈ విధంగా మతం మారిన క్రైస్తవులు లేదా ముస్లింల వలన నిజమైన గిరిజనులకు చెందవలసిన సౌకర్యాలు హక్కులను 80%మేరకు నష్టపోతున్నామని మతం మారిన క్రైస్తవ ఇస్లాం మతాన్ని అనుసరిస్తున్న వారి మత ప్రయోజనాన్ని ప్రశ్నించటం లేదని కానీ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ స్వధర్మాన్ని అనుసరిస్తున్న మాకు కలుగుతున్న నష్టాన్ని వ్యతిరేకిస్తూ నినదీస్తున్నామని గత 75సం.గా గిరిజనులకు జరుగుతున్న అన్యాయం కోసం జనజాతి గిరిజన సురక్షమంచ్ ఆంధ్రప్రదేశ్ వారి పిలుపుమేరకు ఏప్రిల్ 9న పాడేరులో జరుగు గిరిజన సంస్కృతి సమ్మేళన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ప్రచార మాధ్యమాలు, వార్త పత్రికలు టీవీ ఛానల్స్‌కు న్యాయోచితమైన పోరాటంలో నైతికంగా సమర్థన ఇస్తూ ప్రజల ముందు సమస్యలను ఉన్నది ఉన్నట్లుగా చూపమని అభ్యర్థిస్తున్నానని అల్లూరి జిల్లా ధర్మప్రచారకు సహదేవ్, జన సురక్ష మంచ్ ఉపాధ్యక్షులు మతం లైకోన్, మండలంలోని ప్రతి గ్రామాల నుండి పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు



గొలుగొండ, మార్చి 18 ప్రభాతవార్త
ఎదురెదురుగా వస్తున్న ఆటో బైకు ఢీకున్నాయి. కుక్క రోడ్డుకు అడ్డంగా రావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఏడుగురుకు తీవ్ర గాయాలయ్యాయి. అత్యవసర చికిత్స నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే కొయ్యూరు మండలం గొలుగొండ మండలం అప్పన్నపాలెం గ్రామంకు పెళ్లిచూపులకు వెళ్తున్న ఆటో గొలుగొండ పెట్రోల్ బంక్ దిగువన రోడ్డుకు అడ్డంగా కుక్క రావడంతో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. అదే సమయంలో నర్సీపట్నం నుంచి గొలుగొండ వైపు వస్తున్న బైక్ ఆటోను ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న రామస్వామి, లక్ష్మి సాయి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే బైక్‌పై ప్రయాణిస్తున్న సాయి అనే వ్యక్తి మెడ క్రింద ఇనప రాడ్ గుచ్చుకొని తీవ్ర గాయం అయింది. అయితే వీరిని అత్యవసర వైద్యం కోసం తరలించేందుకు 108 కోసం ప్రయత్నించగా గొలుగొండలో పాటు చుట్టుపక్కల ఎక్కడ కూడా అందుబాటులో వాహనాలు లేకపోవడం పోయాయి. దీంతో ప్రైవేట్ వాహనాల్లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మండలంలో భారీ వర్షం... నేలకొరిగిన భారీ చెట్లు



గొలుగొండ, మార్చి 18 ప్రభాతవార్త
తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా తేలికపాటి వర్షాలు పడుతూ వచ్చాయి. శనివారం మధ్యాహ్నం నుంచి భారీ గాలితో కూడిన వర్షం కురిసింది. కృష్ణదేవి పేట పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా విరిగి పడింది. నర్సీపట్నం నుంచి కృష్ణదేవిపేట విద్యుత్ సబ్ స్టేషన్ కు సరఫరా జరిగే లెవెన్ కె.వి విద్యుత్ లైన్‌పై పడటంతో భారీ ప్రమాదం తప్పింది. పంట పొలాలు మొత్తం భారీ వర్షానికి జలమయమయ్యాయి. రైతన్నకు అందికొచ్చే పంటగా చేతికందే మినుము, పెసర పంటలకు తీవ్ర నష్టం ఏర్పడింది. ఇలా అకాల వర్షం రైతన్నను అన్ని విధాల దెబ్బ తీస్తూ వస్తుందంటి రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షానికి తోడు భారీ భారీగా గాలులు తోడవడంతో జీడి మామిడి తోట రైతులు ఆందోళనలో మునిగిపోయారు. ఇప్పటికే కోతలు మాడిపోయి పంట వస్తుం దని ఆశపడ్డారు. ఈదురు గాలులు లేకుండా వర్షం కురిస్తే ఒకింత పండ్లతోటలకు నేను చేకూరుతుం దని ఆశతో ఎదురు చూసిన రైతన్నకు ఈ వర్షం దెబ్బ తీసిందని చెప్పవచ్చు. రైతన్నకు అన్ని విధాల నష్టాన్ని చేకూరుస్తుందని చెబుతున్నారు.

## ప్రాధాన్యత అభివృద్ధి పనులపై సమీక్ష



గొలుగొండ, మార్చి 18 ప్రభాతవార్త
మండలంలో ప్రాధాన్యత క్రమంలో జరుగుతున్న భవనాలపై మండల ప్రత్యేక అధికారి అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతగా సచివాలయాలు, జగనన్న కాలనీలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణానికి పూనుకుంది. ఈ పనులపై మండల ప్రత్యేక అధికారి బి.మోహన్‌రావు మండల స్థాయి అధికారులతో సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ ఆదేశాలను తు.చ.తప్పకుండా అమలు చేయాలని అన్నారు. అలాగే సచివాలయాల్లో నిర్మాణ దశలో ఉన్న భవనాలు త్వరితగతిన పూర్తిచేయాలని, జగనన్న కాలనీ ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఇప్పటికీ కానీ ఇల్లును ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న జగనన్న కాలనీలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, తహశీల్దార్ జి.ఆనందరావు, ఈవోపీఆర్డీ రఘురాం, హౌసింగ్ ఏఈ మధు ఇంజనీరింగ్ సిబ్బంది సచివాలయ సిబ్బంది కార్యకర్తలు వీఆర్వోలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై పోలీసుల నిర్బంధం ఆపాలి : సిఐటియు

పాడేరు, మార్చి18,ప్రభాతవార్త



ఈనెల 20న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం విజయవాడలో ధర్నాకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే అంగన్వాడీ నాయకులను పోలీసులచే భయభ్రాంతులకు గురిచేసే ఉద్యమాన్ని ఆపాలని ప్రయత్నిస్తున్నారని అందుకు నిరసిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు అల్లూరి సీతారామ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐది ఉమామహేశ్వరరావు తెలిపారు. విజయవాడ వెళ్లకుండా ముందస్తు అల్లూరి సీతారామ రాజు జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ముందస్తు పోలీసులు అడ్డుకోవడం తగదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీ యూనియన్ నాయకులను పిలిచి డిమాండ్ల పరిష్కారం చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం వ్యతిరేకతను చూసైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. తక్షణం అంగన్వాడీలపై పోలీసు నిర్బంధాన్ని ఆపాలని తెలిపారు.

## రోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి... ఇబ్బందులు పడుతున్న వాహనదారులు




యలమంచిలి, మార్చి 18 ప్రభాతవార్త
యలమంచిలి పట్టణంలో భవన నిర్మాణం చేసే యజమానులు భవన నిర్మాణానికి ఉపయోగించే సామాగ్రి రోడ్డుపైనే వేయడంతో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని పట్టణంలో నిర్మాణాలు జరుగుతున్న వార్డు ప్రాంతాల్లో భవన యజమానులు గ్రావెల్ ఇటుకులు ఇసుక రోడ్డుపైన వేయడంతో ఇబ్బందులు గురవుతున్నామని ఆ ప్రాంతవాసులు వాపోతున్నా రు. కనీసం మున్సిపల్ అధికారులు అటుగా వెళ్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పట్ల పలు విమ ర్శలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రతి వార్డు పరిధిలో సచివాలయాల ఏర్పాటు చేశారని సచివాల యంలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీని నియమించారని ఈ సెక్రటరీ అవార్డు పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాలను ఎప్పటికప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియజేయాలని రోడ్డుమీద భవన నిర్మాణా నికి సంబంధించిన సామాగ్రి వేసినచో వెంటనే తీయించి వేసే ప్రక్రియను చేపట్టాలని కానీ ఇక్కడ ఎక్కడా అలా జరగడం లేదని రాజకీయ నాయకులు అధికారులు అండదండలతోనే ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినబడుతున్నాయన్నారు. కనీసం ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి రోడ్డు పక్కన రోడ్డు మీద భవనం నిర్మాణ సామాగ్రిని వేయకుండా భవన నిర్మాణం చేసే యజమానులపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరుచున్నారు.

## ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో డిప్లమా కోర్సు : ప్రెస్ అకాడమీ కార్యదర్శి తిలక్



పాడేరు, మార్చి18, ప్రభాతవార్త
ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో త్వరలో డిప్లొమా కోర్సు ప్రవేశ పెట్టనున్నట్లు ప్రెస్ అకాడమీ కార్యదర్శి ఎం.బాలగంగాధర్ తిలక్ స్పష్టం చేశారు. పాడేరు పర్యటనలో భాగంగా కలక్టరేట్ సమావేశ మందిరంలో పాత్రికేయుల తో ముచ్చటించిన ఆయన మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో పాత్రికేయులకు అనేక శిక్షణా తరగతులు నిర్వహిస్తూ వారికి వివిధ రకాల ఆర్టికల్స్, స్పాట్ న్యూస్, ఫీచర్ ఆర్టికల్స్, ఫీడ్ బ్యాక్, విజయగాథలు, ప్రెస్ మీట్లు తదితర అంశాలు రాయటంలో మెళుకువలు, పద్ధతులు నేర్పించటం జరుగుతోందని తెలిపారు. గత ఏడాది కోవిడ్ సమయంలో కూడా ఆన్లైన్ శిక్షణా తరగతులు నిర్వహించామని గుర్తు చేశారు. అదేవిధంగా గతంలో ఆసక్తి వున్న జర్నలిస్టులకు, విద్యార్థులకు మూడు నెలల సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించామని, ప్రస్తుతం దానిని ఆరు నెలలకు పొడిగిస్తూ డిప్లొమా కోర్సుగా నిర్వహించటానికి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంతో అంగీకారం కుదిరందని తిలక్ వివరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా అభ్యర్థులకు ఉపయుక్తంగా వుండే విధంగా సిలబస్ తయారు చేయటానికి ఆంధ్ర విశ్వ విద్యాలయం, నాగార్జున విశ్వ విద్యాలయం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం జర్నలిస్ట్ విభాగాధిపతులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. జర్నలిస్టుల ఎక్రెడిటేషన్‌కు సంబంధించి నిబంధనలు కొంత మేర సడలించటానికి చైర్మన్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళారని, నిబంధనలలో కొంత మేర సడలింపు లభించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సి.ఇ.ఓతో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై చర్చించారని, జర్నలిస్టులకు ఆసుపత్రిలో అడ్మిషన్ సమయంలో ఎదురయ్యే సమస్యలకు ఆరోగ్యమిత్ర కార్యకర్తలను సంప్రదించాలని తిలక్ సూచించారు. అదేవిధంగా 104 హెల్ప్‌లైన్‌లో ప్రత్యేకంగా 4 చేర్చనున్నట్లు, 104 డయల్ చేసి 4 ప్రెస్ చేయటం ద్వారా ఆరోగ్యశ్రీ సమస్యలను జర్నలిస్టులు పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గోవింద రాజులు, డివిజినల్ పౌర సంబంధాల అధికారి పి.రాములు, సహాయ సమాచార ఇంజినీర్ పి.శ్రీనివాసరావు, ప్రెస్ అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్‌బాబు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం



హుకుంపేట, మార్చి 18 ప్రభాతవార్త
మత్స్య గుండంలో శ్రీమత్స్యలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం శాస్త్రోక్తంగా నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక సర్పంచ్ మఠం శాంతకుమారి తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సూర్యనారాయణ నాయుడు దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజ స్తంభ ప్రతిష్ట గావించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి మఠం కేశవరావు నాయుడు పెద్దలు రామనాయుడు మధ్య సింహాచలం రాంబాబు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయా పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం : ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ సిడిపిఓ రమ్య



చింతపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయాపోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ ప్రాజెక్టు అధికారిని రమ్య శుక్రవారం తెలిపారు. తమ్మంగుల పంచాయితీ కుమ్మరి వంచుల గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్ట్‌కు సంబంధించి అర్హత గల గిరిజన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాడేరు డివిజన్ చింతపల్లి మండలంలోని మారుమూల తమ్మంగుల పంచాయితీ కుమ్మరి వంచుల గ్రామానికి చెందిన గిరిజన మహిళ అయి పదవ తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలన్నారు. అదే క్రమంలో ఈ ఏడాది ఆగస్టు ఒకటి నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్లు మించని గిరిజన మహిళలు అర్హులన్నారు. దరఖాస్తుదారులు ఈ నెల 17 నుండి 24వ తేదీ వరకు కార్యాలయపు పని దినములలో సాయంత్రం ఐదు గంటలలో దరఖాస్తులను స్వయంగా గాని, పోస్ట్ ద్వారా గాని చింతపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో అందేలా చూడాలన్నారు. దరఖాస్తుదారులు విధిగా పదవ తరగతి అర్హత ధ్రువీకరణ పత్రంతోపాటు, కుల, ఆదాయ ధ్రువ పత్రాలను తప్పక జత చేయాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన మహిళలు లేని పక్షంలో పదవ తరగతి ఫెయిల్ అయిన, తొమ్మిదవ తరగతి చదివిన మహిళలను పరిశీలించడం జరుగుతుందని ఆమె వివరించారు.

## చిరంజీవిరావు గెలుపుతో తెదేపా శ్రేణులలో నూతనోత్సాహం



చింతపల్లి, మార్చి 18, ప్రభాతవార్త
ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయం సాధించడం పట్ల ఆ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు ఆనందం వ్యక్తం చేశారు. అధికార వైసిపి ప్రచార ఆర్భాటంతో తమ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి అహర్నిశలు కృషి చేసినప్పటికీ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో అధిష్టానం నిర్ణయాన్ని తూచా తప్పకుండా పాటించి చాప కింద నీరులా ప్రచారం చేయడంతో పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు అనూహ్య రీతిలో ఎమ్మెల్సీగా అఖండ విజయం సాధించారన్నారు. దీంతో పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తలు మరింత. బాధ్యతతో పనిచేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

## జెడ్పీ సమావేశంలో కూనవరం ప్రధాన సమస్యలపై జెడ్పిటిసి గుజ్జ విజయ గళం

కూనవరం, మార్చి18, ప్రభాతవార్త



కూనవరం మండలంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై స్థానిక జడ్పిటిసి గుజ్జ విజయ శనివారం కాకినాడలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, వరద నష్టపరిహారం, రహదారుల విషయాలపై దృష్టి పెట్టి ప్రసంగించారు. పోల వరం ముంపు గ్రామాల ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆమె అన్నారు. వరదల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని వివరించడం జరిగింది. వరదకు ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారంగా ఇంటికి పదివేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రూ.5వేలు ప్రభుత్వ ప్రకటించడం ఆ మేరకు నిధులు విడుదల చేసినా కొన్ని ఇండ్లకు పరిహారం అందలేదని అన్నారు. తక్షణమే మిగిలిన ఇండ్లకు పరిహారం అందించాలని ఆమె కోరారు. ఆ తర్వాత వ్యవ సాయంపై ఆదివాసి రైతులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అంటూ వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ద్వారా రైతులకు అందజేయాలని ఆమె కోరారు. మండలంలో గోదావరి వరదలు సంభవించినప్పుడు రహదారులు పూర్తిగా మునిగిపోతాయని, కోతుల గుట్ట నుండి ఏడు రాళ్లపల్లి రహదారి నిర్మాణం జరిగితే భద్రాచలం వెళ్లటానికి సౌలభ్యంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో నాలుగు మండలాల ప్రజలకు ఈ రహదారి ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆమె కోరడం జరిగింది. మండలంలోని కోతుల గుట్ట వద్ద నున్న సిహెచ్ సి హాస్పిటల్ నందు వైద్యుల కొరత ఉందని, అక్కడ వైద్యం అందని పరిస్థితి కొనసాగుతుందని, సమస్యను పరిష్కరించాలని ఆమె కోరడం జరిగిందని తెలిపారు. మండలంలో నాడు నేడు క్రింద ఇంకా 32 పాఠశాలలు మంజూరు కావాల్సి ఉందని 12 పాఠశాలల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని, కొన్ని పాఠశాలల భవనాల పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఆమె అన్నారు. వరదల కారణంగా పాఠశాలల భవనాలు, టాయిలెట్స్ పూర్తిగా దెబ్బతిన్నాయని ఆమె వివరించారు. ఐటీడీఏ ద్వారా తక్షణమే పనులు జరిపించాలని ఆమె అన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్‌కి, వివిధ శాఖల అధికారులకు సమస్యలపై వినతి పత్రాలను కూడా అందజేసినట్లు ఆమె తెలిపారు.

## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : సీపీఎం



ఏటపాక, మార్చి 18 ప్రభాతవార్త
అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని సీపీఎం మండల కార్యదర్శి కామ్రేడ్ ఐ.వెంకటేశ్వరరావు, ఆకుశెట్టి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో పలు చోట్ల వర్షాలకు తడిసిపోయిన మిర్చి కల్లలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నాలుగు దఫాలుగా వచ్చిన గోదావరి వరదల కారణంగా చాలా ఆలస్యంగా మిర్చి పంటలు వేశారని అన్నారు. లేటుగా వేసిన మిర్చి తోటలకు అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టి సాగుబడి చేస్తున్న తరుణంలో వివిధ రకాల వైరస్‌లు వల్ల మిర్చి పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయని అన్నారు. ఎన్నో పెట్టుబడులు పెట్టి ఎన్నో మందులు స్ప్రే చేసి పంటలు చేతికి వచ్చిన తరుణంలో అకాల వర్షం వల్ల కల్లంలో ఉన్న మిర్చి తడిసి రైతులకు తీవ్రమైన నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టం నుండి రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం




భీమునిపట్నం, మార్చి 18, ప్రభాతవార్త
చిట్టివలస జెడ్.పి.హెచ్.ఎస్. బాయ్స్ హైస్కూల్‌లో 8వ తరగతిలో బాగా చదువుతున్న చెల్లూరి వినయ్ బాబు, తల్లి రాజేశ్వరికి ఉన్నత చదువులు నిమిత్తం విశాఖపట్నం లాసెన్స్ బే కోలనీలో ఉన్న సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 9వ వార్షికోత్సవం సందర్భంగా రూ.13,230 స్కాలర్ షిప్ వెంపాడ వెల్ఫేర్ సొసైటీ వుయ్ కేర్ యు వెంపాడ శ్రీనివాసరెడ్డి యాజమాన్యం చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం పరుచూరి నిరుపమ, కొమ్మినేని ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ ఐశ్వర్య లక్ష్మి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భీమునిపట్నం, మార్చి 18, ప్రభాతవార్త
శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ ఐశ్వర్య లక్ష్మి అమ్మవారి నూతన ఆలయం నిర్మించు నిమిత్తం శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిలం రామానుజ జీయర్ స్వామి వారి శ్రీ హస్తములతో శ్రీ ఐశ్వర్య లక్ష్మి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణమునకు భూమి పూజ (శంఖుస్థాపన) చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కె.శ్రీనివాసరావు, కె.వి. భానోజీరావు, కె.చంద్రశేఖర్, వి.తాతాజీ, ప్రసాద్ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శ్రీమాన్ ముప్పిరాల అనంతాచార్యులస్వామి వారి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పురాణం శేషాచార్యులు, మనోజ్‌కుమార్ ఆచార్యుల వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశేష భక్త జనులు, కలిగొట్ల వారి కుటుంబ సభ్యులు, ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం

భీమునిపట్నం, మార్చి 18, ప్రభాతవార్త
ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం మార్చి 20న పురస్కరించుకొని నోటి పరిశుభ్రతపై వారోత్సవాలను ప్రభుత్వ ఆసుపత్రి దంతవైద్య నిపుణులు డా.డి.సిద్ధార్థ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఈ సంవత్సరం డబ్ల్యుహెచ్ఓ నినాదమైన బీప్రౌడ్ ఆఫ్ యువర్ మౌత్ (మీ నోటిని గురించి గర్వపడండి, నోటి పరిశుభ్రత, బ్రషింగ్ టెక్నిక్స్, ఆహారపు అలవాట్లు గురించి సవివరంగా తెలియజేశారు. విద్యార్థినులకు దంతవైద్య పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు చురుకుగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. నోటి పరిశుభ్రత అలవాట్లు మొత్తం ఆరోగ్యంపై శాశ్వత ప్రభావం చూపుతాయని, క్యాన్సర్ సంబంధిత వ్యాధులు కూడా సోకే ప్రమాదం ఉందని డా.డి.సిద్దార్థ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది వై.మీనాక్షి, కో-హెచ్ కౌన్సిలర్ ఆర్.సత్యవతి, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి గణపతిలో రక్తదాన శిబిరం




ఆనందపురం, మార్చి 18 ప్రభాతవార్త
ఆనందపురం మండలం గిడిజాల సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో లైన్స్ బ్లడ్ బ్యాంక్ సహకారం, ఓఎస్‌జి ఫౌండేషన్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 114 మంది రక్తదానం చేశారు. కళాశాల చైర్మన్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ జీవి ప్రదీప్ వర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎల్.మహేష్ మాట్లాడుతూ విద్యార్థులతో స్వచ్ఛంద రక్తదానం చేయడం చేయించడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులను కొనియాడారు. 18 సం.ల నుంచి 60 ఏళ్ల వయసు వరకు రక్తదానం చేయచ్చని దీని వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల పాత రక్తం పోయి కొత్త రక్తం ఉత్పత్తి చెందుతుందని వివరించారు. రక్తదానం చెయ్యకుంటే శరీరంలో మురుగునీరు వలే మారుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఓఎస్‌జి ఫౌండేషన్ వారిని లైన్స్ బ్లడ్ బ్యాంక్ వారిని అభినందించారు.

## గోస్తని పాఠశాలలో ఫేర్వెల్ ఫంక్షన్ వేడుకలు




పద్మనాభం, మార్చి 18 ప్రభాతవార్త
పద్మనాభం మండలంలో ఉన్న గోస్తని పాఠశాలలో శనివారం ఫేర్వెల్ ఫంక్షన్ వేడుకలు గోస్తని స్కూల్ వ్యవస్థాపకులు కాళ్ళ సూరిబాబు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో 2022-2023 సంవత్సరంకు చెందిన పదవ తరగతి విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను కనబరిచి పద్మనాభ మండలంలో మొదటి స్థానాన్ని సంపాదించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. స్కూల్ కరస్పాండెంట్ కాళ్ల సూర్య వరలక్ష్మి హెడ్మాస్టర్ ములపర్తి పైడ్రాజు విద్యార్థులను పరీక్షలు బాగా వ్రాయాలని ఆశీర్వదించారు. ఫేర్వెల్ ఫంక్షన్‌లో భాగంగా చిన్నారులు నృత్య గీతాలతో అలరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభంలో తెలుగుదేశం పార్టీ భారీ విజయోత్సవ ర్యాలీ



పద్మనాభం మార్చి 18 ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుడు ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో వేపాడ చిరంజీవి రావు గెలిచిన సందర్భంగా మండలంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు మండలంలోని ఉన్న 22 పంచాయితీల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కార్యకర్తలు అందరూ ర్యాలీగా పద్మనాభం జంక్షన్ వరకు చేరుకొని జంక్షన్‌లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిరావు అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం నినాదాలతో మార్మోగించి ఈ విజయ స్ఫూర్తితో 2024లో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి సరికొత్త పాలనకు నాంది పలకాలని బాణాసంచాను కాల్చి స్వీట్లు పంచి అంబరాన్ని తాకిన సంబరాలను కార్యకర్తలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మి మాజీ జడ్పిటిసి కసిరెడ్డి దాము మాజీ ఎంపిటిసి ఆవాల గంగరాజు తుని వలస మాజీ సర్పంచ్ ఆర్ఏఎన్ మూర్తి పద్మనాభ మాజీ సర్పంచ్ రామసింగి సన్యాసిరావు రేవిడి మాజీ సర్పంచ్ పి.అప్పలనాయుడు వెంకటాపురం సర్పంచ్ కర్రి రమణ గెద్ద ప్రసాద్ మజ్జి నందేశ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కెవి సత్యనారాయణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కే సుమంత్ నాయుడు కే ఎర్రి నాయుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలవినాయక ఆలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు



నర్సీపట్నం మార్చి 18 ప్రభాతవార్త
నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్లో వెలిసిన శ్రీబాలవినాయకుని దేవాల యంలో సిసి కెమెరాలను దేవాదాయ శాఖ ఏర్పాటు చేసింది. వినాయకుడి ఆలయం ఎండోమెంట్ పరిధిలోకి వెళ్లిన తర్వాత ఆలయ కమిటీ చైర్ పర్సన్ దేవత అరుణ ఆధ్వర్యంలో అభివృద్ధి చేశారు. పెరిగిన భక్తుల రద్దీ దృష్ట్యా ఆరు కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఈఓ సాంబశివరావు తెలిపారు. కెమెరాల నిర్వహణ బాధ్యతను ఆలయ ప్రధానార్చకులు గణేష్ చూస్తారన్నారు.

## చీడికాడలో దేశం ఆనందోత్సవాలు

### వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి తొలిమెట్టుగా ఎమ్మెల్సీ ఫలితాలు



మాడుగుల మార్చి 18 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేపాడ చిరంజీవిరావు గెలుపొందడంతో చీడికాడ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మండల అధ్యక్షులు చిన్ననాయుడు ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు హాజరై మాట్లాడుతూ గాడితప్పిన రాష్ట్రాన్ని కాపాడటం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారన్నారు. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాదించిందని ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ శ్రేణులు పడిన కష్టానికి తగిన ఫలితం లభించిందని అన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని డ్రామాలు వేసినా తూర్పు రాయలసీమ ప్రజలు కూడా కర్ర కాల్చి వాత పెట్టారన్నారు. చివరకు సీఎం జగన్ రెడ్డి సొంత జిల్లా కడప ఉన్న పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో పోటీ నువ్వా నేనా అన్నట్టుగా సాగుతోందని అక్కడ కూడా విజయం చివరికి టీడీపీదేనన్నారు. రాష్ట్రంలోని 108 నియోజకవర్గాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది అని ఈ ఫలితాలు వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయానికి తొలిమెట్టు అని అన్నారు. వైసీపీ సాగిస్తున్న అరాచక పాలనకు చెంపపెట్టుగా 108 నియోజక వర్గాల్లోని విద్యావంతులు తమ తీర్పును స్పష్టంగా ఇచ్చారన్నారు. అగమ్య గోచరంగా మారిన రాష్ట్ర భవిష్యత్తును కాపాడటం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమనే నిర్ణయానికి ప్రజలు వచ్చారనే విషయం ఈ ఫలితాలతో స్పష్టమవుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం అంకితభావంతో కష్టపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చిటికెడు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగుల పాలకేంద్రం వద్ద పశు విజ్ఞాన బడి

మాడుగుల మార్చి 18 ప్రభాతవార్త



మాడుగుల పాలకేంద్రం వద్ద శనివారం పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం, ఎండాకాలంలో పశువుల సంరక్షణ, సంపూర్ణ మిశ్రమ దాణా, వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవల గురించి పాడి రైతులందరికీ మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు అవగాహన కల్పించారు. తీవ్రమైన ఎండల వల్ల పశువులు అధికవేడి, తాపానికి గురై ఉత్పాదక శక్తి కోల్పోవడమే కాకుండా కొన్ని సందర్భాలలో మరణం కూడా సంభవించే ప్రమాదముందని తెలుపుతూ ముందు జాగ్రత్త దృశ్య తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఎండాకాలం దృష్ట్యా పశువులను వీలైనంత వరకు ఉదయం, సాయంత్రం మాత్రమే మేతకు బయటకు వదలాలనీ సూచించారు. వీలైనంత ఎక్కువగా పచ్చి మేత అందించాలన్నారు. పాకలు, కొట్టాలు షెడ్ చుట్టుపక్కల నీడనిచ్చే చెట్లను పెంచాలనీ, తగినంత పరిశుభ్రమైన చల్లని త్రాగు నీరు అందించాలని ప్రతి పశువుకు రోజుకు 60 నుంచి 70 లీటర్ల నీరు అందించాలన్నారు. పాడి పశువు తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962కి ఫోన్ చేసిన వెంటనే పశువుల అంబులెన్స్ పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్య సేవలు అందించే సౌకర్యాన్ని పాడి రైతులందరు వినియోగించుకోవాలని సూచించారు. విశాఖ డైరీ పాలకేంద్రం అద్యక్షులు రావెలపూడి సూరిబాబు, వేతన కార్యదర్శి గండి జోగి నాయుడు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల స్థలాలను పరిశీలించిన అధికారులు



ఎస్.రాయవరం మార్చి 18 ప్రభాతవార్త

మండలంలో గల భీమవరం గ్రామంలో హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం హౌసింగ్ డేగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణం చేపట్టాలని ఉగాది నాటికి ప్రతి ఒక్కరు కనీసం పునాది వరకు అయినా ఇంటి పనులు మొదలుపెట్టాలని లేని పక్షంలో వారి పేరును తొలగించి అర్హులైన వారికి ఆ పట్టాని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణం చేపట్టని వారికి నోటీసులు జారీ చేయమని స్థానిక అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రికల్ ఏఈతో మాట్లాడుతూ ప్రతి జగనన్న ఇళ్ల స్థలాల వద్ద విద్యుత్ స్తంబాలు వేయాలని విద్యుత్ లైన్లు ఇచ్చే ఏర్పాటు త్వరగా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాదారులు మాట్లాడుతూ హౌసింగ్ స్కీమ్ యొక్క రుణాలు ఇంకా జమచేయలేదని, ఆర్థిక ఇబ్బందులవల్ల ఇంటి నిర్మాణం ఆలస్యమవుతున్నదని తెలుపగా, బ్యాంక్ అకౌంట్, ఆధార్ ఈ కేవైసీ లాంటి వాటిల్లో ఏమైనా తప్పులు ఉంటే సవరించుకోవాలని ఇప్పటికి చాలామంది లబ్ధిదారులకు రుణాలు వారి వారి అకౌంట్‌లకు జమ చేయడం జరిగిందని, ఇంకా అటువంటి సమస్యలు ఉన్నట్లయితే జగనన్న ఇళ్లకు సంబంధించిన లాగిన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆ వెబ్సైటులో మీ వివరాలు సరి చేసుకుని అధికారులకు తెలిపితే రుణాలు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈవోఆర్డి సత్యనారాయణ,వెలుగు ఎపిఎం శివకుమార్, ఎలక్ట్రికల్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రసంగం



పాడేరు, మార్చి18,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రసంగించారు. ఈ ప్రసంగంలో సంపూర్ణ పోషణ ప్లస్ పథకం, అలాగే గిరిజన ప్రాంతాలలో అవసరమైన చోట అంగన్వాడీ బిల్డింగ్స్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు.

## రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు చోడవరం విద్యార్థులు

చోడవరం మార్చి 18 ప్రభాతవార్త



చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద ఉచితంగా యోగ విద్యను అభ్యసి స్తున్న వివిధ వయసు విభాగాలలో గల 11 మంది విద్యార్థులు ఆదివారం తూర్పు గోదావరి జిల్లా నరసాపురంలో జరగనున్న రాష్ట్ర యోగ పోటీల్లో పాల్గొనేందుకు శనివారం తరలి వెళ్లారు. వారిలో కే హరి కిరణ్ పి వెన్నెలశ్రీ, పి లయ వర్ధన్, పి పవన్ కుమార్, విహరి దుర్గ,పి క్రాంతి సాగర్, జి హేమంత్ శ్రీను, పి హరీష్, వి పూర్ణచంద్రరావు, పి సాయి సుధీర్, పి నిఖిల్ ఉన్నారు. ఈ11 మంది విద్యార్థులు ఆదివారం వెస్ట్ గోదావరి జిల్లా నరసాపురంలో జరగబోయే రాష్ట్ర యోగ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రవ్యాప్తంగా చోడవరానికి మంచి పేరు తీసుకురావాలని యోగ గురు పుల్లేటి సతీష్ కోరారు.

## శ్రీరామ్మూర్తి మాస్టర్ మృతికి వాకర్స్ సంతాపం



చోడవరం మార్చి 18 ప్రభాతవార్త

విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో గాయపడి విశాఖలో చికిత్స పొందుతున్న స్వచ్ఛంద ఉపాధ్యాయుడుమండల శ్రీరామ్మూర్తి శనివారం మృతిచెందారు. 75 ఏళ్ల వయసుగల ఈయన ఈనెల మూడో తేదీ ఉదయం 8 గంటల సమయంలో తన నివాసమైన చోడవరం కోపరేటివ్ కాలనీ నుంచి తన స్కూటీపై చీడికాడ మండలం జి కొత్తపల్లి గల మండల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛందంగా క్లాసులు చెప్పటానికై వెళ్తుండగా మార్గం మధ్యలో దామనాపల్లి దాటిన తర్వాత గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన వాహనాన్ని గుద్ది అక్కడి నుండి వెళ్లిపోగా శ్రీరామ్ మూర్తి మాస్టారు రోడ్డుపై పడిపోగా తలకి బలమైన గాయంతో రక్త స్రావమయ్యింది. దీంతో అందిన సమాచారం మేరకు చోడవరం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే విశాఖలో చికిత్స పొందుతున్న మాస్టారు శనివారం మృతిచెందారు. దీంతో ఆయన స్వగ్రామమైన చీడికాడ మండలం జి కొత్తపల్లిలో శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. చోడవరం వాకర్స్ క్లబ్ సభ్యుడైన శ్రీరామ్మూర్తి మృతి పట్ల వాకర్స్ క్లబ్ తీవ్ర సంతాపం తెలియజేసింది. మాస్టారు పదవి విరమణ చేసిన తర్వాత చోడవరంలో సరిపడినప్పటికీ తన స్వగ్రామానికి ఏదో చేయాలన్న తపనతో ఆ గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద ఉపాధ్యాయునిగా పనిచేస్తూ విద్యార్థులకు ఉచితంగా బోధనలు అందిస్తూ తన సేవా నిరతిని చాటుకుంటూ గ్రామస్తులు మన్ననలు పొందుతున్న తరుణంలో మాస్టర్ అకాల మరణం తీరని లోటని కొత్తపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా శ్రీ రామ్మూర్తి మాస్టారు తన మరణానంతరం కళ్ళను ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు దానంగా అందిస్తున్నట్టు ప్రకటించారు. శ్రీరామమూర్తి మాస్టర్ మృతి పట్ల చోడవరం వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబుతో పాటు క్లబ్ సభ్యులు సంతాపం తెలియజేశారు.

## ఆర్థికంగా సహకరించి ఆదుకున్నారు




చోడవరం మార్చి 18 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన గేటు ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బుచ్చయ్యపేట మండలం రాజం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఆర్థికంగా సహకరించి తన కుమారుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాజం గ్రామానికి చెందిన న్యాయవాది జి ఓం వరప్రసాద్ చెప్పారు. వారికి పత్రిక ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రానికి సింధూర గ్రామానికి చెందిన భూస్వామి కరటూరి వెంకటేశ్వరరావు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారని, అలాగే ప్రస్తుతం అనకాపల్లిలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గంధం సత్యనారాయణ రూ.20వేలు, రాజం గ్రామానికి చెందిన తెగల అచ్చిరాజు రూ.10వేలు తన కుమారుల ఉన్నత విద్యలకు ఆర్థిక సహాయం అందించారని చెబుతూ తన కుమారులు ఉత్తమ ర్యాంకులు సాధించడానికి పరోక్షంగా కారకులైన దాతలకు న్యాయవాది ధన్యవాదాలు తెలియజేశారు.

## గృహ నిర్మాణాలు పరిశీలించిన ప్రత్యేక అధికారి

మాడుగుల మార్చి 18 ప్రభాతవార్త



మాడుగుల మండలంలో మండల ప్రత్యేక అధికారి శనివారం పలు చోట్ల జరుగుతున్న జగనన్న కాలనీ నిర్మాణ పనులను పరిశీలించారు. హౌసింగ్ డే సందర్భంగా ఆయన ఇల్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులు లబ్ధిదారులతో చర్చించారు. ఉగాది నాటికి అనుకున్న లక్ష్యం సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాడుగుల రామచంద్రపురం వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీ, మోదమొమ్మ కాలనీలో గల ఇల్లు నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న రైతు ఉత్పత్తి కేంద్రం కలెక్షన్ కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే తులసి కళ్యాణ మండపం వద్ద నిర్మించి తలపెట్టిన కోల్డ్ స్టోరేజ్ స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మీనా కుమారి, హౌసింగ్ అధికారులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే



అరకులోయ, మార్చి 18 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ డే పార్టీని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్ లేకుండా సోదర భావంతో మెలగాలని ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ చేసే ఇటువంటి పార్టీలను సాంప్రదాయంగా చేసుకోవడం బాగుందాన్నారు. విద్యార్థులెంతో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. కార్యక్రమంలో కళాశాలల వైస్ ప్రిన్సిపాల్స్ కె.పద్మలత, పి.చలపతి రావు, ఎన్ఎస్ఎస్ పిఒలు, పి. నాగబాలు, వై.విజయలక్ష్మి, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, ఎవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, పి.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, జి.గోవిందరావు, బి.గురయ్య, బి.సూరిబాబు, వి.శంకరరావు, ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, జి.సంధ్య, ఎస్.అన్నపూర్ణ, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల సమావేశం



పిఎం పాలెం, మార్చి 18 ప్రభాతవార్త

బిల్ జంక్షన్ జగదాంబ జీవీఎంసీ హాల్లో ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల సమావేశం జరిగింది. ఈ సమన్వయ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజర్ ప్రసవాలు, సాధ్యమైనంత తక్కువ చేయాలని, సహజ ప్రసవాలు చేయాలని, మలేరియా, గుర్తింపు వ్యాధులు రిపోర్ట్స్ ప్రతీనెల పంపిచాలని కోరారు. డా.జీవన్‌రాణి మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు చేసే రిపోర్ట్స్ ప్రతీనెల పంపాలని తెలిపారు. బి.నాగేశ్వరరావు జిల్లా వీడియా అధికారి మాట్లాడుతూ ఐఈసి బోర్డు, పారస్టర్స్‌లు పెట్టాలని తెలిపారు. డిఎంఒ మణి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, సీజనల్ వ్యాధులు రిపోర్ట్స్ పంపాలని, టిబి ఎయిడ్స్ వ్యాధుల గురించి రిపోర్ట్స్ పంపాలని తెలిపారు.

## శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకర్‌రావు సేవలు ప్రసంశనీయం

పిఎం పాలెం, మార్చి 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎంతో పేరు గాంచిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వేపగుంట విశాఖపట్నం వ్యవస్థాపకులు లేటు ఆత్మకూరి శంకరరావు 11వ వర్థంతిని ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరి కృష్ణకుమార్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ శంకరరావు కుమారుడు తండ్రి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఆసుపత్రి ఉద్యోగులు డాక్టర్లు శంకర్ రావు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ సంస్థ పురోభివృద్ధికి నాణ్యమైన కంటి వైద్యం అందించడంలో సమాజంలో మంచిపేరు తెచ్చుకోవాలని శ్రీకృష్ణకుమార్ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి పేద ప్రజలకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో చేస్తున్న ఉచిత సేవలను ఆయన ఎంతగానో కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.రాధాకృష్ణన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శన

పీఎం పాలెం, మార్చి 18 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 19న సాయంత్రం 6గం.కు శ్రీ విజయ నృత్య కళాక్షేత్రం విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథరెడ్డి తెలిపారు.

## 76 శాంపిల్స్‌లో కొవిడ్ ఎక్స్‌బిబి.1.16 వేరియంట్

### భారత్‌లోనే ఈ వేరియంట్ ప్రాబల్యం ఎక్కువ: ఇన్సాకాగ్ నివేదిక



**న్యూఢిల్లీ,మార్చి 18:** కొవిడ్‌నుంచి వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లు ఇపుడు భారత్‌ను కలవరపెడుతున్నాయి. కొవిడ్ ఎక్స్‌బిబి.1.16 వేరియంట్‌ను సేకరించిన 76 శాంపిల్స్‌లో గుర్తించినట్లు ఇన్సాకాగ్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కర్ణాటకలో 30, మహారాష్ట్రలో 29, పుదుచ్చేరిలో ఏడు, ఢిల్లీలో ఐదు, తెలంగాణలో రెండు, గుజరాత్‌లో ఒకటి, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకటి, ఒడిశాలో ఒకటి చొప్పున నమోదయినట్లు ఇండియన్ సార్స్‌కోవ్2 జెనోమిక్స్ కకన్సార్టియమ్ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఈ ఏడాదిజనవరినుంచేభారత్‌లో ఈ కొత్తవేరియంట్‌ను గుర్తించారు. సేకరించిన రెండుశాంపిల్స్‌లో ఈ వేరియంట్ ఉన్నట్లు తేలింది. అలాగే ఫిబ్రవరిలో 59 శాంపిల్స్‌లో ఈ వేరియంట్‌వైరస్ ఉందని ఇన్సాకాగ్ నివేదికల్లో తేటతెల్లం అయింది. మార్చినెలలో 15 ఎక్స్‌బిబి 1.16 వేరి యంట్‌లను గుర్తించినట్లు ఈ విభాగంప్రకటించింది. కొడివ్ కేసులు ఇటీ వలి కాలంలో ఈ వేరియంట్ వల్లనే పెరిగినట్లు చెపుతున్నారు. ఎయిమ్స్ మాజీ అద్యక్షుడు డా.రణదీప్ గులేరియా మాట్లాడుతూ కొవిడ్‌కేసులు ఈ వేరి యంట్ వల్లనే పెరుగుతున్నాయని, ఇక ఇన్‌ఫ్లుయేంజా కేసులు హెచ్3ఎన్2 వల్ల పెరుగుతున్నట్లుప్రకటించారు. ఈ రెండింటికీ కూడా కొవిడ్ కట్టడిప్రమాణాలను విధిగా పాటించాల్సిందేనని వాటివల్లనే కొంత తగ్గుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతంకేసుల తీవ్రత అంతగా లేదని, భయపడాల్సిన అవసరం లేదని శ్వాసకోసవ్యాదులు, స్లీప్ మెడిసిన్‌డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ ఎయిమ్స్ డైరెక్టర్ అయిన రణదీప్‌గులేరియా తెలిపారు. ఈవేరియంట్‌ను ఇపుడు 12 దేశాల్లో గుర్తించారని ఎక్కువకేసులు భారత్‌లోను ఆ తర్వాత అమెరికా, బ్రూనై, సింగపూర్, బ్రిటన్‌లలో గుర్తించినట్లు తెలిపారు. భారత్‌లో 281 శాతం ఈకేసులుపెరిగాయని, 17శాతం కేసుల్లో గడచిన రెండువారాల్లో మరణాలు సంభవించినట్లు చిన్నపిల్లల వైద్యఅకాడమీ కన్వీనర్ విపిన్ ఎం వశిష్ట తెలిపారు. కాగా గడచిన 24 గంటల్లో కొవిడ్‌కేసులు 800వరకూ పెరిగాయి. 126 రోజుల తర్వాత శనివారం కేసులు ఒక్కసారిగాపెరిగి క్రియాశీలకేసులు 5389కి చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది.

## చిరుధాన్యాలతోనే ఆహారభద్రత సవాళ్లకు పరిష్కారం




న్యూఢిల్లీ, మార్చి 18:

ఆహారభద్రత సవాళ్లను అధిగమిం చేందుకు చిరుధాన్యాలు ఎంతో సహకరిస్తాయని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పోషక విలువలున్న చిరు,తృణధాన్యాలను అభివృద్ధి చేసేందుకు వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు మరింతగా శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచ చిరుధాన్యాల సద స్సును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల అభివృద్ధికి భారత్ చేసిన కృషికి ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించిందని, ఐక్య రాజ్యసమితి 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవ త్సరం'గా ప్రకటించిందని ఆయన గుర్తుచేసారు. చిరుధా న్యాలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు ఈ తృణ ధాన్యాల ఉత్పత్తిని ప్రపంచ వ్యాప్తంగా ఒక ఉద్యమంగా ప్రచారం నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రతికూల వాతా వరణంలో కూడా చిరుధాన్యాలు సులువుగా వృద్ధిచెం దుతాయని, ఎలాంటి ఎరువులు రసాయనాలు లేకుం డానే పండించవచ్చని ప్రధాని పేర్కొన్నారు. భారత్‌లోని చిరుధాన్యాల మిషన్ దేశంలోని 2.5 కోట్ల సన్న చిన్నకారు రైతులకు ప్రయోజనకారి అవుతున్నదని గుర్తు చేసారు. జాతీయస్థాయి ఆహార ఉత్పత్తుల్లో చిరుధా న్యాలు ఐదునుంచి ఆరుశాతం వాటాతో ఉన్నాయని, ఈ వాటాను మరింతగాపెంచేందుకు వ్యవసాయ రంగ శాస్త్ర వేత్తలు మరింతగా శ్రమించాలని సూచించారు. ప్రభుత్వం ఇందుకోసం ఆహారశుద్ధిరంగాన్ని ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం అంటే పిఎల్ఐ స్కీంలో చేర్చిందని అన్నారు. చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తులను ఎక్కువ తయారీకి ఈపరిశ్రమలకు ఈ ప్రయోజనాలు ఎంతో దోహదకారి అవుతాయన్నారు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాలు లేదా తృణధాన్యాలు పోషక విలువలున్న ఆహారాన్ని ప్రజలకు అందించగలు గుతున్నాయన్నారు. భారత్‌ప్రతిపాదించిన చిరుధాన్యాల సంవత్సరం ప్రకటనను ప్రపంచంలోని 72 దేశాలు మద్దతిచ్చాయని, ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిదుల సభ 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. రాగులు, సజ్జ, జొన్నలు వంటి వాటితోపాటు వివిధ రకాల చిరుధాన్యాలు భారత్‌లో విస్తారంగా సాగవుతున్నాయన్నారు. భారత్‌లో ప్రస్తుతం 170 లక్షల టన్నుల చిరుధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నారని, ఆసియాలో 80శాతం, ప్రపంచ ఉత్ప త్తుల్లో 20శాతం వాటాతో ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తం గా చిరుధాన్యాల దిగుబడులు హెక్టారుకు 1229 కిలో లుగా ఉన్నాయని, అదే భారత్‌లో అయితే హెక్టారుకు 1239 కిలోలు ఉందని మోడీ చెప్పారు. ఈసందర్భంగా ప్రధాని ఒక తపాలా బిళ్లతోపాటు, 75 రూపాయల కరెన్సీ నాణేన్ని కూడా విడుదలచేసారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా వేరియంట్లు

### 68.24కోట్లకుపెరిగిన బాధితులు

### 68.18 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మార్చి 18:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు కొత్తకొత్తవేరియంట్లతో మళ్లీప్రభలుతున్నాయి. ఇన్‌ఫ్లుయేంజా వైరస్, ఇటు కరోనా ఎక్స్‌బిబి వేరి యంట్లుప్రపంచాన్ని మరోసారి ఆందోళనలతో ముంచెత్తుతున్నాయి. శని వారం నాటికి ప్రపంచదేశాల్లో 68.24 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.18 లక్షలమంది చనిపోయారు. మరో 40,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికాలో 12.52 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.17 లక్షలమందిచనిపోయారు. మరో 7427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.07 కోట్లకుపైగా నమోదుకాగామరో 28.97 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమందిచనిపోయారు. మరో 10,179 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,66,605 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,622 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,66,997 మంది వైరస్ తీవ్రతతో ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికిపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటివరకూ 26,245 మంది మృతిచెందారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,906మంది ఇప్పటికీ ఆసు పత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.

## పాక్ మాజీ ప్రధాని ఇంట్లోకి చొరబడిన పోలీసులు


### లాఠీఛార్జి, పది మందికి గాయాలు, 30 మంది అరెస్టు



**లాహోర్, మార్చి 18:** అవినీతిఆరోపణల అభియోగాలపై విచారణ ఎదు ర్కొంటున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు వెళ్లిన సమ యంలో పోలీసులు ఆయన ఇంట్లోకి ప్రవేశించారు. ఖాన్ సతీమణి బుష్రా బేగమ్ ఆసమయంలో ఇంట్లోనే ఉన్నారు. పోలీసులు బారికేడ్లను తొలగించి గేట్లను బద్దలుకొట్టుకుని ఇంట్లోకి ప్రవేశించారని ఇమ్రాన్ మద్దతుదారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో కనీసం పది మంది పటిఐ కార్యకర్తలు తీవ్ర గాయాలపాలయ్యారు. మరో 30 మందికిపైగా అరెస్టు అయ్యారని పిటిఐ ప్రకటించింది. తన సతీమణి ఒంటరిగా ఉంటున్న సమయంలో పంజాబ్ పోలీసులు తన జమాన్‌పార్క్ ఇంటిపై దాడిచేసారని ఇమ్రాన్ ట్వీట్ చేసారు.ఏ చట్టం పరిధిలో పోలీసులు ఇలా వ్యవహరించారని ప్రశ్నించారు. పరారీలో ఉన్న నవాజ్‌షరీఫ్‌ను అధికారంలోకి తెచ్చేందుకు క్విడ్‌ప్రోకో ఒప్పందం జరిగిందని, ఈ లండన్ ప్లాన్ ప్రకారమే పోలీసులు దాడులకు పూనుకుంటున్నారని ఆయన తన ట్వీట్‌లో విమర్శించారు. ఇమ్రాన్‌ను అరెస్టుచేసేందుకు పోలీసులు చేసిన యత్నాల్లో పిటిఐ మద్దతుదారులకు పోలీసులకు గడచిన కొద్దిరోజులుగా తీవ్ర స్థాయిలో ఘర్షణలు చెలరేగు తున్న సంగతి తెలిసిందే. అంతకుముందు ఈవారంలో సెక్యూరిటీ దళాలు భాష్పవాయుగోళాలు, జలఫిరంగులను ఖాన్ మద్దతుదారులపై ప్రయోగించారు. అరెస్టును అడ్డగించేందుకు జమాన్‌పార్క్ నివాసం చుట్టూ మోహ రించడంతో పోలీసులకు పిటిఐ మద్దతుదారులకు తీవ్ర ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఇస్లామాబాద్ హైకోర్టు ఖాన్‌పై జారీ అయిన నాన్‌బెయిలబుల్ అరెస్టు వారంట్లను రద్దుచేసింది. ఆయనపై నమోదయిన అభియోగాలను సవాల్ చేసేందుకు జిల్లాకోర్టుకు హాజరయ్యేం దుకు అవకాశం ఇవ్వాల్సిందేనని అభి ప్రాయపడింది. విదేశీ ప్రముఖులనుంచి అందిన ఖరీదైన గిఫ్ట్‌లను తక్కువధరలకు తోషాఖానానుంచి పొంది అధిక ధరలకు విక్రయించారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. 2018 నుంచి 2022వరకూ ప్రధానిగా ఉన్న కాలంలో ఖాన్‌కు ఖరీదైన బహుమతులు అందాయి. విచారణలోభాగంగా ఇమ్రాన్ న్యాయవాది హైకోర్టుకుతమ క్లయింట్ విధిగా హాజరవుతారని అండర్ టేకింగ్ ఇచ్చారు. 2022 నవంబరులో ప్రచారంలో ఉండగానే ఇమ్రాన్ ఖాన్‌పై కాల్పులు జరిగి గాయపడిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనంతగా తన ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని ఈసందర్భంగా ఇమ్రాన్‌ప్రకటించారు. అవిశ్వాసం ఓటుతో ఇమ్రాన్ ఉద్వాసనకు గురయిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఆయనపై డజన్లకొద్దీ కేసులు కూడా నమోదయ్యాయి. ఓవైపు పొలిటికల్ డ్రామా మరోవైపు ఆర్థిక సంక్షోభం వంటి వాటితో ఇపుడు పాకిస్థాన్ అతలాకుతలం అవుతున్న సంగతి తెలిసిందే. ఐఎంఎఫ్‌నుంచి బెలయిలౌట్ ప్యాకేజి అందకపోతే పాకిస్తాన్ మరింత సంక్షోభంలోకి వెళుతున్నదనడంలో సందేహంలేదు.


## ఏప్రిల్ 1కన్నా ముందు పాఠశాలలు తెరవొద్దు

### సిబిఎస్ఇ బోర్డు హెచ్చరిక



**న్యూఢిల్లీ, మార్చి 18:** ఏప్రిల్ 1కన్నా ముందు పాఠశాలల్ని ఎట్టి పరిస్థి తుల్లోనూ తెరవొద్దని సిబిఎస్ఇ బోర్డు హెచ్చరించింది. 10, 12 తరగతులకు విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే క్లాసులు ప్రారంభి స్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఈ హెచ్చరికలు జారీ చేసింది. 'విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొన్ని సిబిఎస్ఇ పాఠశాలలు క్లాసులు ప్రారంభిస్తున్నాయని మా దృష్టికి వచ్చింది. నిర్దేశించిన సమయంకంటే ముందే సిలబస్ పూర్తి చేయడానికి ప్రయత్నించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోంది. దాంతో, వాళ్లు తీవ్ర ఆందోళనకు గురవుతారు. ప్రశాంతంగా నేర్చుకోలేర్లు అని సిబిఎస్ఇ కార్యదర్శి అనురాగ్‌త్రిపాఠి పేర్కొన్నారు. జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, వ్యాయామం, సామాజిక సేవ, తదితర బోధనేతర అంశాలపై దృష్టి సారించేందుకు విద్యార్థులకు తగినంత సమయం ఇవ్వడం లేదని అనురాగ్‌త్రిపాఠి గుర్తు చేశారు. సిబిఎస్ఇ అనుబంధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు..బోర్డు జారీ చేసిన షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాల్సిందే. ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు సిబిఎస్ఇ నిర్దేశించిన షెడ్యూల్ యథాతథంగా అమలు చేయాల్సిందేనని బోర్డు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 10, 12 తరగతుల విద్యార్థులకు ప్రస్తుతం బోర్డు పరీక్షలు జరుగుతున్నాయి.పదోతరగతి పరీ క్షలు మార్చి 21న,12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 5న ముగియనున్నాయి.

# 'భోళాశంకర్'లో ప్రత్యేక పాత్ర



మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్.. ఈ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామ బ్రహ్మం సుంకర అత్యంత భారీగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. తమన్నా హీరోయిన్, కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సిస్టర్ పాత్రలో నటిస్తోంది.. కాగా నటుడు సుశాంత్ ఈచిత్రంలో చాలా ప్రత్యేకమై లవర్‌బాయ్ తరహా పాత్రలో నటిస్తున్నట్టు మేకర్స్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సుశాంత్ పుట్టిన రోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలిపారు. సుశాంత్ లీడ్ రోల్‌సతోపాటు ఇతర హీరోల సినిమాల్లో కీలకపాత్రలను ఎంపిక చేసుకుంటున్నారు. ఈచిత్రంలో సుశాంత్ పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. క్రియేటివ్ కమర్షియల్స్ తో కలిసి అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది..

# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం' ఫస్ట్‌సింగిల్

'నాంది' మూవీతో కమర్షియల్ హిట్ అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ మూవీ ఉగ్రం..తో వస్తున్నారు. అల్లరి నరేష్‌ను ఫెరోషియస్ పోలీస్‌గా చూపించిన ఉగ్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



ఈచిత్రం ఫస్ట్ సింగిల్ దేవేరి..ను మార్చి 19న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. వర్షం పడుతుండగా అల్లరి నరేష్, మిర్నా బైక్‌పై కూర్చొని ఉన్న అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను చూస్తుంటే దేవేరి ఒక అందమైన రొమాంటిక్ మెలొడీ అన్పిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఉగ్రంను షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. తూమ్ వెంకట్ కథ అందించారు.. అబ్బూరి రవి డైలాగులు రాశారు. ఈ ఏడాది వేసవిలో సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నారు.

# ప్రేక్షకుల ముందుకు 'హెబ్బులి'


ఎం మోహన శివకుమార్ సమర్పణలో సిఎంబి ప్రొడక్షన్స్ పతాకంపై కిచ్చ సుదీప్, అమలాపాల్ జంటగా ఎస్‌కృష్ణ దర్శకత్వంలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ హెబ్బులి.. ఈచిత్రం కన్నడలో విడుదలై మంచి హిట్ అందుకుంది.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా



తెలుగులో ఈనెల 31న గ్రాండ్‌గా విడుదల కానుంది.. నిర్మాత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీకెన్సులు, రొమాంటిక్ యాంగిల్‌లో కూడిన మంచి కమర్షియల్ ఓరియెంటేషన్ కంటెంట్ ఉందన్నారు.కన్నడలో విడుదలై పెద్ద సంచలన విజయం సాధించిదని తెలిపారు. ఇపుడు తెలుగులో విడుదల చేస్తున్నామని అన్నారు. ఈనెల 31న తెలుగులోగ్రాండ్‌గా విడుదల చేస్తున్నామని తెలిపారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# దేవరాజ్ తనయుడు హీరోగా.. 'వైరం'

యువాన్స్ నాయుడు సమర్పణలో శ్రీఫ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి పిక్చర్స్ సంస్కృతి ప్రొడక్ష్, సర్తాక్ పిక్చర్స్ బ్యానర్పలై దేవరాజ్ తనయుడు ప్రణం దేవరాజ్ హీరోగా పరిచయం అవుతున్న ఈసినిమాకు సాయి శివం జంపాన దర్శకత్వంవ హిస్తున్నారు.. కె.మల్లికార్జున నిర్మిస్తున్న చిత్రం వైరం..టీజర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా సీనియర్



నటుడు దేవరాజ్, చంద్ర దేవరాజ్ చేతులమీదుగా శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి బ్యానర్‌లోగోను లాంచ్ చేశారు. బెనర్జీ, కాశీవిశ్వనాథ్ చేతులమీదుగా వైరం టీజర్‌ను విడుదల చేశారు. దేవరాజ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు తనను ఎంతాగానో ఆదరించారని, ఇపుడు వస్తున్న నాకుమారుడిని కూడ అదేవిధంగా ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు చెప్పిన కథ బాగా నచ్చిందన్నారు.. మేకర్స్‌కు మంచి పేరుతీసుకురావాలన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత జె.మల్లికార్జున, చిత్ర దర్శకుడు సాయి శివన్ జంపాన, చిత్ర హీరో ప్రణం దేవరాజ్, కోప్రొడ్యూసర్ అరిసిరాల కల్యాణ్ శాస్త్రి, నటుడు విన్ను మద్దిపాటి, కాశీ విశ్వనాథ్, బెనర్జీ, గరుడ రామ్, హీరోయిన్ మోనాల్ మాట్లాడారు.




# దిల్ రాజుసార్ అభినందనలు మర్చిపోలేనివి



దిల్ రాజు సారథ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. మార్చి 3న విడుదలైంది. మంచి హిట్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఈసందర్భంగా హర్షిత్, హన్షిత మాట్లాడుతూ, ఈ చిత్రం సక్సెస్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నామని అన్నారు.. ఏదైనా సరే కొత్తగా ట్రై చేయాలనేదే మా ప్రయత్నం అననఆనరు. వేణు కథ చెప్పినపుడు మన ఊరిలో జరిగే పరిస్థితులన్నీ గుర్తుకొచ్చాయన్నారు. గైడెన్స్ పాయింట్‌ఆఫ్ వ్యూలో రాజుగారు, శిరీష్‌గారు సలహాలు తీసుకునేవాళ్లమని కానీ ఫైనల్ నిర్ణయం మా ఇద్దరిదే అన్నారు. రాజుగారు చాలా సార్లు సినిమాను చూశారని, మా ఇద్దరినీ హత్తుకుని ఎంత గొప్ప సినిమా తీశారో మీకు తెలియటం లేదు. భవిష్యత్తులో మీరు ఎన్ని గొప్ప సినిమాలైనా తీయొచ్చు కానీ ఇది మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. మా బ్యానర్‌లో న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఎపుడూ సిద్ధమే అన్నారు. అందుకు ఓ టీం కూడ ఉందన్నారు.

# రాహుల్ సిప్లిగంజ్ 'ఓ సుందరి' పాట రిలీజ్



హిట్ చిత్రాలతోపాటు వెబ్‌సిరీస్‌ల్లోనూ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నవీన్ బేతగంటి దర్శకుడిగా మారి తెరకెక్కిం చిన చిత్రం రామన్న. యూత్ సిల్లీమాంక్స్ స్టూడియోస్ సమర్పణ లో ఫైర్‌ఫ్లై ఆర్ట్స్ పతాకంపై రూపొందిన ఈచిత్రానికి రజనీ నిర్మాత.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. చిత్రీకరణ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈమూవీపై ఇప్పటికే మంచి అంచనాలున్నా యి.. తాజాగా ఓలిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. అనిల్‌గేల, శ్రీకాంత్ అయ్యంగార్, తాగుబోతు రమేష్, రోహిణి తదితరులు నటిస్తున్నారు.

## నేను నా పట్ల దయతో ఉండను.



ప్రముఖ ఓటిటి జీ5 ఛానల్‌లో మార్చి 3నుంచి స్ట్రీమింగ్ అవుతున్న పీరియాడిక్ డ్రామా వెబ్‌సిరీస్. 'తాజ్ డివైడెడ్ బై బ్లడ్'.. ఈసిరీస్‌ను కాంటిలో పిక్చర్స్ రూపొందింది.. ఇందులో స్టార్ హీరోయిన్ ఆదితిరావు హైదరి ప్రధానపాత్రలో నటిం చారు. ఈ సిరీస్ గురించి అదితిరావు హైదరి చాలా ఆసక్తికరమైన విషయాలు వెల్లడిం చారు.. అనార్కలి పాత్ర నా దగ్గరకు వచ్చి నపుడు నేను చేయగలనా..అని ఆలోచిం చాను.. అయిదే దర్శకుడు నాపై నమ్మకం ఉంచినందుకు చాలా ఆనందం అన్పించింది.. ఆ సమయంలో నేను చేయనని చెబితే వారు ఒప్పుకునేలా లేరు కూడ.. మొగల్ ఈ ఆజామ్ కు భిన్నమైన కోణంలో ఈసినిమా చెప్పబడుతుందని వారు ఆ సమయంలో చెప్పారు.. అయితే కొందరు మధుబాలగారితో నన్ను ప్రేక్షకులు పోల్చి చూసుకుంటారు. కాబట్టి ఆలోచించుకో అని అన్నారు. నిజంగానే అలాంటి పోలికలను ప్రేక్షకులు చూస్తే వాటిని ఆశీర్వాదంగానే చూస్తాను. ఏపాత్ర అందరూ అనుకున్నంత సులభమైతే కాదు.. తెలుగులో నేను నటించిన సమ్మోహనం మూవీలోని పాత్రకూడ చాలా ఛాలెంజింగ్‌గా ఉండింది.. ఓ నటిగా దర్శకుడు ఏం అనుకుంటున్నారో దాన్ని మనం ప్రజెంట్ చేయగలగాలి.. ఏదోపాత్ర ఉంది కదా చేసేద్దాం అనే కోణంలో కాకుండా దాన్ని మనం పూర్తిగా స్వీకరించి స్క్రీన్‌పై ప్రజెంట్ చేసినపుడు ప్రజల హృదయాల్లో చాలా రోజులపాటు గుర్తుండిపోతాం.. నేను నా పనిని ప్రేమిస్తున్నాను.. అందుకనే నా పాత్రలు వాటికి సంబంధించిన పెర్ఫామెన్స్‌ల్లో పూర్తిగా లగ్నమైపోతాను.. తాజ్ డివైడెడ్ బై బ్లడ్ సిరీస్‌లో నేను చేసిన అనార్కలి పాత్ర నాకు పూర్తిగా ఛాలెంజింగ్‌గా ఉంటుంది. ఎందుకంటే అదొక చారిత్రాత్మక పాత్ర. అందులో మనం క్రియేటివితో పాటు మన ఊహాత్మకతను కూడ జోడించాల్సి ఉంటుంది.. అనార్కలి పాత్రను సరికొత్తగా చిత్రీకరించిన విధానం నాకు నచ్చింది.. సుతిమెత్తని మనస్తత్వం ఉన్న అమ్మాయి.. ఆమెకు ఆమే అందమైన భూషణం. .అందుకే ఆమెచాలా ప్రత్యేకంగా అన్పిస్తుంది.. నా దృష్టిలో ప్రేమను మంచి శక్తివంతమైన అంశం ఇంకోటి ఉండదు. అనార్కలి పాత్రలో నటించటం వల్ల నేను ప్రత్యేకంగా అర్థం చేసుకున్నది అదే. మనసుకు ఏం అన్పిస్తే అది చేసేటపుడు అసలు భయం ఉండదు.. మన కలలను సాకారం చేసుకోదగ్గ స్వేచ్ఛ ఉండటాన్ని మించిన అదృష్టం మరొ కటి ఉండదు. నేను నా పట్ల దయతో ఉండను. ఎల్లప్పుడూ కఠినంగానే వ్యవహరిస్తుంటాను. స్వీయ విమర్శలు ఎక్కువగా చేసుకుంటాను.. ఎప్పటికపుడు నన్ను నేను బెటర్‌గా చూసుకోవాలను కుంటాను..

# విశ్వక్‌సేన్ పూర్వ జన్మసుకృతం: ఎన్టీఆర్

విశ్వక్‌సేన్ తొలిపాన్‌ఇండియా మూవీ దాస్కి కా ధమ్కీ.. విశ్వక్‌సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత కూడ. ఈచిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల చేసిన పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఈనెల 22న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఆస్కార్ అందుకుందంటే దానికి కారణం కీరవాణి, రాజమౌళి, చంద్రబోస్, రాహుల్, కాలభైరవ, ప్రేమ్‌రక్షిత్ ఎంతకారకులో



వీరందితోపాటు తెలుగు చిత్రసీమ, భారత చిత్ర సీమ అంతే కారణం అన్నారు. విశ్వక్ ప్రతిభా పాటవాలు తెలిసిందే అన్నారు. ఇంత తక్కువ సమయంలో అంత పరిణితి అందరికీ సాధ్యపడదు అన్నారు. ఇది విశ్వక్ పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈచిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్‌గారు ఇక్కడకు వచ్చింది నా ఒక్కడి కోసం కాదని, ఆయన అభిమాని కోసం ఇచ్చిన మాట కోసం సరిగ్గా నిద్రలేకపోయినా సరే వచ్చారని అన్నారు. ఈచిత్రాన్ని ఉగాదికి ఈనెల 22న విడుదల చేస్తున్నా మని అన్నారు. కార్యక్రమంలో నివేదా పేతురాజ్, కరాటే రాజు, ప్రసన్నకుమార్, హను రాఘవపూడి, హైపర్ ఆది, సంగీత దర్శకుడు లియోన్ జేమ్స్ తదితరులు మాట్లాడారు.

# సమ్మర్‌లో 'సామజవరగమనా'

సందీప్ కిషన్ హీరోగా విఐ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఊరుపేరు భైరవకోన, శ్రీవిష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన సామజవరగమనా.. చిత్రాలను హాస్య మూవీస్ బ్యానర్‌పై అనీల్ సుంకర సమర్పణలో నిర్మిస్తున్నారు రాజేష్ దండా.. ఈరెండు చిత్రాల విశేషాలను మీడియాతో ఆయన పంచుకున్నారు. ఆయన మాటల్లోనే.. స్వామిరారా



చిత్రంతో దర్శకుడిగా నా ప్రయాణం మొదలైంది.. దాదాపు 82 చిత్రాలకు డిస్ట్రిబ్యూటర్‌గా చేశాను. సందీప్ కిషన్ గారితో ఉన్న పరిచయం వల్ల కేరాఫ్ సూర్య సినిమాకు కోప్రొడ్యూసర్‌గా చేశాను.. తర్వాత ఒక్కక్షణం, నాంది సినిమాలకు కోప్రొడ్యూసర్‌గా చేశాను.. నాంది విడుదల తర్వాత మనమే ఎందుకు నిర్మాతగా చేయకూ డదని అన్పించింది. .టైగర్‌సినిమా నుంచి సందీప్ కిషన్, విఐ ఆనంద్ నాకు మంచి ఫ్రెండ్స్.. అలా హాస్య మూవీస్ బ్యానర్ స్టార్ట్ అయ్యింది.. అనిల్‌సుంకర గారి సపోర్ట్‌తో మరో రెండు సినిమాలు స్టార్ట్ అయ్యాయి.. సామజవరగమనా సమ్మర్‌లో విడుదల అవుతుంది.. ఊరు పేరు భైరవకోన చాలా పెద్ద స్కిల్‌లో సూపర్ నాచరుల్ ఫాంటసీగా చేస్తున్నాం.. చాలా సీజీ వర్క్ ఉంటుంది.. జూలై లేదా ఆగస్టులో విడుదలకు ప్లాన్‌చేస్తున్నాం.. ఊరు పేరు భైరవ కోనలో గ్రాండ్ విజువల్స్, ఫన్, మంచిపాటలు ఉంటాయి. మంచి కమర్షియల్ సినిమా.. టైటిల్ విషయంలో అన్నీ కథ ప్రకారం కుదురుతున్నాయి.. సామజవరగమనా.. క్యాచీగా ఉంటుందని టైటిల్ పెట్టాం.. ఉగాదికి ఒక పాటను రిలీజ్ చేస్తన్నా. నా వరకు ప్రొడక్షన్ బావుందని భావిస్తున్నాను.. మనకి నచ్చినకథని నిర్మించామనే తృప్తి ఉంటుంది.. ఆగస్టులో నరేష్‌గారితో సోలోగా ఒక సినిమా చేయబోతున్నా.. సుబ్బుగారు దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీవిష్ణుతో మరో సినిమా చర్చలో ఉంది.. సాయిధరమ్‌తేజ్ గారు నాకు ఇష్టమైన హీరో. ఆయనతో ఒక సినిమా చేయాలని ఉంది.. నాంది దర్శకుడు విజయ్ కనకమేడలతో కూడ ఒక సినిమా చేయాలనే ఆలోచన ఉంది.

# విజయ్ అంతోనీ 'బిచ్చగాడు -2'

వైవిధ్యమైన సినిమాలతో తమిళ్‌లో తనదైన శైలిలో రాణిస్తున్న హీరో విజయ్ అంటోనీ.. బిచ్చగాడు మూవీతో తెలుగులోనూ స్టార్డమ్ తెచ్చుకున్నారు ఈ మూవీ అయనికి తిరుగులేని మార్కెట్‌ను ఇచ్చింది. ప్రస్తుతం బిచ్చగాడుకు సీక్వెల్‌గా మరో సినిమాతో రాబోతున్నారు. విజయ్ ఈచిత్రాన్ని తనే నిర్మిస్తూ డైరెక్టు చేస్తుననఆనరు. దర్శకత్వంతోపాటు, సంగీతం, ఎడిటింగ్



బాధ్యతలు కూడ ఆయనే నిర్వహిస్తున్నారు.. బిచ్చగాడు2 అనే టైటిల్‌తో పాటు బికిలి అనే టైటిల్‌కూడపెట్టారు.. అయితే ఈ బికిలి అనే పదానికి అర్థం చెప్పారు.. లేటెస్ట్ ఈ మూవీ నుంచి లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. బిచ్చగాడు విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.. దీంతో రెండు భాగంపై భారీ అంచనాలున్నాయి.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచ్త్రిరం ఈ వేసవి బరిలోనే విడుదల కానుంది..

# యోగేశ్వర్, అతిధి జంటగా 'పరారీ'

శ్రీ శంకర్ ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిది జంటగా , సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిఇ్మంచిన చిత్రం పరారీ.. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని ఈచిత్రం మార్చి 30న



విడుదల కానుంది.. ఈ సందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా ప్రముఖ రాజకీయ నేత అంజన్‌కుమార్ యాదవ్ సీనియర్ నటుడు సుమన్, ప్రసన్నకుమార్ ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు చంద్రమహేష్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రతాని రామకృష్ణగౌడ్‌లు థియేట్రికల్ ప్రోమోను విడుదల చేశారు. నటి కవిత సాంగ్ ప్రోమోను విడుదల చేశారు.. కార్యక్రమంలో సిహెచ్ హనుమంతరావు, గాలి అనిల్‌కుమార్, రవతు కనకయ్య, పొన్నం ప్రభాకర్,.అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మూలకు చేరిన జనరేటర్

గార, మార్చి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నెట్ సౌకర్యం కోసం జనరేటర్‌ను తెచ్చారు. అయితే కరెంటు లేని సమయంలో దీనిని ఉపయోగించి పనులు చేపట్టవల్సి ఉంది. ఈ జనరేటర్ వచ్చి మూడు సంవత్సరాలైంది. కాని దానిని కనీసం బిగించలేదు. ఆ జనరేటర్ పూర్తిగా తుప్పు పట్టి పాడైపోయింది. లక్షలాది రూపాయలు విలువైన ఈ జనరేటర్ పాడవ్వడంతో ప్రభుత్వ ధనం దుర్వినియోగమైంది.

## ఇది ప్రజా విజయం



గార, మార్చి 18 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవి గెలుపొందడం ఇది ప్రజా విజయమని ఎంపి రామ్మోహన్‌నాయుడు అన్నారు. గారలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.వి.రమణమూర్తి, బడగల వెంకటప్పారావు పాల్గొన్నారు.



## ఆ ఇల్లే ఉద్యానవనం!

సోంపేట, మార్చి 18 ప్రభాతవార్త

అభిరుచి, ఆసక్తి ఉండాలే గాని ఏదైనా సాధ్యమే అంటున్నారు సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామానికి చెందిన చిడిపల్లి దామోదరరావు. ఆ ఇంటి ప్రాంగణంలోకి అడుగు పెట్టగానే మనకు ఆ విషయం స్పష్టమవుతుంది. ఇంటి ఆవరణతో పాటు పరిసరాలన్నీ సువాసనలు, ఆక్సిజన్ వెదజల్లే వైవిధ్యమైన విభిన్న జాతుల మొక్కలు మనకు దర్శనమిస్తాయి. పచ్చదనంతో కళకళలాడే మొక్కలను ఆయన సంరక్షిస్తున్నారు. ఆరోగ్యము ఆనందమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతున్నారు దామోదరరావు. దామోదరరావు మాట్లాడుతూ బాల్యం నుంచి నాకు మొక్కలు పెంచడం అంటే ఇష్టమని, హాలో ఎక్కడ కనబడిన తీసుకొస్తుంటాను మరియు ఖర్చుల విషయంలో వెనుకాడనని ఇప్పటికే సుమారు 250 మొక్కలను పెంచుతూ ప్రత్యేక వనంగా తీర్చిదిద్దుకున్నానని తెలిపారు. గులాబీ, చామంతిలో పలు రకాలను, అదే విధంగా అస్సాం నుంచి తెచ్చినటువంటి నందివర్ధన మొక్కను చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారు. అతని మేడపైన గులాబీ మరియు ఆకర్షణ మొక్కలతో పాటు కలబంద, పుదీనా, తమలపాకు వంటి ఔషధ మొక్కలను కూడా పెంచుతున్నారు. మొక్కలు పెంచడానికి పెద్దపెద్ద కుండీలతో పాటు నీటి సరఫరా మరియు సేంద్రీయ ఎరువులుతో పాటు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని దామోదరరావు తెలిపారు. ఇంటి ముందు మొక్కలు పెంచుటకు ప్రత్యేక ఆవరణను ఏర్పాటు చేసుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ ఇల్లు ఒక ఉద్యానవనంలా ఉందని కొనియాడుతున్నారు. మొక్కల ప్రేమికులకు అవసరమైతే కొన్ని మొక్కలను కూడా అతను అందజేస్తున్నారు.

## రహస్యంగా జరుగుతున్న బియ్యం దందా

ఆమదాలవలస, మార్చి 18 ప్రభాతవార్త

ఆమదాలవలస పట్టణంలో పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారం జోరుగా సాగుతుందని ప్రధానంగా చర్చ జరుగుతుంది. పేదల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంపై కొందరు దేగ కన్ను వేసి కారు చౌకగా కొనుగోలు చేసి మరలా రీసైక్లింగ్ చేసి ఎక్కువ ధరకు అమ్మకాలు సాగిస్తున్నారు. రేషన్ బియ్యం మాటున పెద్ద దందా జరుగుతున్నా విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పట్టణ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. పట్టణంలో లక్ష్మీనారాయణ ఆలయ వెనుక అండర్ టన్నల్ ఎదురుగా మోనింగి వారి వీధిలో చేపల మార్కెట్ వీధిలో పలువురు వర్తకులు ఈ వ్యాపారం రహస్యంగా సాగిస్తున్నారు. వీరికి రేషన్ డీలర్లతో పలు ఒప్పందాలు ఉన్నందున ఈ వ్యాపారం చీకటి రాజ్యంలో యధేచ్ఛగా జరుగుతుంది. పేదల తిండి కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కిలో రూ.12 లు చొప్పున కొనుగోలు చేసి మరలా వాటిని ఆటోలు, లగేజి వ్యాన్‌ల ద్వారా పట్టణంలో ఉన్న మిల్లర్లుకు తరలింపులు చేస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈ రేషన్ బియ్యం మాటున పెద్ద ఎత్తున దందా సాగుతుంది. ఈ వ్యాపారం కోసం రెవెన్యూ యంత్రాంగానికి తెలిసినా పట్టించుకోవడం లేదు. ప్రతినెలా ఎవరికి అందాల్సిన మామూళ్లు వారికి ముట్టజెప్పడంతో ఈ వ్యాపారంపై దాడులు చేసే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదని రేషన్ బియ్యం వ్యాపారం చేసే వర్తకులు బహిరంగంగానే చెబుతున్నారు. పేదల నోటికి అందించే ఈ బియ్యం వారి వద్దకు చేరకుండా ఈ అక్రమ వ్యాపారం చేసే వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు

## అక్కులపేటలో ఆసరా అవగాహన : ఎపిఎం కూర్మారావు

ఆమదాలవలస, మార్చి 18 ప్రభాతవార్త



నవరత్నాలు అమలులో భాగంగా మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు పరుస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం గురించి గడపగడపకు వెళ్లి గ్రామ సంఘం ప్రతినిధులు బొట్టు పెట్టి మరీ మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు వైఎస్సార్ కాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండల పరిధిలో గల అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట గ్రామాలోల శనివారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మహిళా సంఘాలు గతంలో మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం వారి జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలకు 2019 ఏప్రిల్ 11 నాటి అప్పు మొత్తాన్ని నాలుగు సమాన వాయిదాల్లో నేరుగా సంఘం ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం గురించి మండలంలో గ్రామ గ్రామాన అర్హత గల ప్రతి స్వయంశక్తి సంఘంలో సభ్యురాలి ఇంటింటికి వెళ్లి మరియు సంఘం సమావేశాలు ఏర్పాటు చేసి గత రెండు విడతల్లో ప్రభుత్వం వారి ఖాతాలకు జమ చేసిన నిధులు, వాటి వినియోగం గురంచి మరియు మార్చి 25వ తేదీన లాంచింగ్ జరపబడుతున్న మూడో విడత నిధుల వివరాల గురించి ప్రతి సభ్యురాలికి ఎంత లబ్ధి చేకూరింది, మొత్తం సంఘానికి ఎంత మొత్తం జమ అయ్యింది, గ్రామ సంఘం మొత్తానికి ఆసరా నిధులు ఎంత వచ్చాయి తదితర పూర్తి వివరాలను గ్రామ సంఘం ప్రతినిధులు, సిబ్బంది, అన్ని గ్రామాలలో మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ ఆసరా నిధులతో వారి కుటుంబ జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి ఇంకా అవసరమైన పెట్టుబడికి మహిళలు సంఘాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని గ్రామ సంఘాల ద్వారా శ్రీనిధి బ్యాంకుకు ధరఖాస్తు చేసుకుంటే అర్హులకు 48 గంటల్లోనే రుణాలు మంజూరు చేయబడుతున్నట్లు ఎపిఎం వివరించారు.

## హైస్కూల్‌లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

సంతబొమ్మాళి, మార్చి 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం డిజిపురం జెడ్పీ హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని చైల్డ్‌లైన్ బృందం శనివారం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైల్డ్‌లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.శివాజీ, టీమ్ సభ్యులు కె.సునీత, డి.రమా, పి.జగదీశ్వరి, మహిళా పోలీస్ సూర్యకుమారిలు పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శివాజీ మాట్లాడుతూ బాలల హక్కులు గూర్చి వివరించారు. ఇందులో జీవించే హక్కు విద్యాహక్కు, రక్షణ హక్కు భాగస్వామ్యం హక్కు ఉంటాయని అన్నారు. పిల్లలను పనిలో పెట్టొద్దని, బాల్య వివాహాలను మనందరం అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాలను ఎక్కడా జరగకుండా అందరూ బాధ్యత వహించాలని, సమాజంలో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. సభ్యులు రమా మాట్లాడుతూ మంచి గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందు 8, 9, 10 తరగతుల విద్యార్థులు 174 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీకాంతం, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి గెలుపు సంబరాలు



మందస, మార్చి 18 ప్రభాతవార్త

మండలంలో హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలాస నియోజకవర్గపు ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులు ఎమ్మెల్సీ చిరంజీవి గెలుపుతో ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శిరీష మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ గెలుపు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు పునాది అని తెలిపారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని శిరీష పిలుపునిచ్చారు. చిరంజీవి గెలుపునకు పని చేసినటువంటి కార్యకర్తలు అందరూ కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాబూరావుతో పాటు మండల అధ్యక్షులు భావన దుర్యోధన లబ్బ రుద్రయ్య మరియు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సంకిలిలో బాల్య వివాహం నిలుపుదల

రేగిడి, మార్చి 18 ప్రభాతవార్త



మండలం సంకిలి గ్రామంలో బాల్య వివాహాన్ని అధికారులు నిలుపుదల చేశారు. పనుకువలసకు చెందిన బాలికకు సంకిలి గ్రామానికి చెందిన ఇప్పిలి వెంకటరమణతో వివాహం నిశ్చయించారు. 1098 నెంబర్ చైల్డ్‌లైన్ సహకారంతో చైల్డ్‌లైన్ టీం రాంబాబు, నర్సింగరావు, రమేష్‌లు చేరుకుని ఎంపీడిఓ కాశీ విశ్వనాధరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిమ్మాలమ్మ, సంకిలి గ్రామ సర్పంచ్ బుడుమూరు పట్టాభి, పంచాయతీ కార్యదర్శి గోపి, మహిళా పోలీసు స్వాతిల సమక్షంలో బాల్య వివాహాన్ని నిలుపుదల చేశారు.

## అవార్డులకు ధరఖాస్తులు స్వీకరణ

ఆమదాలవలస, మార్చి 18 ప్రభాతవార్త

మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పారిశుధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ప్రతిభ కనబర్చి మహిళలకు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత -2023 అవార్డుల కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ కె.అప్పలనాయుడు తెలిపారు. టాయ్‌లెట్స్ నిర్వహణ, మురుగునీటిని శుద్ధీకరణ చేసి తిరిగి ఉపయోగించు పద్ధతులు, తడి పొడి చెత్త సేకరణ, చెత్తను తరలించు పద్ధతులు, పొడి చెత్తను వినూత్న రీతిలో వినియోగించడం, చెత్త నుంచి సంపద తయారీ, చెత్తతో కళాకృతులు, సేంద్రీయ ఎరువు తయారీ, స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, సాంకేతికత, నూతన ఆవిష్కరణలు విభాగాల్లో కృషి చేస్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యులు మైక్రో ఎంటర్ ప్రైజస్, నాన్ గెజిటెడ్ ఆర్గనైజేషన్ తదితర విభాగాలకు చెందిన మహిళలు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 22వ తేదీలోగా మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో ధరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఎంపికైన వారికి జూన్ 5న జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో అవార్డులను అందజేస్తామని ఇన్‌చార్జ్ కమిషనర్ కె.అప్పలనాయుడు తెలిపారు.

## పాతపట్నంలో భారీ వర్షం... రైతుల హర్షం



పాతపట్నం, మార్చి 18 ప్రభాతవార్త

శనివారం రాత్రి పాతపట్నంలో భారీ వర్షం కురిసింది. రైతులు వేసవి పంటలు వేశాక వర్షాలు లేక విత్తనాలు మొలవక పంటలు పెరుగుదల ఆగిపోయింది. ఈ వర్షంతో నువ్వుచేను, తట పంట, పొద్దుతిరుగుడు పంటలకు మేలు చేకూరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా వేసవి దుక్కులకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు.

## వైఎస్సార్ బీమా నగదు అందజేత

పాతపట్నం, మార్చి 18 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో ఇటీవల సహజంగా మృతి చెందిన పెద్దింటి వెంకటరమణ కుటుంబానికి అలాగే దమ్మన రవణమ్మ కుటుంబానికి ఒక్కొక్క కుటుంబానికి 10వేలు రూపాయలు చొప్పున వైఎస్సార్ పథకంలో భాగంగా నగదు అందజేసినట్లు పాతపట్నం మేజర్ పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి కూర్మారావు మీడియాకు తెలిపారు. ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది, ఏరియా వాలంటీర్లు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు కిట్‌లు పంపిణీ



మెళియాపుట్టి, మార్చి 18 ప్రభాతవార్త

మెళియాపుట్టిమండల కేంద్రంలో గల జెడ్పీహెచ్ స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న సుమారు 40మంది విద్యార్థిని విద్యార్థులకు రానున్న పదవ తరగతి ఫైనల్‌పరీక్షలు దృష్ట్యా ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థికి ఒకప్లాంక్, 5 పెన్నులలో కూడిన సెట్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, హెడ్‌మాస్టర్ యు.గణపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది అంకడాల తేజారావు మాస్టారు, పిఇటి, సిఆర్‌పి నీలాపు సవరయ్య, నల్లయ్యరెడ్డి, దుక్క శంకర్‌రెడ్డి, కోట నూకరాజు, మాడుగుల వెంకటరమణ, మాడుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సజ్జలను కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు



కోటబొమ్మాళి, మార్చి 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం అమరావతిలో కలిశారు. ఈ మేరకు జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరమణారావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు సంపతిరావు హేమసుందరరాజులు కలిసి మండలానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు.

## రాజీ మార్గం ద్వారా ఆరు కేసులు పరిష్కారం




కోటబొమ్మాళి, మార్చి 18 ప్రభాతవార్త

స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జరిగిన ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహించి రాజీ మార్గం ద్వారా ఆరు కేసులు పరిష్కరించబడినట్లు జూనియర్ సివిల్ జడ్జి నరసన్నపేట, ఇన్‌చార్జ్ అధ్యక్షులు మండల న్యాయసేవా సంఘం సి.హరిప్రియ కోటబొమ్మాళి తెలిపారు. ఇందులో మూడు సివిల్ దావాలు, రెండు మనోవర్తి దావాలు, ఒక క్రిమినల్ కేసు రాజీ అయ్యాయని అన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలపై ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. లోక్‌అదాలత్ సభ్యులుగా డి.నర్సింహమూర్తి, బి.నారాయణరావులు వ్యవహరించగా సీనియర్ న్యాయవాదులు కె.కృష్ణమూర్తి, వెలమల అప్పలనాయుడు, పి.అర్జునరావు, ఆర్.కృష్ణంనాయుడు, పల్లి వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## గురువారపు సంత వేలం పాట

కోటబొమ్మాళి, మార్చి 18 ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజాపరిషత్‌కు చెందిన నారాయణవలస సంత రాజపత్రం నెంబరు 98 తేదీ 10-2-23 రాజపత్రం ప్రకారం ఈ నెల 21 మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బహిరంగ వేలం జరుపనున్నట్లు ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల పాటదారులు వేలం పాటలో పాల్గొనాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైభవంగా సింహాద్వారం ప్రతిష్ట



ఇచ్ఛాపురం, మార్చి 18 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ తూర్పు సింహద్వార ప్రతిష్ట వైభవంగా జరిగింది. అమ్మవారి కృష్ణశిల విగ్రహం యంత్ర శిఖర ప్రతిష్ట చతుర్ధ వార్షికోత్సవం పూజలు కూడా ఘనంగా జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 27న గ్రామదేవత సంబరాల శుభరాట ఏప్రిల్ 17నుంచి మే 15 వరకు గ్రామదేవత మహాసంబరాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జెఐసి కాలనీ వైపు తూర్పుముఖంగా సింహాద్వారాన్ని నిర్మించి ప్రతిష్టించారు.

## స్వచ్ఛోత్సవ్ విన్స్ అవార్డుకు ధరఖాస్తులు ఆహ్వానం

ఇచ్ఛాపురం, మార్చి 18 ప్రభాతవార్త

మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 8 నుంచి 30 వరకు స్వచ్ఛోత్సవ్ విన్స్ అవార్డు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. పారిశుధ్య విభాగం, మరుగుదొడ్ల నిర్వహణ, మురుగునీటి శుద్ధీకరణ, తడిచెత్త, పొడిచెత్త, కళాకృతులు, సేంద్రీయ ఎరువులు తయారీ వంటి విభాగాల్లోకృషి చేస్తున్న స్వయంసహాయక సంఘ సభ్యులు, ఎన్‌జిఓలు ఈ నెల 22లోగా మెప్మా విభాగంలో ధరఖాస్తు అందజేయాలని జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ఎంపికైన వారికి అవార్డులు అందజేస్తామని చెప్పారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు



ఇచ్ఛాపురం, మార్చి 18 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన వేపాడ చిరంజీవి భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సాలిన ఢిల్లీ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్‌యాదవ్, సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, జన్నెల సంతోష్‌యాదవ్, బదకల గణపతి, నందికి జాని, దక్కత విశ్వనాథరెడ్డి, రెయ్యి జాని, సాడి ఢిల్లీ, రంగాల శ్రీను, లోహిదాసు, కృష్ణ, సుభాష్‌రౌళో, బచ్చు మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని చితకబాదిన ఘటనపై బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్



ఇచ్ఛాపురం, మార్చి 18 ప్రభాతవార్త

మండలం బొడ్డఖాళి ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి విద్యార్థిని లండ లయపై పాఠశాల ఉపాధ్యాయురాలు గేదెల లలిత విచక్షణ రహితంగా చితకబాదడంపై రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సీరియస్‌గా పరిగణించింది. పత్రికల్లో వచ్చిన వార్తలను సుమోటోగా స్వీకరించి నివేదికను జిల్లా కలెక్టర్, డిఈఓ, ఎంఇఓలు ప్రధాన కార్యాలయానికి అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. నివేదిక ఆధారంగా కమిషన్ చైర్‌పర్సన్ కేతలి అప్పారావుచర్యలు తీసుకుంటారని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల్లో దాడులు జరిగితే క్రమశిక్షణచర్యలు తీసుకుంటామని, గుర్తింపు రద్దు చేసేందుకు క్రిమినల్ చర్యలు చేపట్టేందుకు సిఫార్సు చేస్తామని చెప్పారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే విద్యార్థులు, తల్లిదండ్రులు ఎపిఎస్‌సిఎస్‌సిపిసిఆర్2018 జిమెయిల్.కామ్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈమేరకు ఎంఇఓ కె.అప్పారావు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయురాలును విచారణ చేశారు. సంబంధిత విద్యార్థినిని, తల్లిదండ్రులను విచారించారు. అలాగే చైల్డ్‌లైన్, రూరల్‌పోలీసులు, ప్రజాప్రతినిధులు కూడా సంఘటనా స్థలానికి వెళ్లారు. ఉపాధ్యాయురాలు లిఖితపూర్వకంగా తప్పును అంగీకరించడంతో వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషన్ సభ్యులు డాక్టర్ గొండుసీతారాం మాట్లాడారు. మరోమారు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులుకూడా పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ, రాయలసీమలలో వైసీపీ పతనం మొదలైంది

-మందస, మార్చి 18 ప్రభాతవార్త



గౌతు శిరీష మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి చిరంజీవిరావుకు అత్యధిక మెజార్టీతో గెలిపించిన పలాస నియోజకవర్గ పట్టభద్రులకు యువతకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మందస మండలం నాయ కులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి సీనియర్ నాయకులకు తినిపించారు. రాబోయేది తెలుగుదేశంపార్టీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా పట్టభద్ర యువత, ఉద్యోగులు ధైర్యంగా ఓటుహక్కు వినియోగించుకున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సామాన్య ప్రజలు ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందస మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కెకెఆర్‌కు అయ్యర్ షాక్

## వెన్నునొప్పితో టోర్నీకి దూరం

**ముంబయి:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు మరో ప్లేయర్ దూరం అవుతున్నాడు. స్టార్‌ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో ఐపిఎల్‌కు రాకపోవచ్చున్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టుసిరీస్‌లో చివరి టెస్టులో కనీసం బ్యాటింగ్‌కూడా ఈ నొప్పివల్లనే చేయలేకపోయాడు. సుదీర్ఘ కాలంగా శ్రేయస్‌ను వెన్నుగాయం వేధిస్తోంది. స్కానింగ్‌చేసిన వైద్యులు సర్జరీ సూచించారు సర్జరీకి తొలుత నిరాకరించిన అయ్యర్‌నొప్పిని అధిగమిస్తూ మళ్లీ ఫిట్‌నెస్ సాధించేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలోఐపిఎల్ 2023 ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌లకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. అయితే సమస్య తీవ్రత పెరగడంతో ఐపిఎల్ 2023కి మొత్తానికి ఈస్టార్ ప్లేయర్లు దూరంగా ఉండబోతున్నట్లు సమాచారం. కెకెఆర్‌జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అయ్యర్ జట్టుకు దూరం కావడం ఆజట్టుకు పెద్దలోటు. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్‌పంత్ యాక్సిడెంట్ కారణంగా టోర్నీకి దూరం కాగా ముంబయి ఇండియన్స్ ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వెన్నుగాయానికి సర్జరీచేయించుకుని ఐపిఎల్‌కు దూరం అయ్యాడు.

## ఐపిఎల్ జోనల్ మేనేజర్‌గా రిటైర్డ్ ఐపిఎస్ దామోదర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ మ్యాచ్‌ల నిర్వహణకోసం బిసిసిఐ ఎంపికచేసిన జోనల్ ఆపరేషన్‌మేనేజర్లలో రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఇ దామోదర్ ఎంపికయ్యారు. ఐపిఎస్ అధికారిగా దామోదర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో పలు కీలకపదవులు నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సేవలందించారు. ఇపుడు ఐపిఎల్ నిర్వహణలో పాలుపంచుకునే అవకాశం పొందడం ఆయన సమర్థతకు నిదర్శనమనే చెప్పాలి. 2023 ఐపిఎల్ సీజన్ కోసం బిసిసిఐ ముగ్గురు జోనల్ ఆపరేషన్ మేనేజర్లను ఎంపికచేయగా అందులో దామోదర్ కూడా ఒకరు.

# ముంబయి ఇండియన్స్‌కు యుపివారియర్స్ బ్రేకులు

## ఐదు వికెట్ల తేడాతో గెలిచిన మహిళల జట్టు



**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్ 2023లో ముంబయి ఇండియన్స్ జైత్రయాత్రకు యూపి వారియర్స్‌జట్టు బ్రేక్వేసింది. సీజన్ ఆరంభంనుంచి వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో విజయాలుసాధించి పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న ముంబయి ఇండియన్స్‌జట్టును శనివారం ఐదు వికెట్ల తేడాతో యూపి వారియర్స్ ఓడించింది. ఆరోమ్యాచ్ ఆడిన యూపి టీమ్‌కి ఇది మూడో గెలుపుకాగా ముంబయి ఇండియన్స్‌కి తొలి ఓటమి కావడం గమనార్హం. అలాగే మహిళా ప్రీమియర్ లీగ్‌లో ముంబయి జట్టుకు ఓటమి రుచిచూపించిన తొలి జట్టుగా యూపివారియర్స్ నిలిచింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి జట్టు 20 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఛేదనలో యూపివారియర్స్ టీమ్ విజయానికి చివరి ఆరుబంతుల్లో ఐదు పరుగులు అవసరం కాగా ఈదశలో వాంగ్‌చేతికి ముంబయి కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్ బంతినిచ్చింది. అయితే చివరిఓవర్‌లో తొలిరెండు బంతుల్ని ఆఫ్‌స్టంప్‌కి వెలుపలగా వాంగ్ విసిరింది.

యూపివారియర్స్‌టీమ్ బ్యాటర్ ఎక్లెస్టోన్ కనీసంటచ్‌కూడా చేయలేకపోయింది. దాంతోయూపి టీమ్‌లో ఉత్కంఠ బయలుదేరింది. కానీ మూడోబంతిని ఫుల్‌టాస్‌రూపంలో విసరగా ఎక్లెస్టోన్ దిరికొందే ఛాన్స్ అన్నట్లు సిక్స్ బాదింది. దాంతో అప్పటివరకూ ముంబయి బౌలర్లుచేసిన పోరాటం మొత్తం వృథా అయింది. అంతకుముందు ముంబయి జట్టులో వాంగ్ టాప్ స్కోరరుగా నిలిచింది. ఆమె 19 బంతుల్లో నాలుగు ఫోర్లు ఒక సిక్స్‌సాయంతో 32పరుగులు చేసింది. సీజన్లో సూపర్‌ఫామ్‌ని కొనసాగిస్తున్న కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్ 22 బంతుల్లో 25పరుగులుచేసి ఔట్ అయింది.

అనంతరం ఛేదనలో యుపి మిడిలార్డర్ బ్యాటర్లు మెక్‌గ్రాత్ 25 బంతుల్లో 38 పరుగులు, గ్రేస్ హారిస్ 28 బంతుల్లో 39 పరుగులుచేయడంతో జట్టు సులువుగా గెలుస్తుందనిభావించారు. కానీ ఈ ఇద్దరు ఔట్ తర్వాత మ్యాచ్‌లో అసలు ఉత్కంఠ మొదలయింది. చివరిలో దీప్తిశర్మ 14 బంతుల్లో 13పరుగులు చేసింది. వేగంగా పరుగులు రాబట్టలేకపోయినా ఎక్లెస్టోన్ సిక్స్ కొట్టడంతో యూపి జట్టు విజయం సాధించింది.

## క్రిస్‌గేల్, డివిలియర్స్‌కు ఆర్సీబీ అపురూప గౌరవం



**ముంబయి:** ఐపిఎల్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ గొప్పనిర్ణం ప్రకటించింది సుదీర్ఘకాలం ఆర్సీబీకి ఆడిన ఎబి డివిలియర్స్, క్రిస్‌గేల్‌లను గౌరవిస్తూ ఈ ఇద్దరి జెర్సీ నెంబర్లకు రిటైర్మెంట్ ప్రకటించింది. ఐపిఎల్‌లో ఎబిడివిలియర్స్ జెర్సీనెంబర్ 17ని ధరించగా క్రిస్‌గేల్ జెర్సీ నెంబరు 333. వాస్తవానికి ఈ ఇద్దరూ ఆర్సీబీతోపాటు వేరువేరుజట్లకు కూడా ఆడారు. ఆర్సీబీకి మంచి విజయాలు అందించడంతో వారిని హాల్‌ఆఫ్‌ఫేమ్‌లోనూ ఫ్రాంచైజీ చేర్చింది.

ఇక 17 ఆ తర్వాత 333 జెర్సీ నంబర్లను టీమ్‌లో ఎవ్వరికీ కేటాయించకూడదని నిర్ణయించింది. 2008నుంచి జరిగిన ఐపిఎల్‌లో 2011నుంచి 2021వరకూ ఆర్సీబి తరపున ఎబిడిలియర్స్ ఆడాడు.

ఈ క్రమంలో 156 మ్యా చ్‌లు ఆడి 4491 పరుగులుచేసాడు. వీటిలో 37 అర్ధసెంచరీలు రెండు సెంచరీలున్నాయి. అత్యధికస్కోరు 133 పరుగులు. అన్నింటికి మించి విరాట్‌కోహ్లీతో ఎబిడికి మంచి స్నేహబంధం ఉంది. ఇద్దరూ కలిసి ఐదుసార్లు సెంచరీ భాగస్వామ్యం. రెండుసార్లు 200కిపైగా భాగస్వామ్యం తెచ్చారు.

2021లో అన్నిఫార్మాట్లకు డివిలియర్స్ రిటైర్మెంట్‌ప్రకటించారు. అలాగే వెస్టిండీస్ విధ్వంసక క్రికెటర్‌క్రిస్‌గేల్ 2011నుంచి 2017వరకూ ఆర్సీబీ టీమ్‌కి ఆడాడు. 2013సీజన్‌లో 16 మ్యాచ్‌లోనే 708 పరుగులుచేసి గేల్ అదే ఏడాది 175 పరుగుల అత్యధికస్కోరుచేసాడు. వాస్తవానికి 2009లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు గేల్ ఆడాడు. తర్వాత 2011లో ఆర్సీబీ టీమ్‌లోకి వచ్చాడు. తర్వాత 2018లో పంజాబ్‌కింగ్స్‌కు మారాడు. కానీ 2021 తర్వాత ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు.



## విశాఖ చేరిన భారత్, ఆసీస్ క్రికెటర్లు

**విశాఖపట్టణం:** టీమిండియా ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగే రెండో వన్డేకు భారత క్రికెటర్లు ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్నారు. ఆదివారం విశాఖ వేదికగా రెండో వన్డే జరుగుతోంది. తొలి వన్డేలో విక్టరీసాధించిన టీమిండియా అదేజోష్‌తో రెండో వన్డేలో గెలిచి సిరీస్‌ను గెలవాలనిచూస్తోంది ఇప్పటికే టీమిండియా, ఆసీస్‌క్రికెటర్లు విశాఖకు చేరారు. ఆటగాళ్లందరినీ విశాఖలోని నోవాటెల్ హోటల్‌కు తరలించారు. మ్యాచ్‌కుసంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మ్యాచ్‌టికెట్లు కూడా జోరుగా విక్రయించారు. అయితే గడచిన మూడురోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తుండటంతో మ్యాచ్ కొనసాగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో విశాఖ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షం కారణంగా మ్యాచ్‌జరుగుతుందా లేదా అన్నది అనుమానమే. శనివారం నుంచే విశాఖలో భారీ వర్షంకురుస్తోంది. వచ్చే24 గంటలపాటు వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ విభాగం తెలిపింది. ఇపుడు విశాఖలోనిక్రికెట్‌స్టేడియాన్ని పూర్తిగా కవర్లతో కప్పి ఉంచారు ఎంత భారీ వర్షం పడినా స్టేడియంలో ఉన్న అధునాతన డ్రైనేజీ వ్యవస్థవల్ల మ్యాచ్‌కు ఇబ్బంది ఉండబోదని విశాఖ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. అయితే రోజంతా వర్షం పడుతుందన్న అంచనాలతో మ్యాచ్ జరిగే అవకాశాలే తక్కువగా ఉన్నాయి.

## ఇంగ్లండ్ ఓపెన్ సెమీస్‌లో ఓడిన గాయత్రి జంట!



**బర్మింగ్‌హామ్:** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆటగాళ్ల యువజంట గాయత్రి పుల్లెల, ట్రెసా జోలీల సంచలన ప్రదర్శన సెమీస్‌తోముగిసింది. బర్మింగ్‌హామ్‌లో శనివారం జరిగిన సెమీస్ మ్యాచ్‌లో కొరియాకు చెందిన బేక్‌నా హా, లీసో హీజంట చేతిలో 10:21, 10:21తో ఓటమి చవిచూసారు. 46 నిమిషాలపాటుజరిగినమ్యాచ్‌లో గ్యాత్రిట్రెసాలు పెద్దగా రాణించలేకపోయారు. తొలిగేమ్‌లో 0:4తో వెనుకబడిన గాయత్రి జోడి తర్వాత కాస్తప్రతిఘటనతో 9:13కి తగ్గింది. తర్వాత అదే టెంపో కొనసాగించినా విఫలం అయింది. చివరకు రెండు వరుసగేముల్లో ఓడి సెమీస్‌లోనే తమ పోరాటంముగించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ ఫైనల్‌చేరి ఉంటేమాత్రం ఈ ఇద్దరూ రికార్డుసృష్టించేవారు.

# దిగివస్తున్న చమురు ధరలు



**న్యూఢిల్లీ, మార్చి 18:** చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. యుఎస్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.1శాతం తగ్గి బ్యారెల్‌కు 66.90 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బ్రెంట్ కాంట్రాక్ట్ 2.1తగ్గి బ్యారెల్ కు 73.11కి చేరుకుంది. రెండు బెంచ్‌మార్క్‌లు ఈ వారంలో 11శాతానికిపైగా తగ్గాయి. ఈ సంవత్స రంలో ఇదే అతిపెద్ద తగ్గుదలగా నమోదయింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా, దేశీ యంగా మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. మరోవైపు రష్యా నుంచి భారత చమురు దిగుమతులు భారీగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలో రికార్డుస్థాయిలో చమురు దిగుమతైంది. ఫిబ్రవరిలో రోజుకు సగటున 1.6మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్-రష్యా నుంచి దిగుమతి చేసుకుంది. ఇది సౌదీ అరేబియా, ఇరాక్ నుంచి ఇండియా దిగుమతి చేసుకుంటున్న చమురు కంటే ఎక్కువగా ఉంది. అయితే రష్యా డిస్కౌంట్‌తో చమురు అమ్ముతుండడంతో భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా భారీ డిస్కౌంట్‌తో చమురు విక్రయిస్తోంది. కొన్ని నెలలుగా రష్యా నుంచి ఇండియా అధిక స్థాయి లో చమురు దిగుమతి చేసు కుంటున్న విషయం విదితమే. భారత్ చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో మూడో స్థానంలో ఉంది. అయితే తగ్గింపుతో భారత్ చమురు దిగుమతి చేసుకున్నా, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. రష్యా ధరలు తగ్గించి ఇవ్వడమే కాకుండా అంతర్జాతీయంగా కూడా చమురు ధరలు తగ్గినా మన దేశం లో మాత్రం పెట్రోల్,డీజిల్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నా యి.

## 60వేల మార్క్‌ని బ్రేక్‌చేసిన పసిడి

**ముంబై, మార్చి 18:** బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అయితే శనివారం ఆల్‌టైం రికార్డులను బ్రేక్ చేసింది. గత కొంత కాలంగా 60వేలకుపైగా బంగారం ధరలు నమోదు అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నట్లే జరిగింది. భారతదేశంలో శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1500 ఆర్న మెంట్ గోల్డ్ మీద, 1630 రూపాయలు స్వచ్ఛమైన బంగారం మీద పెరగడం విశేషం. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,300లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,320 వద్ద కొనసాగుతోంది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,470గా ఉంది. దేశ ఆర్థిక రాజ ధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,300 లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,470గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరులలో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.55,300లుగా ఉండగా, 24 క్యారెట్లు బంగారంధర రూ.60,320కి చేరింది.

# క్రెడిట్ స్యూయిస్ కొనుగోలుకు యుబిఎస్ సంప్రదింపులు!




**వాషింగ్టన్, మార్చి 18:** దివాలాఅంచున కొట్టుమిట్టాడుతున్న స్విస్ దిగ్గజ బ్యాంకు క్రెడిట్ స్యూయిస్‌ను కొనుగోలు చేసేందుకు యుబిఎస్ గ్రూప్ ఎజి చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. క్రెడిట్ స్యూయిస్ సంస్థ మొత్తాన్ని లేదా, కొన్ని వ్యాపారాలను కొనుగోలు చేసే మార్గాలను ఈ గ్రూప్ అన్వేషిస్తోం ది. స్విస్ అధికారుల ప్రోద్బలంతోనే యుబిఎస్ ఈ దిశగా అడుగులు వేస్తోందని ఈ వ్యవ హారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారాంతంలో రెండు బ్యాంకుల బోర్డులు స్విస్ నేషనల్ బ్యాంకు, అక్కడి నియం త్రణ సంస్థ ఫిన్మాతో వేర్వేరుగా భేటీ అయి చర్చలు జరపను న్నాయి. ఆదివారం సాయంత్రం నాటికి ఈ రెండు బ్యాంకుల మధ్య డీల్ ప్రకటించాలనే లక్ష్యంతో ఈ వ్యవహారం ముందుకు నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వారం క్రెడిట్ స్యూయిస్ సంస్థ ఆర్థికంగా బల హీనంగా ఉందనే విషయం బయటకు రావడం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలను సృష్టించింది. దీంతో స్విస్ ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు, ఫిన్మా రంగంలోకి దిగి సంస్థను ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటవేయడానికి యత్నాలను మొదలుపెట్టాయి. ఈ క్రమంలో బ్యాంకు స్విస్ విభాగాన్ని వేరుచేయడం, యుబిఎస్‌తో డీల్ కుదర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాయి. క్రెడిట్ స్యూయిస్‌లో ప్రధాన వాటాదారైన సౌదీ నేషనల్ బ్యాంకు చైర్మన్ అమ్మర్ అల్ కుదైరీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లా డుతూ, రెగ్యులేటరీ ఇబ్బందుల కారణంగా క్రెడిట్ స్యూయిస్‌లో పెట్టుబడి పెట్టబోమని పేర్కొన్నారు. దీంతో క్రెడిట్ స్యూయిస్ స్టాక్ ధర పతనమైంది. 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ఈ షేరు 85శాతం మేర కుప్పకూలింది. అయితే ఈ పతనం ఒక్క క్రెడిట్ స్యూయిస్‌కే పరిమితం కాలేదు. యూరోపియన్ మార్కెట్లలో ఇతర బ్యాంకులపైనా పడింది.

## వాణిజ్యం

**ముంబై, మార్చి 18:** నగదు రహిత లావా దేవీలు అంటేనే గుర్తొచ్చేది ఫోన్ పే. యుపిఐ సహా వివిధ రకాలు బిల్ పేమెంట్స్‌ను కూడా ఈ యాప్ ద్వారా అనుమతిస్తున్నారు. వాల్ మార్ట్ వంటి దిగ్గజ సంస్థలు ఇందులో పెట్టుబడులు పెట్టడం అందరికీ తెలిసిందే. అయితే మరోసారి పెద్దఎత్తున నిధులు సమీకరించింది. డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవల యూనికార్న్ ఫోన్‌పే మరో 200మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. తన అతిపెద్ద వాటాదారు వాల్‌మార్ట్ నుంచి ఈ పెట్టు బడులనుసాధించింది. ముందుగా నిర్ణయించిన బిలియన్‌డాలర్ల

### ఫోన్ పేకు 200 మిలియన్ డాలర్ల నిధులు

నిధుల సమీ కరణలో భాగంగా ఈమొత్తాన్ని రాబట్టింది. తద్వారా 12 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌కు చేరనుంది. ప్రస్తుత బిలియన్ డాలర్ల సమీకరణలో భాగంగా ఇప్పటికే జనరల్ అట్లాంటిక్ నుంచి 350 మిలియన్ డాలర్లు, టైగర్ గ్లోబల్‌మేనేజ్‌మెంట్, రిబ్బిట్ కేపిటల్ సహా టివిఎస్ కేపిటల్ నుంచి మరో 10 మిలియన్ డాలర్లను రాబట్టింది. భారత్ కేంద్రం గా సేవలు కొనసాగించే ఉద్దేశంతో ఇప్పటికే ప్రధాన కార్యాలయాన్ని ఇండియాకు మార్చింది. కొత్తగా సమీకరిస్తున్న నిధులద్వారా దేశీయంగా తన చెల్లింపుల వ్యవస్థ, బీమా వ్యాపారాలను మరింత మెరుగు పరచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.